

శివాజీపాలెం సచివాలయంలో పనిచేయని ప్రింటర్

చడీచప్పుడు లేదు

స్తబ్దుగా సచివాలయాలు

జీవీఎంసీ పరిధిలో వార్డు సచివాలయాలు	578
ప్రతి సచివాలయంలో ఉండాల్సిన సిబ్బంది	9
మొత్తం ఉద్యోగుల సంఖ్య	5,202
ప్రస్తుతం ఉన్న ఉద్యోగుల సంఖ్య	4,387
మొత్తం ఖాళీలు	815

- సమయపాలన పాటించని కొందరు సిబ్బంది
- ఉదయం 10.30 గంటలకు వచ్చేది ఒకరిద్దరే
- మిగిలిన వారంతా ఫీల్డ్‌వర్క్ పేరుతో కార్యాలయానికి దూరం
- ఏదో సమయంలో మొక్కుబడిగా వచ్చి వెళ్లిపోతున్నవైనం
- అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యం
- పనుల కోసం సచివాలయాలకు వచ్చేవారి సంఖ్యా తక్కువే

ఆంధ్రజ్యోతి విజిట్

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

వార్డు సచివాలయాల్లో సిబ్బంది పెద్దగా కానరావడం లేదు. ఉదయం 11 గంటలకు కూడా కుర్చీలు ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. కొంతమంది రాజీనామా చేసి వెళ్లిపోగా...ఉన్నవారిలో కూడా కొందరు సమయపాలన పాటించడం లేదు. ఒక్కో సచివాలయంలో తొమ్మిది మంది సిబ్బంది ఉండాలి. అయితే గురువారం 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధులు పలు సచివాలయాలను పరిశీలించినప్పుడు ఇద్దరు, ముగ్గురు మాత్రమే కనిపించారు.

గత వైసీపీ ప్రభుత్వం గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. జీవీఎంసీ పరిధిలో ప్రతి రెండు వేల ఇళ్లకు ఒకటి చొప్పున 578 సచివాలయాలను ఏర్పాటుచేసింది. ప్రజలు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ నుంచి రేషన్ కార్డులు, సామాజిక పింఛన్లు, పక్కా ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాల కోసం జీవీఎంసీ, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన పనిలేకుండా వార్డు సచివాలయానికి వెళ్లి సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చునని ప్రభుత్వం ప్రకటించింది. ప్రతి వార్డు సచివాలయంలో తొమ్మిది మంది ఉద్యోగులు...అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ, వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీ, ఎమినిటీస్ సెక్రటరీ, ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీ, ఉమెన్ అండ్ వీకర్ సెక్షన్ ప్రొటెక్షన్ సెక్రటరీ, హెల్త్ సెక్రటరీ (ఏఎన్ఎం), రెవెన్యూ సెక్రటరీ, శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ సెక్రటరీలను నియమించింది. ఇలా జీవీఎంసీ పరిధిలోని 578 వార్డు సచివాలయాల్లో 5,022 మంది నియమితులయ్యారు. మొదట్లో పూర్తిస్థాయి సిబ్బందితో సచివాలయాలు కళకళలాడుతుండేవి. ఉదయం పది నుంచి సాయంత్రం ఐదు గంటలు వరకూ సిబ్బంది సచివాలయంలోనే ఉండేవారు. కానీ



ఉద్యోగులు లేక ఖాళీగా వున్న శివాజీపాలెం సచివాలయం (నెంబర్ 150)



పితాపురం కాలనీ సచివాలయంలో (నెంబర్ 149) ఏఎన్ఎం, ఆశావర్కర్

కానరాని సమయపాలన

వార్డు సచివాలయ ఉద్యోగులంతా విధిగా ఉదయం పది గంటలకు కార్యాలయానికి చేరుకోవాలి. తర్వాత తాము ఫీల్డ్‌వర్క్‌కి వెళ్లినా, కోర్టు కేసుల పనిమీద బయటకు వెళ్లినా, జోనల్ కార్యాలయం లేదా ప్రధాన కార్యాలయానికి వెళ్లాల్సి వచ్చినా మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో నమోదుచేయాలి. అలాంటి పనులేవీ లేకపోతే మాత్రం ప్రజలకు అందుబాటులో ఉండాలి. అయితే కొందరు సమయపాలన పాటించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్నిచోట్ల అయితే ఉదయం 11 గంటలైనాసరే కార్యాలయం తలుపులు తెరుచుకోవడం లేదంటున్నారు. మరికొన్నిచోట్ల మాత్రం ఒకరిద్దరు మాత్రమే ఉదయం పది గంటలకు కార్యాలయానికి చేరుకుంటున్నారు. మిగిలిన వారంతా ఏదో సమయంలో కార్యాలయానికి వస్తున్నారు.

తర్వాత సచివాలయాలపై ప్రభుత్వ పర్యవేక్షణ లోపించడంతో కొంతమంది ఉద్యోగుల్లో నిర్లక్ష్యం పెరిగింది. ఉదయం పది గంటలకు కార్యాలయానికి రావాల్సి ఉన్నప్పటికీ తీరికగా ఏదో సమయంలో కార్యాలయానికి వచ్చి,పోతున్నారు. సంబంధిత కార్యదర్శితో పని ఉండి ఎవరైనా వస్తే...ఫీల్డ్‌కు వెళ్లారనో, కోర్టు కేసు పనిమీద బయటకు వెళ్లారని కార్యాలయంలో ఉన్నవారు సమాధానం చెప్పి పంపించేస్తున్నారు.

- మద్దిలపాలెం పిఠాపురం కాలనీలోని 149 నంబర్ సచివాలయానికి 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధులు గురువారం ఉదయం 10.30 గంటలకు వెళ్లేసరికి కేవలం ఒక హెల్త్ సెక్రటరీ మాత్రమే ఉన్నారు. అడ్మిన్ సెక్రటరీ వచ్చి సిబ్బంది హాజరు వివరాలను జీవీఎంసీ మెయిన్ ఆఫీస్‌కు తీసుకువెళ్లినట్టు వారు తెలిపారు. అక్కడ తొమ్మిది సిబ్బంది ఉండాల్సి ఉన్నప్పటికీ ఐదుగురు వివిధ కారణాలతో ఉద్యోగానికి రాజీనామా చేయడంతో కేవలం నలుగురే మిగిలారు.
- శివాజీపాలెం 152 నంబర్ సచివాలయానికి 10.40 గంటలకు వెళ్లేసరికి మహిళా పోలీస్, వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేటరీ సెక్రటరీ, ఎడ్యుకేషన్ అండ్ డేటా ఎంట్రీ సెక్రటరీ ఉన్నారు. అక్కడ తొమ్మిది మంది ఉద్యోగులు ఉండాల్సి ఉన్నప్పటికీ ... మిగతా 6వ పేజీలో

న్యూస్ బాక్స్



విమానాశ్రయంలో వైఎస్ జగన్‌తో మాజీ మంత్రి అమర్, మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజు

జగన్‌కు స్వాగతం

గోపాలపట్నం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): విజయనగరం జిల్లా పర్యటన నిమిత్తం గురువారం విజయవాడ నుంచి విశాఖ చేరుకున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఎయిర్‌పోర్టులో వైసీపీ జిల్లా నేతలు స్వాగతం పలికారు. ఇక్కడ నుంచి జగన్ హెలికాప్టర్‌లో గుర్ల వెళ్లారు. డయేరియా బాధితులను పరామర్శించిన అనంతరం మధ్యాహ్నం 12.55 గంటలకు తిరిగి విశాఖ చేరుకున్నారు. ఇక్కడ నుంచి 2.55 గంటలకు బెంగళూరు బయలుదేరి వెళ్లారు. ఎయిర్ పోర్టులో జగన్‌ను మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్, తదితరులు కలిశారు.

డీఆర్వోగా భవానీశంకర్

విశాఖపట్నం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): విశాఖ జిల్లా రెవెన్యూ అధికారిగా డిప్యూటీ కలెక్టర్‌గా శిక్షణ పూర్తిచేసుకున్న బీహెచ్ భవానీశంకర్‌ను నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న కె.మోహన్‌కుమార్‌ను చిత్తూరు జిల్లా రెవెన్యూ అధికారిగా నియమించారు. ఇంకా నగరంలో సివిల్ డిఫెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.పద్మలతను అల్లూరి సీతారామరాజు జిల్లా రెవెన్యూ అధికారిగా, భూసేకరణ విభాగం డిప్యూటీ కలెక్టర్ టి.సీతారామమూర్తిని తూర్పుగోదావరి జిల్లా రెవెన్యూ అధికారిగా బదిలీ చేశారు. ఇటీవల వరకు సింహాచలం దేవస్థానం ఈవోగా పనిచేసి ప్రస్తుతం పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న శ్రీనివాసమూర్తిని విజయనగరం డీఆర్వోగా బదిలీ చేశారు.

డీఈవోగా ప్రేమ్‌కుమార్

- గుంటూరు జిల్లా బోయపాలెం డైట్ ప్రిన్సిపాల్‌గా చంద్రకళ



ఎస్.ప్రేమకుమార్

విశాఖపట్నం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం జిల్లా విద్యాశాఖాధికారిగా విజయనగరం డీఈవో ఎస్.ప్రేమకుమార్ నియమితులయ్యారు. ప్రస్తుత విశాఖ డీఈవో ఎల్. చంద్రకళకు గుంటూరు జిల్లా బోయపాలెం డైట్ ప్రిన్సిపాల్‌గా పోస్టింగ్ ఇస్తూ అదనంగా పల్నాడు డీఈవో బాధ్యతలు అప్పగించారు. చంద్రకళ సుమారు మూడేళ్ల నుంచి విశాఖ డీఈవోగా పనిచేస్తున్నారు. తొలుత ఉమ్మడి జిల్లా డీఈవోగా వచ్చారు. జిల్లాల విభజన తరువాత విశాఖ డీఈవోగా కొనసాగారు.

ప్రమాణాలు పెంచుతాం

విశాఖపట్నం డీఈవోగా పోస్టింగ్ పొందిన ప్రేమ్‌కుమార్‌కు ఉమ్మడి విశాఖ జిల్లాతో అనుబంధం ఉంది. పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురానికి చెందిన ప్రేమ్‌కుమార్ మూడు దశాబ్దాల క్రితం పాఠశాల విద్యా శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ... మిగతా 6వ పేజీలో

వీఆర్ఎస్‌కే మొగ్గు!

ప్రస్తుత పరిస్థితుల్లో వైదొలగడమే మంచిదన్న ఆలోచనలో స్టీల్ ప్లాంటు ఉద్యోగులు

- ఉత్పత్తి దారుణంగా పడిపోవడం, ముడి పదార్థాలు కొనుగోలుకు నిధులు లేకపోవడంతో ఆందోళన
- కనీసం 15 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్నవారు వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకోవచ్చునని రెండు రోజుల క్రితం యాజమాన్యం ప్రకటన
- ఇప్పటికే 1,700 మంది దరఖాస్తు
- మూడేళ్ల సర్వీస్ ఉన్నవారంతా ఆమోదం



విశాఖపట్నం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి):

విశాఖ ఉక్కు ఉద్యోగులు సంస్థ ప్రస్తుత పరిస్థితిని చూసి అందులో కొనసాగడానికి ఆసక్తి చూపడం లేదు. ఉత్పత్తి దారుణంగా పడిపోవడం, ముడి పదార్థాలకు నిధులు లేకపోవడం, కేంద్రం సాయం చేయడానికి ఆచితూచి వ్యవహరిస్తుండడం, అనేక నిబంధనలు అమలు చేస్తుండడం చూసి ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో వీఆర్ఎస్ తీసుకుని బయటపడడమే మంచిదని భావిస్తున్నారు.

కనీసం 15 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకొని, 45 ఏళ్ల వయస్సు కలిగిన వారు వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకోవచ్చునని రెండు రోజుల క్రితం యాజమాన్యం ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఇది ప్రాథమిక సర్వే మాత్రమేనని, దీనికి తెలియజేసే సమ్మతిని దరఖాస్తుగా భావించవద్దని ఆ ప్రకటనలో పేర్కొంది. ఈ నెల 29వ తేదీ వరకు పేర్లు నమోదు చేసుకోవడానికి అవకాశం ఇచ్చింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం తొలిరోజు 500 మంది, రెండో రోజు 1,200 మంది వీఆర్ఎస్‌కు సమ్మతి తెలియజేశారని తెలిసింది. పదవీ విరమణకు ఇంకా మూడేళ్ల గడువు ఉన్న వారికి ఈ వీఆర్ఎస్ లాభదాయకంగా ఉంటుందని ఉద్యోగ సంఘాలు లెక్కలు వేసి చెప్పడంతో...మూడేళ్ల సర్వీస్ ఉన్న వారంతా అందుకు మొగ్గు చూపుతూ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకుంటున్నారు.

ఇదీ ప్రణాళిక

విశాఖ ఉక్కు యాజమాన్యం వీఆర్ఎస్‌పై చాలాకాలంగా కసరత్తు చేస్తోంది. కేంద్రం కూడా ప్యాకేజీ ఇవ్వడానికి ముందే వీఆర్ఎస్‌కు ప్రత్యేకంగా ... మిగతా 6వ పేజీలో

ఉక్కుకు సానుకూల పరిణామాలు

- రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఈ నాలుగు నెలల్లో కేంద్రం నుంచి రూ.1,700 కోట్లు విడుదల
- జడ్పీ సమావేశంలో ఎంపీ ఎం.శ్రీభరత్
- వ్యవసాయానికి ఉపాధి హామీ పథకం అనుసంధానం అంశం లోక్‌సభలో ప్రస్తావిస్తానన్న ఎంపీ
- మార్కెట్ కమిటీల ఆదాయాన్ని రైతుల అవసరాలకు వెచ్చించాలని కోరిన ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు



జడ్పీ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న హోంమంత్రి అనిత. చిత్రంలో జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర, కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఉన్నారు

విశాఖపట్నం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి):

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఉక్కు కర్మాగారం విషయంలో కేంద్రం నుంచి సానుకూల పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. గురువారం జడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో పలువురు సభ్యులు మాట్లాడుతూ ఉక్కు కర్మాగారాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ఎంపీ స్పందిస్తూ...స్టీల్ ప్లాంటుకు ఈ నాలుగు నెలల కాలంలో కేంద్రం రెండు విడతలుగా రూ.1,700 కోట్లు విడుదల చేసిందన్నారు. నిధుల విడుదలను బట్టి కూటమి ప్రభుత్వ దృక్పథం ఏమిటో అర్థమవుతుందన్నారు. ప్రభుత్వ నిర్ణయాలకు అనుగుణంగా స్పందిస్తామన్నారు.

వ్యవసాయం భారంగా మారిందని, ... మిగతా 6వ పేజీలో



మొదటిసారిగా జడ్పీ సమావేశానికి హాజరైన ఎంపీ శ్రీభరత్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జడ్పీ సీఈవో నారాయణమూర్తి

మహిళల భద్రతే ప్రభుత్వ ధ్యేయం

- హోం మంత్రి వంగలపూడి అనిత



మహిళల భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. గురువారం రాత్రి ఆమె ఆంధ్ర వైద్య కళాశాలలోని మహిళా హాస్టల్‌ను పరిశీలించారు. అనంతరం అధికారులతో కలిసి బీచ్‌రోడ్డులో పర్యటించి భద్రతాపరంగా చేపట్టాల్సిన చర్యలను సూచించారు. - 8వ పేజీలో

ఖాకీల కలెక్షన్

డ్రంకన్ డ్రైవ్‌లో ట్రాఫిక్ పోలీసుల చేతివాటం

- కేసు పెట్టకుండా వదిలేయడానికి రూ.ఐదు వేలు నుంచి రూ.పది వేలు వసూలు
- సీపీకి అందిన ఫిర్యాదులు
- మహారాణిపేట, టూటౌన్ ట్రాఫిక్ ఎస్ఐలు సహా మరో ఇద్దరు హోంగార్డులపై సస్పెన్షన్ వేటు
- ప్రతి స్టేషన్‌లోనూ అదే పరిస్థితి

విశాఖపట్నం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి):



కొంతమంది ట్రాఫిక్ పోలీసులు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా చేపట్టిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీలను ఆదాయవనరుగా మార్చుకుంటున్నారు. మద్యం మత్తులో వాహనం నడుపుతూ పట్టుబడిన వారి నుంచి కేసు లేకుండా చేస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారు. టూటౌన్, మహారాణిపేట ట్రాఫిక్ ఎస్ఐలు, హోంగార్డులు ఇద్దరిపై ఇదే తరహా ఫిర్యాదులు అందడంతో సీపీ సస్పెన్షన్ వేటు వేశారు.

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ పోలీసులు చాలా ఏళ్లగా డ్రంకన్ డ్రైవ్ పేరుతో ఎక్కడికక్కడ తనిఖీలు చేస్తున్నారు. వీరుకాకుండా శాంతి భద్రతల విభాగం ఆధ్వర్యంలో కూడా సాయంత్రం ఐదు నుంచి తెల్లవారుజామున ఐదు గంటలు వరకూ డ్రంకన్‌డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుంటారు. ఆల్కహాల్ రీడింగ్ 30 దాటితే ఆ వ్యక్తి మద్యం సేవించినట్టు నిర్ధారిస్తారు. బ్రీత్ అనలైజర్‌లోకి గాలి ఊదినప్పుడే వారి ముఖం ఫొటోతోపాటు ఆల్కహాల్ రీడింగ్ శాతం ఎంతవచ్చిందనేది కంప్యూటర్‌లో నిక్షిప్తమవ్వడంతోపాటు ఒక ప్రింట్ కూడా వచ్చేస్తుంది. మద్యం మత్తులో వాహనం నడుపుతూ పట్టుబడిన వారి నుంచి ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుని వాహనాన్ని సీజ్ చేస్తారు. మరుసటిరోజు వాహనాన్ని తీసుకువెళ్లేందుకు వీలు కల్పిస్తారు. పట్టుబడిన వ్యక్తి వివరాలను ట్రాఫిక్ పోలీసులు ... మిగతా 6వ పేజీలో



క్వారీని పరిశీలిస్తున్న తహసీల్దార్ ఆనందరావు

అనుమతి లేని క్వారీలపై చర్యలు

పద్మనాభం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : అనుమతి లేని క్వారీలపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కె. ఆనందరావు చెప్పారు. గురువారం ఆయన కృష్ణాపురంలో సర్వే నెంబరు 1లో ఉన్న క్వారీని పరిశీలించారు. క్వారీలో వీవీఆర్ కన్‌స్ట్రక్షన్‌కు 43.75 ఎకరాలు, సంజనా గ్రానైట్స్‌కు 10 ఎకరాలు,రత్నలత క్వారీకి ఆరు ఎకరాల్లో నిర్వహణకు అనుమతులు ఉన్నాయన్నారు. వీటిలో బ్లాస్టింగ్ చేయడానికి అనుమతి పత్రాలను తమ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించామని చెప్పారు. మండలంలో మిగిలిన క్వారీలను కూడా పరిశీలించి అనుమతి లేని వాటిని, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయనతో పాటు వీఆర్‌ఓ రవి ఉన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఎండాడ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ లైన్ల నిర్వహణ పనులు,చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 సరఫరా నిలిపివేయనున్నట్టు జోన్-3 ఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎండాడ, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, గొల్లల ఎండాడ, సందీపని నగర్, రాజీవ్‌నగర్, శ్రీనివాసనగర్, దుర్గానగర్, వరాహగిరి నగర్, ముబారక్ కాలనీ, శాంతినగర్, గణేశ్ నగర్, రామాలయం, చలపతి నగర్, రెవెన్యూ కాలనీ, బీవీకే స్కూల్ ఏరియా, గీతాంజలి కమ్యూనిటీ హాల్ ప్రాంతం, నాటుకోళ్ల అమ్మే రోడ్డు, ఎస్సీ, ఎస్టీ కాలనీ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు.

సింహాచలం గురుకులం ప్రిన్సిపాల్‌గా రమా మోహిని

సింహాచలం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : బీసీ గురుకుల పాఠశాల నూతన ప్రిన్సిపాల్‌గా సీహెచ్ రమా మోహిని గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన దాసరి సత్యారావు లాంగ్ లీవ్ పెట్టడంతో నెల్లిమర్ల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న ఆమెను ఇక్కడికి బదిలీ చేశారు.

చెరువులో వ్యర్థాల తొలగింపు

పద్మనాభం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రేవిడి యానాద్రి చెరువులో ఎట్టకేలకు కోళ్ల వ్యర్థాలను తొలగించారు. పద్మనాభం-మహారాజుపేట రోడ్డులో రేవిడి సమీపంలో ఉన్న చెరువులో చికెన్ షాపుల నిర్వాహకులు కోళ్ల వ్యర్థాలను వేయడంతో అవి కుప్పలుగా పేరుకుపోయి తీవ్రమైన దుర్గంధం వెదజల్లుతుండేది. దీంతో ప్రయాణికులు,వాహనదారులు ఇబ్బందులు పడేవారు. సమస్యను ఎంపీటీసీ సభ్యుడు సూరప్పడు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ విస్తరణాధికారి మీనాకుమారి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆమె చెరువును పరిశీలించి వ్యర్థాల తొలగింపునకు ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు గురువారం జేసీబీ పెట్టి వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా విస్తరణాధికారి మీనాకుమారి మాట్లాడుతూ ఇకపై చెరువులో ఎటువంటి వ్యర్థాలు వేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో తొమ్మిది మందికి జరిమానా

ఎండాడ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో రెండవ స్పెషల్ జ్యూడిషీయల్ కోర్టు న్యాయమూర్తి తొమ్మిది మందికి జరిమానా విధించారు. పీఎంపాలెం స్టేషన్ ఎస్‌ఐ ప్రసాద్ తెలిపిన వివరాలు ప్రకారం.. స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన తొమ్మిది మందిపై కేసు నమోదు చేశారు. గురువారం వారిని కోర్టులో హాజరుపరచగా జడ్జి ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున జరిమానా విధించారు.

తుఫాన్ పట్ల అప్రమత్తం : ఆర్‌డీఓ



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ సంగీత్ మధుర్

పద్మనాభం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : తుఫాన్ పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని భీమిలి ఆర్డీఓ కె. సంగీత్ మధుర్ చెప్పారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో గురువారం మండల పర్యటనకు వచ్చిన ఆయన ముందుగా పాండ్రంగి గోస్తనీ నదిపై ఉన్న కాజువేను పరిశీలించారు. వర్షాలు పడి నది ఉప్పొంగితే కాజువేను ఇరువైపులా మూసివేయాలని, రాకపోకలను నిలిపి వేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయి నుంచి అధికారులు అప్రమత్తంగా ఉండాలని, శిథిలమైన ఇళ్లల్లో ప్రజలు నివాసం ఉండకుండా చూడాలని చెప్పారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వచ్చిన ఫిర్యాదులపై వాస్తవాలు తెలుసుకోవడానికి క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు.

విశాఖ డెయిరీకి నోటీసులు

విశాఖపట్నం : విశాఖ డెయిరీకి భీమునిపట్నం ఆర్డీఓ గురువారం నోటీసులు జారీచేశారు. చిన గదిలిలో సర్వే నంబర్లు 13, 21, 26లలో 7.02 ఎకరాల ప్రభుత్వ భూమి చాలాకాలంగా డెయిరీ ఆధీనంలో ఉంది. అక్కడ పశువులకు అవసరమైన గడ్డి పెంచుతున్నామని డెయిరీ ప్రతినిధులు చెబుతున్నారు. అయితే అదంతా అవాస్తవమని, ప్రభుత్వ భూమిని దుర్వినియోగం చేస్తున్నారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఇటీవల 'స్పందన'లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆ భూమికి సంబంధించిన ఒరిజనల్ డాక్యుమెంట్లతో వ్యక్తిగతంగా ఆర్‌డీఓ కార్యాలయంలో హాజరు కావాలని డెయిరీ యాజమాన్యానికి నోటీసులు ఇచ్చారు. ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, పశు సంవర్థక శాఖ జేడీ, విశాఖ రూరల్ తహసీల్దార్ కూడా హాజరుకావాలన్నారు.

పంచ గ్రామాల భూ సమస్యపై కలెక్టర్‌కు వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

సింహాచలం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : పంచ గ్రామాల భూ సమస్యను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌ను సమైక్య ప్రజా రైతు సంక్షేమ సంఘం నాయకులు కోరారు. గురువారం వారు కలెక్టర్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు భూ వివాదానికి సంబంధించిన సర్వేలు, గత ప్రభుత్వ నిర్ణయాలు, కోర్టు తీర్పులు తదితర వాటిని కలెక్టర్‌కు విశదీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం త్వరలోనే ప్రస్తుతం ఉన్న ఇళ్ల నిర్మాణదారులకు ఉపశమనం కలిగే నిర్ణయం వెలువరించే అవకాశం ఉందని చెప్పారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సమైక్య ప్రజా రైతు సంక్షేమ సంఘం కార్యదర్శి టివి కృష్ణంరాజు, జీవీఎంసీ సీపీఎం ఫ్లోర్ లీడర్ గంగారావ్, ఐద్వా నేత బి. రమణి, పాల్గొన్నారు.

గీతంలో 'ఇండో పసిఫిక్' ఆర్థిక ప్రగతిపై సదస్సు

సాగర్‌నగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఇండో పసిఫిక్ ప్రాంతంలో మారుతున్న రాజకీయ, ఆర్థిక సమీకరణాలు, భద్రత అంశాలపై గీతం వర్సిటీ స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం



సదస్సులో ప్రసంగిస్తున్న ఎంపీ శ్రీభరత్

(న్యూఢిల్లీ) సెంటర్ ఫర్ ఈస్ట్ ఏషియన్ స్టడీస్, తైవాన్‌కు చెందిన ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ సంయుక్తంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. ఎంపీ, గీతం విద్యా సంస్థల చైర్మన్ ఎం. శ్రీభరత్ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రష్యా, ఉక్రెయిన్, ఇజ్రాయిల్‌లో జరుగుతున్న యుద్ధాలు అం దోళన కలిగిస్తున్నాయన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా బలమైన దేశాలు ప్రపంచ శాంతి కోసం, అభివృద్ధి కోసం ఆలోచించడం మరిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జేఎన్‌టీయూ (నూఢిల్లీ) వీసీ ప్రొఫెసర్ శాంతి శ్రీధూళిపూడి పండిట్ మాట్లాడుతూ ఇండో పసిఫిక్ ప్రాంతంలో తైవాన్ దేశం కీలకపాత్ర పోషిస్తోందని, ముఖ్యంగా సెమీ కండక్టర్ రంగంలో ఆ దేశానికి ఉన్న బలం ప్రపంచ దేశాలను ఆకర్షిస్తోందని తెలిపారు. అనంతరం తైవాన్‌కు చెందిన ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ అధికారిక ప్రతినిధి రాబర్ట్ హిష్ తైవాన్ చారిత్రిక నేపథ్యం, ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, ప్రపంచ దేశాలతో భారత్ సంబంధాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గీతం ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు, సెంటర్ ఫర్ ఈస్ట్ ఏషియన్ స్టడీస్ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ అల్కా ఆచార్య, గీతం వర్సిటీ స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఇన్‌చార్జి ప్రొఫెసర్ ఎస్. సుష్మారాజ్, సదస్సు కన్వీనర్, డాక్టర్ ఎంవీ కులకర్ణి, తదితరులు పాల్గొన్నారు.

ఓషనోగ్రఫీ ప్రయోగశాల భవనం పనులు ప్రారంభం

సాగర్‌నగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ ప్రయోగశాల భవన నిర్మాణం పనులు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. 2015లో బేపార్కు కొండదిగువన బీచ్‌రోడ్డుకు ఆనుకుని మూడు ఎకరాలను అప్పటి ప్రభుత్వం కేటాయించింది. 2015లో అప్పటి కేంద్ర మంత్రి సుజనా చౌదరి ఈ భవన నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోయాయి. కూటమి అధికారంలోకి రావడంతో భవన నిర్మాణంపై ఆ శాఖాధికారులు దృష్టిసారించారు.

2 నుంచి మహానారాయణ సేవ

భీమునిపట్నం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని బీచ్ రోడ్‌లో ఉన్న అయ్యప్పస్వామి ధ్యాన మందిరంలో 2 నుంచి డిసెంబరు 16 వరకూ మహా నారాయణ సేవ నిర్వహించనున్నట్టు వీరాంజనేయ అయ్యప్పస్వామి సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మినేని ఎర్రునాయుడు, మొకర నరసింగరావు తెలిపారు. గురువారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 12.18 నుంచి 2.16 వరకూ మహా నారాయణసేవ జరుగుతుందన్నారు.

నేవీ బాలలకు వైద్య పరీక్షలు

ఎండాడ/సాగర్‌నగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని తూర్పు నౌకాదళానికి చెందిన నౌకా సేనా బాగ్ సమీపంలో ఉన్న పాఠశాలలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) వైద్యులు కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు గురువారంతో ముగిసాయి. దాదాపు మూడు వేల మంది బాల బాలికలకు గీతం వైద్యులు పలు పరీక్షలు చేసి, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిమ్సర్ వైద్య వ్యవహారాల పర్యవేక్షకుడు డాక్టర్ బి. కార్తీక్, తూర్పు నౌకాదళం చీఫ్ స్టాఫ్ ఆఫీసర్ రియర్ అడ్మిరల్ ఎం. మురళీమోహన్‌రాజు, వైద్యులు పి. సుచిత్ర, జిమ్సర్ ప్రో వీసీ డాక్టర్ బి. గీతాంజలి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

ఎండాడ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : రోడ్డును ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొట్టేయడానికి ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. సుమారు 300 గజాల వరకు ఉన్న ఈ స్థలం విలువ మూడున్నర కోట్ల రూపాయల వరకు ఉంటుందని అంచనా. ఆక్రమణదారుల ఇద్దరిలో ఒకరు పీఎం పాలెం పోలీస్ స్టేషన్లో గురువారం ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. జీవీఎంసీ 8వ వార్డు పరిధిలోని రుషికొండ స్వర్ణభారతీనగర్ ప్రాంతంలో వంతెన సమీపంలో ఉన్న వంద అడుగుల రోడ్డుకి 30 అడుగుల దూరంలో ఒకరికి సొంత స్థలంలో ఇల్లు ఉంది. రోడ్డు పక్కన ఫుట్‌పాత్‌కి సంబంధిత ఇంటికి మధ్యలో ఉన్న 300 గజాల ఖాళీ స్థలం తనదని, పట్టా ఉందని మరో వ్యక్తి మట్టితో ఆ స్థలాన్ని చదును చేస్తూ స్వాధీనం చేసుకునే (పయత్నం చేస్తున్నాడు. తన స్థలం ఎదురుగా ఉన్న భూమి తనకే చెందుతుందని నివాసం ఉంటున్న వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా ఈ విషయమై వీఆర్‌ఓ జగదీశ్ మాట్లాడుతూ రోడ్డు పక్కన ఉన్న స్థలం ప్రభుత్వ స్థలమని, వారిలో ఎవరికీ పట్టాలు లేవని చెప్పారు. స్థల వివాదాన్ని తహసీల్దార్‌కి నివేదిస్తానని తెలిపారు.

ఖాకీల కలెక్షన్

... 5వ పేజీ తరువాయి

కోర్టుకు అందజేస్తే కోర్టు ఒకరోజు వారిని పిలిచి జరిమానా/జైలు శిక్ష విధిస్తుంది. డ్రంకన్‌డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మరుసటిరోజు వాహనాన్ని తెచ్చుకోవడం, పోలీసులు అడిగిన డాక్యుమెంట్లు అందజేయడంతోపాటు కోర్టుకు హాజరవ్వడం చేయాల్సి ఉంటుంది కాబట్టి, కేసు లేకుండా చూడాలని పోలీసులను వేడుకోవడం సాధారణంగా జరుగుతుంది. కొంతమంది పోలీసులు ప్రధానంగా ట్రాఫిక్ పోలీసులు దీనిని తమకు అవకాశంగా మార్చుకుంటున్నారు. వాహనాన్ని ఆపి బ్రీత్ అనలైజర్‌లోకి గాలి ఊదాలని ఆదేశించినప్పుడే మద్యం సేవించి వాహనం నడుపుతున్న వ్యక్తి తనను వదిలేయాలని ప్రాధేయపడడం మొదలుపెడతాడు. దీంతో డబ్బుకు కక్కుర్తిపడే కొందరు పోలీసులు కేసు నమోదైతే చాలా ఇబ్బందులు పడాల్సి ఉంటుందని మరింత ఆందోళనకు గురిచేస్తారు. ఎంతోకొంత ఇచ్చుకుంటానని బాధితుడే స్వచ్ఛందంగా ప్రతిపాదిస్తాడు. దీనికోసమే ఎదురుచూసే సిబ్బంది రూ.ఐదు వేల నుంచి రూ.పది వేలు వరకూ డిమాండ్ చేస్తున్నారు. జేబులో డబ్బులుంటే బాధితుడు ఎంతో కొంత ఇచ్చి అక్కడి నుంచి బయటపడుతున్నాడు. కొందరు తమ వద్ద నగదు లేదని, ఫోన్‌పే చేస్తామని చెబితే...ట్రాఫిక్ పోలీసులు ముందుగానే తమకు అనుకూలంగా నియమించుకునే వ్యక్తులు, ఆటోడ్రైవర్ల నంబర్లకు ఫోన్‌పే చేయించుకుంటున్నారు. తర్వాత వారి నుంచి తమ నంబర్లకు ఫోన్ పే ద్వారా డబ్బులు బదిలీ చేయించుకుంటున్నారు. మరికొందరైతే ఏకంగా తమకుటుంబసభ్యుల నంబర్లకు ఫోన్‌పే చేయించుకుంటున్నారు.

ఇద్దరు ఎస్‌ఐలు, ఇద్దరు హోం గార్డులపై సీపీ వేటు

మహారాణిపేట ట్రాఫిక్ ఎస్ఐ ఎం.ప్రసాద్ ఈనెల 17న బీచ్‌రోడ్డులో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. అతడ్ని కేసు నుంచి తప్పించేందుకు హోంగార్డు వెంకటత్రినాథ్ సహకారంతో ఒక ఆటోడ్రైవర్‌కు రూ.ఆరు వేలు ఫోన్‌పే చేయించుకున్నారు. తర్వాత ఆటోడ్రైవర్ నుంచి తమ ఫోన్‌పే నంబర్‌కు డబ్బులు బదిలీ చేయించుకున్నారు. తర్వాత బాధితుడిని విడిచిపెట్టడంలో జాప్యం చేయడంతో అతను నేరుగా సీపీకి ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. అలాగే టూటౌన్ ట్రాఫిక్ ఎస్ఐ షేక్ నజరుద్దీన్, హోంగార్డు శివగణేష్‌తో కలిసి డాబాగార్డెన్స్ ప్రాంతంలో డ్రంకన్ డ్రవ్ తనిఖీలు నిర్వహిస్తూ వాహనచోదకుడు నుంచి వసూళ్లకు పాల్పడ్డారు. దీనిపై సీపీ శంఖబ్రతబాగ్చికి ఫిర్యాదు అందడంతో రెండు ఘటనలపైనా విచారణకు ఆదేశించారు. విచారణలో డబ్బులు వసూలు చేయడం వాస్తవమేనని తేలడంతో ఇద్దరు ఎస్‌ఐలతోపాటు హోంగార్డులను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ తరహా దందా నగరంలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోనూ జరుగుతోందనే ఆరోపణలు ఉన్నాయి.

ఘనంగా యూఎన్ఓ ఆవిర్భావ దినోత్సవం

ఎండాడ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఐక్యరాజ్య సమితి (యూఎన్‌ఓ) 79వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని ఎండాడలో ఉన్న ఎయిమ్స్ కళాశాలలో గురువారం ఐఎస్‌సీయూఎఫ్, గ్లోబల్ నెట్ వర్క్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఏయూ ప్రొఫెసర్ అర్జున మాట్లాడుతూ ప్రపంచ శాంతి, యుద్ధాల నివారణ, పేదరిక నిర్మూలన వంటి గొప్ప ఆలోచనలతో ఐక్యరాజ్యసమితి ఏర్పడిందన్నారు. అందులో 193 దేశాలు భాగస్వామ్యం అయ్యాయని చెప్పారు.

అప్పన్న ఆర్జిత సేవలకు ఆదరణ

సింహాచలం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి ఆర్జిత సేవలకు ఆదరణ పెరుగుతోంది. గురువారం జరిగిన పలు ఆర్జిత సేవలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సేవల్లో భాగంగా స్వామివారికి వేకువజామున సుప్రభాతసేవ, ప్రభాతారాధనలు యథావిధిగా నిర్వహించారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవరులతో ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. ఆలయ పద్మనిధి నుంచి స్వర్ణ పుష్పాలను బయటకు తీసి భక్తులతో తాకించిన తరువాత బేడామండప ప్రదక్షిణ చేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాదన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం నారసింహ అష్టోత్తర శతనామార్చన పఠించి ప్రతి నామానికి ఒక్కొక్క స్వర్ణ పుష్పంతో అర్చన జరిపారు. మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు. తరువాత ఆర్జిత నిత్య కల్యాణం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.

డీఈవోగా ప్రేమ్‌కుమార్

... 5వ పేజీ తరువాయి

సర్వీస్ ప్రారంభించి తరువాత 2016లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. విశాఖలో ఏడీగా పనిచేసిన తరువాత ఎలమంచిలి డిప్యూటీ డీఈవోగా వెళ్లారు. జిల్లాల విభజన సమయంలో పార్వతీపురం మన్యం డీఈవోగా బదిలీపై వెళ్లిన ప్రేమ్‌కుమార్ ఈ ఏడాది ఫిబ్రవరిలో విజయనగరం డీఈవోగా వచ్చారు. విశాఖ డీఈవోగా పోస్టింగ్ పొందిన ప్రేమకుమార్ గురువారం 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రమాణాలు పెంచుతామన్నారు. వచ్చే ఏడాది జరగనున్న పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తామని, ఇప్పటికే విద్యా శాఖ రూపొందించిన ప్రణాళికను అమలుపరిచేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఈపీడీసీఎల్‌కు జాతీయ అవార్డు

వినియోగదారులకు మెరుగైన సేవలు, నిరంతర విద్యుత్ అందించినందుకు గుర్తింపు



అవార్డు అందుకుంటున్న సీఎండీ పృథ్వీతేజ్

విశాఖపట్నం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి):ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్)కు జాతీయ అవార్డు లభించింది. ఇంధన రంగంలో విశేష సేవలు అందించిన సంస్థలను ఢిల్లీలో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఈ నెల 22, 23 తేదీల్లో '12వ ఇన్నోవేషన్ ఇంపాక్ట్ అవార్డ్స్'తో సత్కరించింది. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు, నిరంతర విద్యుత్ అందించడంతో పాటు నూతన ఆవిష్కరణలతో ముందుకు వెళుతున్న ఈపీడీసీఎల్‌కు 'ఇన్నోవేషన్ విత్ ఇంపాక్ట్..లార్జ్ డిస్కమ్' అవార్డును ప్రదానం చేసింది. సీఎండీ పృథ్వీతేజ్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ ఉద్యోగులు పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేయడం వల్లనే ఈ అవార్డు లభించిందన్నారు.



చంద్రబాబునాయుడుకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

క్షత్రియ ఫెడరేషన్‌కు స్థలం కేటాయించాలని వినతి

భీమునిపట్నం రూరల్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో నిరుపేద క్షత్రియుల వృత్తి నైపుణ్యాల పెంపుదల కోసం వివిధ రకాల కోర్సుల నిర్వహణకు మూడు ఎకరాలు కేటాయించాలని క్షత్రియ సమితి నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరారు. గురువారం వారు విజయవాడలో సీఎంకు కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భోగాపురం ఎయిర్ పోర్టుకు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపి, చంద్రబాబును సన్మానించారు అనంతరం సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు సీహెచ్ వెంకటపతిరాజు, ప్రధాన కార్యదర్శి డి. సత్యనారాయణరాజు నాయకులు గోపాలకృష్ణరాజు, క్షత్రియ పోరాట సమితి నాయకులు బుద్దరాజు శివాజీ, గొట్టుముక్కల రఘురామరాజు తదితరులు పాల్గొన్నారు.

కన్వెన్షన్ సెంటర్ భవనం పనులు పరిశీలన



కన్వెన్షన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ విశ్వనాథన్

ఎండాడ/సాగర్‌నగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఎండాడ వద్ద వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్ భవనాన్ని ఆ సంస్థ కమిషనర్ విశ్వనాథన్ గురువారం పరిశీలించారు. పనులను పరిశీలించి, పురోగతిని ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్‌ను అడిగి తెలుసుకున్నారు. సివిల్ పనులు, శీతలీకరణ, విద్యుత్ లైట్లు, తదితర వాటిని సాధ్యమైన త్వరగా పూర్తి చేయాలని సూచించారు. భవనాన్ని త్వరగా వినియోగంలోకి తీసుకువచ్చి సంస్థకు అదనపు ఆదాయం వచ్చేలా చూడాలని చెప్పారు. ఆయనతో పాటు కార్యనిర్వాహక ఇంజనీర్లు రామరాజు, సుధీర్, కార్తీక, సహాయ ఇంజనీర్ శర్మ ఉన్నారు.

ధరల పెంపుపై సీపీఐ కరపత్రాలు పంపిణీ

కొమ్మాది, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : నిత్యావసర సరకుల ధరల నియంత్రణపై ప్రభుత్వం దృష్టిసారించాలని సీపీఐ జిల్లా కమిటీ అధ్యక్షుడు మురుపిళ్ల పైడిరాజు డిమాండ్ చేశారు. గురువారం ఆ పార్టీ నాయకులు 5వ వార్డు పరిధిలోని నగరంపాలెం, పోర్టు కాలనీల్లో ధరల పెరుగుదలపై ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం ధరలు తగ్గించి, నాణ్యమైన మద్యం సరఫరా చేస్తామని చెబుతున్న ప్రభుత్వం బియ్యం, పప్పులు, వంట నూనె, ఇతర వస్తువుల ధరలను ఎందుకు నియంత్రించడం లేదని ప్రశ్నించారు. తక్షణమే ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ బేగం, సత్యనారాయణ, సతీశ్, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కుకు సానుకూల పరిణామాలు

... 5వ పేజీ తరువాయి

ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేసే విషయం లోక్‌సభలో మాట్లాడాలని విశాఖ ఎంపీ శ్రీభరత్, అరకు ఎంపీ తనూజలకు కొయ్యూరు జడ్పీటీసీ సభ్యుడు నూకరాజు విజ్ఞప్తి చేశారు. చైర్‌పర్సన్ సుభద్ర మాట్లాడుతూ ఏజెన్సీలో కాఫీ, మిరియాలు తోటల పెంపకాన్ని ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయాలన్నారు. వ్యవసాయానికి ఉపాధి హామీ అనుసంధానం గురించి లోక్‌సభలో ప్రస్తావిస్తానని శ్రీభరత్ హామీ ఇచ్చారు. అరకు ఎంపీ తనూజరాణి మాట్లాడుతూ స్థానిక సమస్యలు పార్లమెంటులో ప్రస్తావిస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో ఆహార నాణ్యత, మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు పెంచాలన్నారు. భీమిలి జడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు మాట్లాడుతూ ఇటీవల పద్మనాభం మండలం మద్దిలో ప్రైవేటు పాఠశాల బస్సు రెండు పర్యాయాలు ప్రమాదానికి గురైందని చెప్పగా, డీఈవో చంద్రకళ జోక్యం చేసుకుని పాఠశాల యాజమాన్యానికి షోకాజ్ ఇచ్చామన్నారు. ఈ సమయంలో విశాఖ కలెక్టర్ హరేంధిరప్రసాద్ మాట్లాడుతూ ఏటా జూన్, జూలై నెలల్లో విద్యా సంస్థల బస్సులు తనిఖీ ఉంటుందని, అయినా మరోసారి రవాణా శాఖకు ఆదేశాలు ఇస్తామన్నారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు మాట్లాడుతూ, మార్కెట్ కమిటీల ద్వారా వచ్చే ఆదాయాన్ని రైతుల అవసరాలకు వెచ్చించాలని అన్నారు. సభ్యులు సమావేశాలకు వచ్చే ముందు స్థానిక సమస్యలపై అవగాహన పెంచుకోవాలని, అప్పుడు సమస్యలకు పరిష్కారం దొరుతుందన్నారు. తొలిసారి సమావేశానికి వచ్చిన హోం మంత్రి అనితను చైర్‌పర్సన్ సుభద్ర సత్కరించారు. ఎంపీలు శ్రీభరత్, తనూజరాణిలను సీఈవో నారాయణమూర్తి, డిప్యూటీ సీఈవో రాజ్‌కుమార్ సన్మానించారు. సమావేశానికి ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, అనకాపల్లి, విశాఖ, అల్లూరి జిల్లాల కలెక్టర్లు విజయకృష్ణన్, హరేంధిరప్రసాద్, దినేశ్‌కుమార్, పలు శాఖల అధికారులు హాజరయ్యారు.

చడీచప్పుడు లేదు

... 5వ పేజీ తరువాయి

నలుగురు రాజీనామా చేయడంతో ఐదుగురు మాత్రమే మిగిలారు. అక్కడ పనుల కోసం వచ్చినవారు ఒక్కరు కూడా లేకపోవడం విశేషం.

- శివాజీపాలెం 151 నంబర్ సచివాలయానికి 10.50 గంటలకు వెళ్లేసరికి అడ్మిన్ సెక్రటరీతోపాటు ఎమినిటీస్ అండ్ శానిటేషన్ సెక్రటరీ మాత్రమే అందుబాటులో ఉన్నారు. మిగిలినవారంతా వివిధ పనుల మీద ఫీల్డ్‌కు వెళ్లారని అక్కడి సిబ్బంది సమాధానం ఇచ్చారు. ఆ సమయంలో కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ కోసం వచ్చిన ఇద్దరు మాత్రమే సచివాలయంలో ఉన్నారు.
- బాలాజీనగర్ 147 నంబర్ సచివాలయానికి ఉదయం 11 గంటలకు వెళ్లేసరికి నలుగురు సిబ్బంది తమ విధుల్లో నిమగ్నమై ఉన్నారు. అయితే ఆ సమయంలో పనుల కోసం సచివాలయానికి వచ్చినవారు ఒక్కరు కూడా కనిపించకపోవడం ఆశ్చర్యం కలిగించింది.
- శివాజీపాలెం 150 సచివాలయానికి ఉదయం 11.10 గంటలకు వెళ్లేసరికి ముగ్గురు సిబ్బంది సచివాలయంలో ఉన్నారు. పనుల కోసం సచివాలయానికి వచ్చినవారు అక్కడ కూడా ఒక్కరూ లేకపోవడం విశేషం.

సచివాలయాల్లో చేరిన వారిలో కొందరు వివిధ కారణాలతో ఉద్యోగాలను విడిచిపెట్టేయడంతో ఖాళీలు పెరిగిపోయాయి. జీవీఎంసీ పరిధిలో ప్రస్తుతం 815 వార్డు సచివాలయ కార్యదర్శులు పోస్టులు ఖాళీగా ఉండడంతో పక్క సచివాలయాల్లోని సిబ్బందికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించినట్టు అధికారులు చెబుతున్నారు.

వీఆర్‌ఎస్‌కే మొగ్గు!

... 5వ పేజీ తరువాయి

రూ.1,260 కోట్ల బడ్జెట్ కేటాయించింది. ఉక్కు ఉద్యోగుల్లో 1,497 మంది ఎగ్జిక్యూటివ్‌లు, 1,003 మంది నాన్ ఎగ్జిక్యూటివ్‌లకు వీఆర్‌ఎస్‌కు ఇవ్వడానికి అంచనాలు తయారుచేసింది. ఎగ్జిక్యూటివ్‌లకు రూ.918.92 కోట్లు, నాన్ ఎగ్జిక్యూటివ్‌లకు రూ.340.19 కోట్లు అవసరం అవుతాయని లెక్కగట్టి మొత్తం రూ.1,260 కోట్లు బడ్జెట్ ఇస్తున్నట్టు తెలిపింది. ఉద్యోగ వర్గాల సమాచారం ప్రకారం ఈ ఏడాది చివరికి వీఆర్‌ఎస్‌ను అమలు చేసి, 2,500 మందిని తగ్గించనున్నారు.

భారీగా పదవీ విరమణలు

విశాఖ ఉక్కు కర్మాగారంలో ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 ఏళ్లు. ఏ ఏటికి ఆ ఏడు పదవీ విరమణ చేసే వారి సంఖ్య పెరుగుతోంది. 2011 సంవత్సరంలో 147 మంది పదవీ విరమణ చేయగా, 2021కి వచ్చేసరికి వారి సంఖ్య 732కి చేరింది. 2022లో 960 మంది, 2023లో 1,005 మంది రిటైరయ్యారు. 2024లో మొత్తం 1,248 పదవీ విరమణ చేయనున్నారు. సాధారణంగా కర్మాగారాన్ని పూర్తిస్థాయిలో నడిపించే ఉద్దేశం ఉంటే రిటైరవుతున్న వారి పోస్టులు భర్తీ చేస్తూ అవసరాలకు తగ్గట్టుగా కొత్తవారిని నియమించుకోవాలి. కానీ నాలుగేళ్లుగా నియామకాలు నిలిపివేశారు. ఇప్పుడు వీఆర్‌ఎస్ ఇస్తున్నారు. అంటే ఉద్యోగుల సంఖ్య తగ్గించాలనేది వారి వ్యూహంగా అర్థమవుతోంది

ఇదేం 'ప్లానింగ్'!

» గెడ్డలపై రిటైనింగ్ వాల్ నిర్మాణంలో జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారుల ద్వంద్వవైఖరి

» ఆక్రమణల పేరుతో పీతలవానిపాలెం గెడ్డపై రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల నిలిపివేత

» మంగాపురం గెడ్డ వద్ద మాత్రం అనుమతి » అధికారుల తీరుపై స్థానికుల విస్మయం



ఆక్రమణల పేరుతో అధికారులు పనులు నిలిపి వేయించిన పీతలవానిపాలెం గెడ్డ

మద్దిలపాలెం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 22వ వార్డులో జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ సిబ్బంది సొంత చట్టాన్ని అమలు చేసుకుంటున్నారు. ఇంటికో న్యాయమన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ఇదేదో గృహ నిర్మాణాల్లో ఒక్కొక్కరి పట్ల ఒక్కో విధానాన్ని అవలంబిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక 22వ వార్డు పీతలవానిపాలెం గెడ్డకు ఆనుకుని వందల ఇళ్లు ఉన్నాయి. ఈ ఇళ్లకు నష్టం వాటిల్లకుండా గెడ్డలో రిటైనింగ్ వాల్ నిర్మించాలని ఎప్పటి నుంచో ప్రతిపాదన ఉంది. ఎట్టకేలకు 22వ వార్డులోని పిఠాపురం కాలనీ, మంగాపురం కాలనీ గెడ్డలపై రిటైనింగ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. పీతలవానిపాలెం గెడ్డలో రూ. 32 లక్షలతో టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభించారు. గెడ్డలో ఇనుపరాడ్డులు అమర్చి కాంక్రీట్ మిక్సర్ వేయడానికి సిద్ధమయ్యారు. అయితే ఈ గెడ్డపై ఆక్రమణలు ఉన్నాయని రిటైనింగ్ వాల్ పనులు ఆపాలని టౌన్‌ప్లానింగ్ సిబ్బంది అడ్డుకున్నారు. గెడ్డకు ఆనుకుని వందల నిర్మాణాలు ఉండగా, పదిమందికి మాత్రమే ఆక్రమణలు చేశారంటూ నోటీసు లిచ్చారు. అంతటితో ఆగకుండా గెడ్డలో అమర్చిన ఇనుప రాడ్డులను తొలగించి రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయకూడదని హెచ్చరించారు.

మంగాపురం గెడ్డలో వాల్ నిర్మాణాలు

పీతలవానిపాలెం గెడ్డపై ప్రహరీ గోడలు తప్పితే ఇంటి నిర్మాణాలు లేవు. కానీ, మంగాపురం కాలనీ గెడ్డపై ఏకంగా ఇళ్లే నిర్మించారు. ఇక్కడ గెడ్డకు ఆనుకున్న ఉన్న నిర్మాణాలు జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులకు కనిపించకపోవడం గమనార్హం. గెడ్డలో పునాదుల కోసం మట్టి తవ్వితే కూలిపోయే స్థితిలో నిర్మాణాలున్నాయి. ఇళ్లకు నష్టం వాటిల్లకుండా గెడ్డలో పునాదులు తీసి రిటైనింగ్ వాల్ పనులు చేస్తున్నారు. పీతలవానిపాలెం గెడ్డలో రిటైనింగ్ వాల్ పనులు ఆపిన అధికారులు మంగాపురంకాలనీలో ఏవిధంగా నిర్మాణాలకు అనుమతి ఇచ్చారంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వార్డు అభివృద్ధికి కృషి చేయాలే కాని అడ్డుకోవడమేంటి అంటూ మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వాస్తవాలు తెలుసుకోవాలని, నిబంధనల మేరకు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.



ఆక్రమణలు ఉన్నప్పటికీ వాల్ నిర్మాణానికి అనుమతి ఇచ్చిన మంగాపురం గెడ్డ

☛ సంక్షిప్తంగా..

సెంట్రల్ జైలు డిప్యూటీ సూపరింటెండెంట్‌గా జవహర్‌బాబు

ఆరిలోవ, అక్టోబరు 24: (ఆంధ్రజ్యోతి) : విశాఖ కేంద్ర కారాగారంలో డెప్యూటీ సూపరింటెండెంట్‌గా కె.జవహర్‌లాల్ విధుల్లో చేరారు.ఈయన కడప సెంట్రల్ జైలులో విధులు నిర్వహించి ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకూ ఇక్కడ విధులు నిర్వహించిన డెప్యూటీ సూపరింటెండెంట్ కమలాకర్‌ను కడపకు బదిలీపై వెళ్లారు. కాగా, జవహర్‌బాబు 1995లో కృష్ణా జిల్లా అవనిగడ్డలో డెప్యూటీ జైలర్‌గా చేరారు. అనంతరం కడపలో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా పని చేసిన బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను జైలు సూపరింటెండెంట్ ఎస్. కిశోర్‌కుమార్, సిబ్బంది అభినందించారు.

ఖైదీలకు ఉపాధి కోర్సుల్లో శిక్షణ

» సెంట్రల్ జైలు సూపరింటెండెంట్

ఆరిలోవ, అక్టోబరు 24 : కేంద్ర కారగారంలో వివిధ కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు ఉపాధి అవకాశాలు గల కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నట్లు జైలుసూపరింటెండెంట్ ఎస్.కిశోర్‌కుమార్ తెలిపారు. నేషనల్ స్కిల్‌డెవలప్‌మెంట్,హెచ్‌పీసీహెల్ సౌజన్యంతో మూడు రకాలకోర్సుల్లో మూడు నెలల పాటు తర్ఫీదు అందించనున్నట్లు చెప్పారు.పంబ్లింగ్, వెల్డింగ్, టైలరింగ్‌లో శిక్షణ ఉంటుందని, కోర్సు పూర్తి చేసిన తర్వాత ధ్రువపత్రాలు అందిస్తామన్నారు. ఖైదీలు తమ శిక్ష పూర్తి అయిన తర్వాత సమాజంలో బతికేందుకు ఈ వృత్తి విద్యా కోర్సులు దోహదపడతాయని కిశోర్‌కుమార్ అన్నారు. జైలులో ప్రస్తుతం గంజాయి కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న వారు సుమారు 1200 మంది, రిమాండ్ ఖైదీలు, సాధారణ శిక్ష పడిన ఖైదీలు సుమారు 700 మంది ఉన్నారని తెలిపారు.

సినిమా గైడ్

● **వీనమ్ :** మెలోడీ, శరత్, శ్రీరామ, శ్రీవెంకటేశ్వర, కిన్నెర, ఊర్వశి (కంచరపాలెం), శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), మోహిని కాంప్లెక్స్ (గాజువాక), లలిత (శ్రీహరిపురం), నటరాజ్-1 (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), గణేష్ (తగరపువలస)

● **పొట్టేల్ :** వెంకటేశ్వర, సంగం, శ్రీనరసింహ (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)

● **ఎంతపనిచేసావ్ చంటి :** వెంకటేశ్వర, నరసింహ (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక)

● **లగ్గం :** విశేష్ (గాజువాక), తాతా (తగరపువలస)

● **దేవర :** జగదాంబ, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), కన్య కాంప్లెక్స్ (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), రాములమ్మ (తగరపువలస)

● **వేట్టయాన్ :** సంగం, గోకుల్, శ్రీకన్య కాంప్లెక్స్ (గాజువాక)

● **విశ్వం :** శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని కాంప్లెక్స్ (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)

● **జనక అయితే గనక :** శారద, కామేశ్వరి, హెవెన్ (గాజువాక), అరుణ (పెదగంట్యాడ)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 53, టమాటా 47, వంకాయలు (తెలుపు) 42, వంకాయలు (నలుపు) 60, బెండకాయలు 44, పచ్చిమిర్చి 50, కాకరకాయలు 44, బీరకాయలు 30, ఆనపకాయ 28, కాలీఫ్లవర్ 44, క్యాబేజీ 28, క్యారేట్ 58 దొండకాయలు 34, బంగాళదుంపలు 30, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 70, అల్లం (పాతది) 68, బరబటి 48, ముల్లంగి 28, నిమ్మకాయలు (కిలో) 80, గోరుచిక్కుడు 36, దోస కాయలు 38, వె ల్లుల్లి (పెద్దవి) 290, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 140, పొటల్స్ 56, కీరదోస 28, కాప్సికమ్ 76, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 40, చిలగడదుంపలు 28, కంద 62, దేముడు చిక్కుడు 74, కొండఉసిరి 85, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 35, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడి కాయ 30, కర్రపెండలం 30, మామిడి అల్లం 74, బొప్పాయి 35, జామకాయలు (కిలో) 45.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	540
విజయనగరం	544
శ్రీకాకుళం	544

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	107
ఫారం ధర	127
విత్ స్కిన్	224
స్కిన్‌లెస్	234

మహిళా అభ్యుదయానికి కందుకూరి కృషి అమోఘం

» ఎంపీ శ్రీభరత్



విద్యార్థులకు బహుమతి ప్రదానం చేస్తున్న ఎంపీ శ్రీభరత్

మద్దిలపాలెం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మహిళల్లో చైతన్యం రగిల్చి సమాజాభివృద్ధిలో వారు భాగస్వామ్యం కావాలని తపించిన మహనీయుడు కందుకూరి వీరేశలింగం పంతులు అని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో గురువారం విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ నిర్వహించిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కందుకూరిపై అవగాహన కల్పించడానికి అకాడమీ నిర్వహకులు విద్యార్థులకు వ్యాచరచన పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ నిర్వహకులు రాంబాబు, ఎంఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో చురుగ్గా పాల్గొనండి

» పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పిలుపు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెలగపూడి, పాల్గొన్న నేతలు, కార్యకర్తలు

ఎంవీపీ కాలనీ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 26 నుంచి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవుతున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని తూర్పు నియోజకవర్గం శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబు కోరారు. ఎంవీపీ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయం ఆవరణలో గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు చాలా సులభతరమైన ప్రక్రియ అని, ఉన్న చోటు నుంచే మొబైల్ ద్వారా వాట్సాప్, టెలిగ్రామ్ లేదా వెబ్‌సైట్ నుంచి ఆన్‌లైన్లో కొత్త సభ్యత్వాన్ని స్వీకరించవచ్చని తెలిపారు. పాత సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవడం, జీవితకాల సభ్యత్వాన్ని పొందడంతో పాటు మీతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులను పార్టీలో చేర్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నేతలు, కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు. పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్న వారికి రూ.5 లక్షల ప్రమాద బీమా ఉంటుందని తెలిపారు. గతంలో ఇది రూ.2 లక్షలు మాత్రమే ఉండేదన్నారు. సభ్యత్వం ఉన్న కుటుంబాల్లోని విద్యార్థుల చదువుకు తెలుగుదేశం పార్టీ ఆర్థిక సహాయం అందిస్తుందని, అలాగే ఉపాధి లేని వారికి పార్టీ సాధికారత విభాగం ద్వారా నైపుణ్య శిక్షణ ఇవ్వడంతో పాటు ఉద్యోగ అవకాశం కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలులోకి రానుందని, ఈ పథకంపై ప్రజల్లో ప్రచారం చేయాలని నాయకులకు సూచించారు. సమావేశంలో తూర్పు నియోజకవర్గం పరిధిలోని వివిధ వార్డుల నుంచి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సదస్సు ప్రారంభిస్తున్న కన్జర్వేటర్ దివాన్ మైదిన్

జూ కన్జర్వేటర్ బయాలజిస్టుల వర్క్‌షాప్

ఆరిలోవ, అక్టోబరు 24 : కేంద్ర కారాగారారంలో గురువారం జూ అథారిటీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి జూ కన్జర్వేటర్ బయాలజిస్టుల వర్కుషాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ కన్జర్వేటర్ దివాన్ మైదిన్ మాట్లాడుతూ బయాలజిస్టులకు వృత్తిపరమైన నైపుణ్యాలు పెంపొందంచేందుకు ఇలాంటి వర్కుషాప్‌లు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ జూ అథారిటీ (సీజడ్‌ఏ) ఢిల్లీ సహకారంతో ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు ఈ వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూ ఇన్‌చార్జ్ క్యూరేటర్ మంగమ్మ, డాక్టర్ దేవేంద్రకుమార్, డాక్టర్ అసిత్‌దాస్, ప్రిన్సిపాల్ సైంటిస్ట్, పరిరక్షణ భాగస్వామి మూర్తి కంఠిమహంతి తదితరులు పాల్గొన్నారు.

నివాస ప్రాంతంలో మద్యం షాపు వద్దు

» ఎమ్మెల్యేకు పందిమెట్ట వాసుల వినతి



ఎమ్మెల్యే వెలగపూడిని కలిసిన పందిమెట్ట వాసులు

రామ్‌నగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : నివాస ప్రాంతాల్లో మద్యం షాపు ఏర్పాటు చేయవద్దని పందిమెట్టకు చెందిన పలువురు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబును కోరారు. జీవీఎంసీ 28వ వార్డులోని పందిమెట్ట జంక్షన్‌లో ఒక మద్యం షాపు ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో జనసేన సీనియర్ నాయకుడు నెక్కళ్ళ త్రినాథ్ ఆధ్వర్యంలో కొందరు స్థానికులు గురువారం ఎమ్మెల్యేను కలిసి ఈ ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటు చేయవద్దంటూ కోరారు. ఇప్పటికే ఉన్న బార్ అండ్ రెస్టారెంట్ కారణంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని, ఇప్పుడు మద్యం దుకాణం ఏర్పాటైతే మరిన్ని ఇబ్బందులు ఎదురవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ నివాస ప్రాంతాలు అధికంగా ఉండడంతో మద్యం షాపు ఏర్పాటు తగదన్నారు. దీనిపై ఎమ్మెల్యే వెలగపూడి స్పందిస్తూ జిల్లా కలెక్టర్‌తో చర్చించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

పెదజాలరిపేటలో అన్న సమారాధన



అన్నసమారాధనలో వడ్డిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణబాబు

పెదవాల్తేరు, అక్టోబరు 24 : జీవీఎంసీ 19వ వార్డులోని పెద్ద జాలరిపేటలోని జలసాగర్ ఆటోస్టాండ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం అన్నసమారాధన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు. పెద్ద ఎత్తున భక్తులు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో స్టాండ్ యూనియన్ ప్రతినిధులు, సభ్యులు, టీడీపీ నేతలు తెడ్డు రాజు, పైడిరాజు, పోలారావు, రవి తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యంతోనే ఉపాధి అవకాశాలు

» ఏయూ రిజిస్ట్రార్ ధనుంజయరావు



ధ్రువపత్రాలను అందజేస్తున్న రిజిస్ట్రార్

వెంకోజీపాలెం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : నైపుణ్యం అందించే కోర్సులతో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఏయూ రిజిస్ట్రార్ ఈఎన్ ధనుంజయరావు అన్నారు. ఏయూలో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంటు సెంటర్ నిర్వహించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఈ కోర్సు పూర్తి చేసిన మెరుగైన ఉపాధి అవకాశాలను పొందే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. భవిష్యత్తులో ఈ కేంద్రంతో సంయుక్తంగా మరిన్ని కోర్సులో నిర్వహించడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ఓఎస్డీ ఏఎస్ శెట్టి మాట్లాడుతూ ఈ కోర్సులు నిర్వహణకు ఏయూ అందించిన సహకారాన్ని తాము మరువలేమన్నారు. భవిష్యత్తులో ఏయూతో సంయుక్తంగా మరిన్ని కోర్సులను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆచార్యులు పాల్గొన్నారు.

ఐరాస చొరవతో 3వ ప్రపంచ యుద్ధ నియంత్రణ

నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వీసీ బాలమోహన్‌దాస్



మాట్లాడుతున్న ప్రొఫెసర్ బాలమోహన్‌దాస్

సిరిపురం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఐక్యరాజ్యసమితి (యూఎన్‌వో) సభ్యత్వం కలిగిన దేశాల చొరవ వల్ల 3వ ప్రపంచ యుద్ధం రాకుండా నివారించగలుగుతున్నామని నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య వి.బాలమోహన్‌దాస్ పేర్కొన్నారు. గురువారం సిరిపురంలోని నారాయణ కళాశాలలో ఇస్కాఫ్ ఆధ్వర్యంలో ఐక్యరాజ్యసమితి ఆవిర్భావ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాటాడుతూ ఐక్యరాజ్యసమితి 1945, అక్టోబరు 24న ఏర్పాటు చేయగా అప్పటికీ 51 దేశాలు చేరాయన్నారు. ప్రస్తుతం 193 దేశాలు సభ్యత్వం కలిగి ఉన్నాయన్నారు. యూఎన్‌వోలో అనేక విభాగాలుగా పని చేస్తున్నాయన్నారు. ఐక్యరాజ్యసమితి చేస్తున్న పనులు మనం అందరం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఇస్కాఫ్ జనరల్ సెక్రటరీ దేవరకొండ మార్కెండేయులు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి నిర్ణయాలతో మేలు జరుగుతున్నప్పటికీ ఇంకా చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశానికి శివానీ, డి.ఎక్షిత అధ్యక్షులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఎం.నరేష్‌కుమార్, శరత్‌కుమార్, సుకుమారన్ జోషి, శ్యామలరావు, రాంప్రభు, సత్యాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జిల్లాలో పశుగణన

ఆరిలోవ, అక్టోబరు 24, (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా నాలుగు నెలల పాటు నిర్వహించే పశుగణనను జిల్లాలో శుక్రవారం నుంచి ప్రారంభించనున్నట్టు పశుసంవర్థక శాఖ జేడీ డాక్టర్ రామకృష్ణ తెలిపారు. 2025 ఫిబ్రవరి 26 వరకు జరిగే సర్వేలో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సమాచారం సేకరించి, ప్రభుత్వం రూపొందించిన యాప్‌లో వివరాలు పొందుపరుస్తారన్నారు. ఇప్పటికే 130 మందు ఎన్యూమరేటర్లు, 20 మంది సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చామన్నారు. పాడి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ల, పందులతో పాటు వీధికుక్కల సమాచారాన్ని కూడా సేకరిస్తారన్నారు. జిల్లాలోని 6,02,190 నివాసాల్లో సమాచార సేకరణకు ప్రజలంతా సహకరించాలని కోరారు.

యూఎన్‌వో పనితీరుపై అవగాహన సదస్సు

ఎంవీపీ కాలనీ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఐక్య రాజ్య సమితి (యూఎన్‌వో) ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఎంవీపీ కాలనీలోని ఎస్‌వీవీపీ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్, బీవీ ఫౌండేషన్ ఫర్ పీస్ అండ్ హర్మోనీ సంస్థలు సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించాయి. తొలుత సర్వమత ప్రార్థన నిర్వహించారు. ఐఏఆర్ఎఫ్ ఛైర్మన్ నరవ ప్రకాశరావు, కళాశాల ప్రిన్సిపాల్ కె.జగదీశ్వరరావు, గాంధీ సెంటర్ జాయింట్ సెక్రటరీ కేవీఎస్ మూర్తి, డాక్టర్ బాబ్జి అబ్దుల్ మునీర్ ముషాద్ తదితరులు ప్రసంగించారు. 79 ఏళ్ల ఐక్యరాజ్య సమితిలో కాలానుగుణంగా మరిన్ని సంస్కరణలు తేవాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు వక్తలు వివరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

రేపు నీటి సరఫరా ఉండని ప్రాంతాలు

వెంకోజీపాలెం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 2వ జోన్‌లో 8, 9, 10, 11, 12 వార్డుల పరిధిలోని, 3వ జోన్‌లో 20, 22 వార్డుల పరిధిలోని 26వ తేదీన పలు ప్రాంతాలలో తాగునీటికి సరఫరాకు అంతరాయం కలుగుతుందని జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు టీఎల్ సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జీవీఎంసీ కొమ్మాది పంపుహౌస్‌లోని పంపు సెట్లు మరమ్మతులకు గురైనందున తాగునీటికి అంతరాయం కలుగుతుందన్నారు. రెండవ జోన్‌లో గల 8వ వార్డు సాగర్ నగర్, గుడ్లవాని పాలెం, ఎండాడ, వివేకానంద నగర్, రాజీవ్ నగర్, రుషికొండ, పెద్ద రుషికొండ, 9, 10వ వార్డుకు సంబంధించిన మొత్తం అన్ని ప్రాంతాలు, 11వ వార్డులో గాంధీనగర్, బాలాజీనగర్, అన్నానగర్ 12వ వార్డు చినగదిలి, పెదగదిలి, సూర్యతేజనగర్, సాలిపేట తదితర ప్రాంతాలు, అలాగే మూడవ జోన్‌లో గల ఎంవీపీ సెక్టార్స్ 1 నుంచి 7, 9 నుంచి 11 వార్డుల్లో మొత్తము అన్ని ప్రాంతాలు, 20వ వార్డు పోలమాంబ గుడి లైన్, ప్రశాంతినగర్, వర్మగారి రోడ్డు, 22వ వార్డు మంగాపురం కాలనీ సగం, మంగాపురం కాలనీ డౌన్, కాగితాల వీధి సగం, కాగితాల వీధి డౌన్ తదితర ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం కలుగుతుందన్నారు. అయితే ప్రజలకు అత్యవసరమైన ప్రదేశాలలో తాగునీటికి అసౌకర్యం కలగకుండా నీటి ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయబడుతుందన్నారు. ఆయా ప్రాంతల ప్రజలు సహకరించవలసిందిగా సుధాకర్ కోరారు.

పర్యావరణహిత దీపావళి జరుపుకుందాం



ప్లకార్డులతో విద్యార్థుల ప్రదర్శన

ఎంవీపీ కాలనీ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ హితంగా దీపావళి నిర్వహించుకుందామంటూ విద్యార్థులు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఎంవీపీ కాలనీలోని ఏఎస్ రాజా జూనియర్ కళాశాలలో గురువారం గ్రీన్ క్లైమేట్ టీం, సిఫా సంస్థలు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటర్ విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమంలో కాలుష్య రహితంగా ఈసారి దీపావళిని నిర్వహించుకుందామని, దీని కోసం ప్రతి విద్యార్థిని తమ పరిధిలో పది మందికి అవగాహన చైతన్యం కలిగించేలా ప్రయత్నించాలని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.కాసు మాట్లాడుతూ ఎకో వైజాగ్ కోసం అందరూ కృషి చేద్దామని పేర్కొన్నారు. గ్రీన్ క్లైమెట్ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం, సిఫా సంస్థ ప్రతినిధులు హేమ, నర్సింగ్, భాస్కర్, కళాశాల అధ్యాపకులు స్వాతి, కృష్ణవేణి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారిణి సుశీల, ఆంధ్రా యూనివర్సిటీ సోషల్ వర్క్ విద్యార్థినిలు ఉషారాణి, తేజస్విని, ఆడమ్, చైత్య సరస్వతి, వాలంటీర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ అడిగి ద్విచక్ర వాహనాలతో ఉడాయిస్తున్న ఇద్దరి అరెస్టు

గాజువాక, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): లిఫ్ట్ అడిగి కొంత దూరం ప్రయాణించాక వాహనదారులను బెదిరించి వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను గాజువాక క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించి గురువారం వారు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గాజువాక ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి గతనెల 29న ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్లారు. గాజువాక వద్ద ఇద్దరు వ్యక్తులు ఆ వాహనానికి అడ్డంగా నిల్చొని డ్రాప్ చేయాలని అడగ్గా ఆయన నిరాకరించారు. దీంతో ఆ ఇద్దరు వ్యక్తులు వాహనదారున్ని బెదిరించి వెనక కూర్చున్నారు. కొంత దూరం వెళ్లాక వారు వాహనదారుని మెడను గట్టిగా పట్టుకుని జింక్ గేటు లోపలకు పోవాలని బెదిరించారు. ఆయన ఆ విధంగా ముందుకు వెళ్లి వాహనాన్ని ఆపారు. ఆ సమయంలో ఆ ఇద్దరి అగంతకులను బలవంతంగా తోసివేసి ద్విచక్ర వాహనంపై ఇంటికి చేరుకున్నారు. జరిగిన విషయాన్ని క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు దర్యాప్తు చేసి మల్కాపురం ప్రాంతానికి చెందిన ననేటి మహేష్‌నాథ్ (19), కందిపల్లి భానుప్రకాష్ (24)లను గురువారం అరెస్టు చేసినట్టు క్రైమ్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. నిందితులు పాల్పడిన నేరాలపై విచారణ సాగిస్తున్నామని ఆయనన్నారు.

మహిళలను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్టు



సూర్యనారాయణ, కోదండరావు

గాజువాక, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఒంటరిగా నడిచి వెళ్తున్న మహిళలను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను గాజువాక క్రైమ్ పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ నెల 10న దువ్వాడ స్టేషన్ పరిధిలోని అగనంపూడి వద్ద ఫార్మాసిటీలో విధులు నిర్వహిస్తున్న ఓ మహిళా రాత్రి తొమ్మిది గంటల సమయంలో బస్సు దిగి ఇంటికి వెళ్తుండగా గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమె హ్యాండ్ బ్యాగును లాక్కొని ఉడాయించారు. బ్యాగులో ఐడీ కార్డు, విలువైన వస్తువులు ఉండడంతో ఆమె దువ్వాడ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుల ఆచూకీ తెలుసుకుని గురువారం ఉదయం వడ్లపూడి బస్టాప్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న గంగవరం ప్రాంతానికి చెందిన గెదేల సూర్యనారాయణ (22), పరవాడ సమీపంలోని ముత్యాలమ్మపాలేనికి చెందిన కొవిరి కోదండరావు (26)లను నిందితులుగా గుర్తించి అరెస్టు చేసినట్టట సౌత్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు.

అంతర్ కళాశాలల మహిళా కబడ్డీ విజేత 'ఎస్వీఎస్'



ట్రోఫీ గెల్చుకున్న ఎస్వీఎస్ కాలేజీ జట్టు

విశాఖపట్నం (స్పోర్ట్సు), అక్టోబరు 24 ఆంధ్రజ్యోతి : ఏయూ స్పోర్ట్సు బోర్డు నిర్వహించిన అంతర్ కళాశాలల మహిళల కబడ్డీ టోర్నీలో ఎస్వీఎస్ డిగ్రీ కాలేజి చీపురుపల్లి చాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ప్రభుత్వ డిగ్రీ కాలేజి చీపురుపల్లి రన్నరప్‌గా నిలవగా వీజీడీసీ మహిళా కళాశాల మూడో స్థానాన్ని దక్కించుకున్నది. ఏయూ జిమ్నాజియం ఇండోర్ స్పోర్ట్సు హాలులో గురువారం జరిగిన టోర్నీ ముగింపు కార్యక్రమానికి ఏయూ ప్లాటినం జూబ్లీ డీన్ ధనరాజ్, ఏయూ స్పోర్ట్సు బోర్డు కార్యదర్శి, ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్సు సైన్సెస్ డైరెక్టర్ ఎన్.విజయ్‌మోహన్ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు ట్రోఫీలు, ధ్రువపత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఐపీఈ స్పోర్ట్సు ఆఫీసర్ డాక్టర్ జి.వెంకటేశ్వర్లు, కబడ్డీ కోచ్ కృష్ణారెడ్డి, సురేష్, దయాకర్, ఫిజికల్ డైరక్టర్లు రామకృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

సాయి ధ్యాన మందిరంలో ఉచిత వైద్య శిబిరం

అక్కయ్యపాలెం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ 42వ వార్డు రైల్వే ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న షిర్డీ సాయి ధ్యానమందిరంలో గురువారం టైయో ల్యాబ్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య సిబ్బంది భక్తులకు షుగర్, కిడ్నీ, బీపీ, రక్త పరీక్షలు నిర్వహించారు. అలాగే వివిధ రకాల వ్యాధులు రావడానికి గల కారణాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు, మార్కెటింగ్ చీఫ్ రమేష్, సీఆర్ఎం ప్రసన్న, ఎగ్జిక్యూటివ్‌మార్కెటింగ్ యశ్వంత్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

27న వైద్య శిబిరం

మురళీనగర్, అక్టోబర్ 24 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ 50వ వార్డులోని మురళీనగర్ వాకర్స్‌క్లబ్ అధ్వర్యంలో ఈ నెల 27న ఉచిత వైద్య సేవల శిబిరం నిర్వహించనున్నట్టు వాకర్స్‌క్లబ్ అధ్యక్షులు పల్లా చంద్రమౌళి తెలిపారు. అపోలో వైద్యుల పర్యవేక్షణలో జరిగే శిబిరంలో అన్ని వయస్సుల వారు వైద్య పరీక్షలు చేయించుకోవచ్చొన్నారు.

రైతుబజార్ వద్ద పార్కింగ్ పరేషాన్

» అస్తవ్యస్త పార్కింగ్‌తో అవస్థలు

» ఏళ్లు గడిచినా పరిష్కారానికి నోచుకోని వైనం

సీతమ్మధార, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని అతి పెద్ద రైతుబజార్‌లో ఒక్కటైన సీతమ్మధార రైతుబజార్ ఒక్కటి. ఈ బజార్‌కు రోజూ కొన్ని వందల మంది వచ్చి కూరగాయలు కొనుగోలు చేస్తుంటారు. అయితే ఈ బజార్‌కు పార్కింగ్ పెద్ద సమస్యగా మారింది. బజార్ బయట గోడకు అనుకొని చిరు వ్యాపారులు తోపుడు బండ్లు పెట్టి వ్యాపారం సాగిస్తుంటారు. దీంతో రోడ్డులో కొంత భాగం వారికి పోతుంది.



బజార్ పక్కన నిలిపి ఉన్న వాహనాలు

బజార్‌కు వచ్చిన వారు తమకు నచ్చిన విధంగా ఎవరికి తోచిన విధంగా వారు తమ ద్విచక్ర వాహనాలను ఆ దుకాణాలకు ఎదురుగా నిలుపుతుంటారు. దీంతో సీతమ్మధార ప్రధాన రహదారి నుంచి వచ్చే పెద్ద వాహనాలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విధంగా వాహనాలు వచ్చినప్పుడు పాదచారులు నడిచి వెళ్లేందుకు కూడా వీలు లేకుండా పోతోంది. రైతుబజార్‌కు వెనుక ఉన్న రోడ్డులో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. బజార్ వెనుక ఉన్న ఆక్సీజన్ టవర్స్‌కు వచ్చిన వారు రైతుబజార్ పక్క రోడ్డులో వాహనాలను ఉదయం పార్కింగ్ చేసి రాత్రి వరకు నిలుపుతున్నారు. దీంతో అటుగా కూడా బజార్‌కు వచ్చిన వారు వాహనాలు పార్కింగ్ చేయడానికి వీలు లేకుండా పోతోంది. ఆ వాహనాలు పార్కింగ్ కూడా రైతుబజార్‌కు వచ్చిన వారి వాహనాల ఖాతాలోనే పోతుండటం, రైతుబజార్‌కు వచ్చిన వారే ఆ రోడ్డులో వాహనాలు పార్కింగ్ చేస్తున్నారని భావిస్తుంటారు. ఆ బహుళ అంతస్తులో ఉదయం నుంచి పనిచేయడానికి వచ్చిన వారి సంఖ్య కూడా ఎక్కువే. ఆ అంతస్తు ఉన్న వారి వాహనాలు మాత్రమే లోపల పార్కింగ్ చేయడానికి వీలుంటుంది. బయట వారి వాహనాలు బజార్ పక్క రోడ్డులో పార్కింగ్ చేస్తుంటారు. ఈ ప్రాంతంలో పార్కింగ్ సమస్య మరింత జఠిలమైంది. జీవీఎంసీ అధికారులు పార్కింగ్ నిమిత్తం ఆంధ్రాబ్యాంక్ ఎదుట పెద్ద రోడ్డును నిర్మించారు. అయితే ఆ రోడ్డులో కొన్ని వాహనాలు పార్కింగ్ చేస్తున్నప్పటికీ, అధిక శాతంగా బజార్‌కు వచ్చిన వారు తమకు నచ్చిన విధంగా బజార్ బయటే వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. కొద్ది రోజులు ట్రాఫిక్ పోలీసులు వచ్చి వాహనాలు పార్కింగ్ చేయకుండా చూసినప్పటికీ తర్వాత అంతా షరామామూలే అయింది.



సీతమ్మధార రైతుబజార్ బయట పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాలు

ఈ రైతు బజార్ ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇక్కడ పార్కింగ్ సమస్య ఉంది. అయితే ఏళ్లు గడుస్తున్న కొద్దీ ఈ సమస్య పరిష్కారానికి నోచుకోక పోగా, మరింత క్లిష్టంగా మారింది. ఈ సమస్యపై అధికారులు, ప్రజా ప్రతినిధులు ఏనాడూ సీరియస్‌గా స్పందించిన దాఖలాలు లేవని, అందుకే ఎప్పటికీ ఇక్కడ పార్కింగ్ సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని పలువురు మండిపడుతున్నారు. కూటమి ప్రభుత్వ హయాంలోనైనా పరిష్కారానికి నోచుకోవాలని కోరుతున్నారు.

రెస్క్యూ ఆపరేషన్‌పై రైల్వే సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్

విశాఖపట్నం, అక్టోబరు 24, ఆంధ్రజ్యోతి : విపత్తులు, బాంబు పేలుడు, అగ్ని ప్రమాదాలు వంటి ఘటనలలో పౌరుల రక్షణకు సివిల్ డిఫెన్స్ వలంటీర్లు చేపట్టే రెస్క్యూ ఆపరేషన్స్, రిలీఫ్ ఎక్సర్‌సైజ్‌లకు సంబంధించి రైల్వే సివిల్ డిఫెన్స్ వలంటీర్లు గురువారం మాక్ డ్రిల్ నిర్వహించారు. వాల్తేరు డివిజన్ ప్రధాన కార్యాలయం సమీపంలోని జోనల్ సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో ఈస్ట్‌కోస్ట్ రైల్వే, సౌత్ సెంట్రల్ రైల్వే సివిల్ డిఫెన్స్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన మాక్ డ్రిల్ ఆకట్టుకున్నది. విపత్తులు, అగ్ని ప్రమాదాలు, బాంబు పేలుడు సంఘటనలలో చిక్కుకున్నవారినిరక్షించే విధానంతోపాటు వారికి అందించే ప్రథమ చికిత్స వంటి అంశాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా డీఆర్ఎం సౌరభ్‌ప్రసాద్ మాట్లాడుతూ ప్రమాద, విపత్తుల సమయంలో రైల్వే సివిల్ డిఫెన్స్ వలంటీర్లు అందించే సేవలు వెలకట్టలేమని పేర్కొన్నారు. అనేక సందర్భాలలో రైల్వే సివిల్ డిఫెన్స్ వలంటీర్లు సమర్థవంతమైన కీలకపాత్ర పోషించారని కొనియాడారు. ఈస్ట్‌కోస్ట్ రైల్వే, సౌత్ సెంట్రల్ రైల్వే సివిల్ డిఫెన్స్ వలంటీర్లు సంయుక్తంగా మాక్ డ్రిల్ నిర్వహించడం అభినందనీయమన్నారు. వాల్తేరు డివిజన్ సీనియర్ డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్ సిద్ధార్థ్ ప్రధాన్ మార్గ దర్శకత్వంతో దక్షిణ మధ్య రైల్వే సివిల్ డిఫెన్స్ ఇన్‌స్పెక్టర్ సుధీర్‌బాబు పర్యవేక్షణలో జరిగిన మాక్ డ్రిల్‌లో సివిల్ డిఫెన్స్ ఇన్‌స్పెక్టర్ చుట్ ప్రసాద్, కౌన్సలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న వలంటీర్లు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అక్కయ్యపాలెం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : నిర్వహణ పనులు చేపడుతున్నందున శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఈపీడీసీఎల్ ఈఈ బి.సింహాచలం నాయుడు తెలిపారు. కస్తూరినగర్- 1, 2, మధుసూదన్‌నగర్, దుర్గా కైలాస్‌నగర్, సత్యసాయినగర్, కైలాసపురం ఏరియా, నరసింహనగర్, రైతుబజారు ఏరియా, బిజినెస్ సెంటర్, విద్యుత్‌నగర్, బీఎస్ లే అవుట్, ఎన్జీవోస్ కాలనీ సచివాలయం ఏరియాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ఆటో బోల్తా : పలువురికి గాయాలు

సీతంపేట, అక్టోబరు 24 : (ఆంధ్రజ్యోతి) : నాలుగో పట్టణ పోలీసు స్టేషన్ పరిధి పోర్టు ఆస్పత్రి రోడ్డులో గురువారం ఉదయం ఆటో బోల్తా పడడంతో అందులో ఉన్న పలువురు గాయపడ్డారు. వివరాలిలా ఉన్నాయి. కైలాసపురం నుంచి పోర్టు ఆస్పత్రి డౌన్ రోడ్డులో వేగంగా వెళుతున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో అందులో ఉన్న పలువురు స్కూల్ విద్యార్థులు, కళాశాలకు వెళ్తున్న విద్యార్థులు, మరో ఇద్దరు మహిళ ప్రయాణికులకు గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి నాలుగో పట్టణ ట్రాఫిక్ పోలీసులు చేరుకొని క్షతగాత్రులను పోర్టు ఆస్పత్రికి చికిత్స చేయించారు. ఆటో డ్రైవర్ గేదెల మాధవ్‌ను అదుపులోకి తీసుకున్నారు.



ప్రమాదానికి గురైన ఆటో

మానవ హక్కులపై అవగాహన సదస్సు

కంచరపాలెం, అక్టోబరు 24 : మానవ హక్కులపై ఊర్వశి జంక్షన్ స్టీల్‌సిటీ స్కూల్ ఆవరణంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ వివేకానంద మానవ హక్కుల సంస్థ ఆధ్వర్యంలో స్థానికులకు హక్కులపై వివరించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు, జాతీయ ఛైర్మన్ శ్రీసంఘం లోకేశ్ పాల్గొని హక్కులు, అధికారాలను వివరించారు. ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నిర్లక్ష్యం, అవినీతి అక్రమాలపై ప్రశ్నించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సంస్థ ఏపీ స్టేట్ జనరల్ సెక్రటరీగా త్రినాథరావును ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఏపీ స్టేట్ కో-ఆర్డినేటర్ చెంగల పి.రాజు, ఆదినారాయణ, బడిగంటి కుమార్, ఇందిరానగర్-3 గ్రామ అధ్యక్షుడు సత్యాడ అప్పారావు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

దళిత క్రిస్టియన్లను ఎస్సీ జాబితాలో చేర్చాలి



అతిథులను సన్మానిస్తున్న నిర్వాహకులు

సీతంపేట, అక్టోబరు 24: (అక్టోబరు) : దళిత క్రిష్టియన్లను ఎస్సీ జాబితాలో చేర్చాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి ఐ.శ్యామల్ ఆనంద్‌కుమార్, విశ్రాంత ఐపీఎస్ అధికారి డాక్టర్ కూచుపూడి బాబూరావు డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని గురుద్వార్ సమీపంలో గల క్రీస్తు చర్చ్ ఆల్ ఇండియా క్రిస్టియన్స్ మైనారిటీ ఫ్రంట్ ఆధ్వర్యంలో క్రిస్టియన్ సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత క్రిష్టియన్స్ ఎస్సీ హోదా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఏపీలో పర్యటించనున్న బాలకృష్ణన్ కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అతిథులుగా వచ్చిన వారిని నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియన్ క్రిస్టియన్స్ మైనారిటీ ఫ్రంట్ బ్రదర్ ఎం.సుధాకర్, ఫ్రంట్ సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బోనాలు అమ్మవారి పండుగ



దీపాలను, అమ్మవారి ప్రతిమలతో మహిళలు

సీతమ్మధార, అక్టోబరు 24: (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ విశాఖ 24వ వార్డు నక్కవానిపాలెంలో క్రేజీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి పండుగ ఉత్సవాల్లో భాగంగా గురువారం బోనాలు అమ్మవారి ఊరేగింపు, దీపాల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. నక్కవానిపాలెం గ్రామం రామాలయం వద్ద నుంచి మహిళలంతా దీపాలు వెలిగించి తలపై పెట్టుకొని, కొంత మంది మహిళ భక్తులు బోనాలు అమ్మవారి ప్రతిమలను తలపై పెట్టుకొని పలు వీధుల్లో ఊరేగింపుగా వెళ్లారు. కార్యక్రమంలో యూత్ ప్రతినిధులు ధర్మల గురుమూర్తి రెడ్డి, అశోక్‌కుమార్, శ్రావణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ధీనిష్ రెడ్డి, నర్సింగ్ రెడ్డి, వేణురెడ్డి, గౌతమ్ పాల్గొన్నారు.

ఈపీడీసీఎల్‌కు జాతీయ అవార్డు



అవార్డు అందుకుంటున్న సీఎండీ పృథ్వీతేజ్

విశాఖపట్నం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి):ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్)కు జాతీయ అవార్డు లభించింది. ఇంధన రంగంలో విశేష సేవలు అందించిన సంస్థలను ఢిల్లీలో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఈ నెల 22, 23 తేదీల్లో '12వ ఇన్నోవేషన్ ఇంపాక్ట్ అవార్డ్స్'తో సత్కరించింది. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు, నిరంతర విద్యుత్ అందించడంతో పాటు నూతన ఆవిష్కరణలతో ముందుకు వెళుతున్న ఈపీడీసీఎల్‌కు 'ఇన్నోవేషన్ విత్ ఇంపాక్ట్-లార్జ్ డిస్కమ్' అవార్డును ప్రదానం చేసింది. సీఎండీ పృథ్వీతేజ్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ ఉద్యోగులు పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేయడం వల్లనే ఈ అవార్డు లభించిందన్నారు.

నేటి నుంచి యువజనోత్సవాలు

జ్ఞానాపురం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : సెయింట్ జోషఫ్ మహిళా కళాశాలలో శుక్ర, శనివారం యుజనోత్సవాలు నిర్వహించను న్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ షైజీ తెలిపారు. గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినుల ఆర్థిక సహాయార్థం గత ఎనిమిదేళ్లుగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.

రోడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని డోలీలతో నిరసన

మహారాణిపేట, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీలో రహదారులు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ పీవీటీజీ తెగకు చెందిన గిరిజనులు గురువారం విశాఖ జిల్లా పరిషత్ సమావేశ మందిరం వద్ద ఆందోళన చేపట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన గిరిజనులు డోలీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మూలపేట పంచాయతీ, అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం పిత్రగడ్డ, నీలబండ, పెదబూరును కలుపుతూ ఆర్ల నుంచి జాజులబండ గ్రామానికి 2023-24లో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి రూ.కోటి నిధులు మంజూరయ్యాయని, అయితే మూడు కల్వర్టులు మాత్రమే నిర్మించి, రూ.26 లక్షలు ఖర్చు చేసినట్టు బిల్లులు చేసుకున్నారని వారు ఆరోపించారు. అదేవిధంగా అనంతగిరి మండలం జీనబాడు, పినకోట, పెదకోట మీదుగా రహదారి, బల్లగురువు నుంచి రాచికిలం తదితర పది గ్రామాలను కలిపే రహదారులకు మంజూరైన నిధులను పనులు చేపట్టకుండానే డ్రా చేశారని విమర్శించారు. ఈ నేపథ్యంలో తమ ప్రాంతాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయిందన్నారు. దీంతో పాటు గ్రామాలకు విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో చీకట్లో మగ్గుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం రూ.కోట్లు మంజూరుచేస్తున్నా ప్రయోజనం కనిపించడం లేదన్నారు. కొంతమంది కాంట్రాక్టర్లు పనులు చేయకుండానే బిల్లులు చేసుకుంటున్న వైనంపై అల్లూరి జిల్లా కలెక్టర్ దృష్టిసారించాలని కోరారు. కాగా జిల్లా పరిషత్ సమావేశానికి హాజరైన హోం మంత్రి వంగలపూడి అనిత గిరిజనుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



డోలీలతో నిరసన తెలుపుతున్న గిరిజనులు

ఖాకీల కలెక్షన్

... 5వ పేజీ తరువాయి

కోర్టుకు అందజేస్తే కోర్టు ఒకరోజు వారిని పిలిచి జరిమానా/జైలు శిక్ష విధిస్తుంది. డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మరుసటిరోజు వాహనాన్ని తెచ్చుకోవడం, పోలీసులు అడిగిన డాక్యుమెంట్లు అందజేయడంతో పాటు కోర్టుకు హాజరవ్వడం చేయాల్సి ఉంటుంది కాబట్టి, కేసు లేకుండా చూడాలని పోలీసులను వేడుకోవడం సాధారణంగా జరుగుతుంది. కొంతమంది పోలీసులు ప్రధానంగా ట్రాఫిక్ పోలీసులు దీనిని తమకు అవకాశంగా మార్చుకుంటున్నారు. వాహనాన్ని ఆపి బ్రీత్ అనలైజర్‌లోకి గాలి ఊదాలని ఆదేశించినప్పుడే మద్యం సేవించి వాహనం నడుపుతున్న వ్యక్తి తనను వదిలేయాలని ప్రాధేయపడడం మొదలుపెడతాడు. దీంతో డబ్బుకు కక్కుర్తిపడే కొందరు పోలీసులు కేసు నమోదైతే చాలా ఇబ్బందులు పడాల్సి ఉంటుందని మరింత ఆందోళనకు గురిచేస్తారు. ఎంతోకొంత ఇచ్చుకుంటానని బాధితుడే స్వచ్ఛందంగా ప్రతిపాదిస్తాడు. దీనికోసమే ఎదురుచూసే సిబ్బంది రూ.ఐదు వేల నుంచి రూ.పది వేలు వరకూ డిమాండ్ చేస్తున్నారు. జేబులో డబ్బులుంటే బాధితుడు ఎంతో కొంత ఇచ్చి అక్కడి నుంచి బయటపడుతున్నాడు. కొందరు తమ వద్ద నగదు లేదని, ఫోన్‌పే చేస్తామని చెబితే...ట్రాఫిక్ పోలీసులు ముందుగానే తమకు అనుకూలంగా నియమించుకునే వ్యక్తులు, ఆటోడ్రైవర్ల నంబర్లకు ఫోన్‌పే చేయించుకుంటున్నారు. తర్వాత వారి నుంచి తమ నంబర్లకు ఫోన్ పే ద్వారా డబ్బులు బదిలీ చేయించుకుంటున్నారు. మరికొందరైతే ఏకంగా తమకుటుంబసభ్యుల నంబర్లకు ఫోన్‌పే చేయించుకుంటున్నారు.

ఇద్దరు ఎస్‌ఐలు, ఇద్దరు హోం గార్డులపై సీపీ వేటు

మహారాణిపేట ట్రాఫిక్ ఎస్‌ఐ ఎం.ప్రసాద్ ఈనెల 17న బీచ్‌రోడ్డులో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. అతడ్ని కేసు నుంచి తప్పించేందుకు హోంగార్డు వెంకటత్రినాథ్ సహకారంతో ఒక ఆటోడ్రైవర్‌కు రూ.ఆరు వేలు ఫోన్‌పే చేయించుకున్నారు. తర్వాత ఆటోడ్రైవర్ నుంచి తమ ఫోన్‌పే నంబర్‌కు డబ్బులు బదిలీ చేయించుకున్నారు. తర్వాత బాధితుడిని విడిచిపెట్టడంలో జాప్యం చేయడంతో అతను నేరుగా సీపీకి ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. అలాగే టూటౌన్ ట్రాఫిక్ ఎస్‌ఐ షేక్ నజరుద్దీన్, హోంగార్డు శివగణేష్‌తో కలిసి డాబాగార్డెన్స్ ప్రాంతంలో డ్రంకన్ డ్రవ్ తనిఖీలు నిర్వహిస్తూ వాహనచోదకుడు నుంచి వసూళ్లకు పాల్పడ్డారు. దీనిపై సీపీ శంఖబ్రతబాగ్చికి ఫిర్యాదు అందడంతో రెండు ఘటనలపైనా విచారణకు ఆదేశించారు. విచారణలో డబ్బులు వసూలు చేయడం వాస్తవమేనని తేలడంతో ఇద్దరు ఎస్‌ఐలతోపాటు హోంగార్డులను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ తరహా దందా నగరంలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోనూ జరుగుతోందనే ఆరోపణలు ఉన్నాయి.

చడీచప్పుడు లేదు

... 5వ పేజీ తరువాయి

నలుగురు రాజీనామా చేయడంతో ఐదుగురు మాత్రమే మిగిలారు. అక్కడ పనుల కోసం వచ్చినవారు ఒక్కరు కూడా లేకపోవడం విశేషం.

● శివాజీపాలెం 151 నంబర్ సచివాలయానికి 10.50 గంటలకు వెళ్లేసరికి అడ్మిన్ సెక్రటరీతోపాటు ఎమినిటీస్ అండ్ శానిటేషన్ సెక్రటరీ మాత్రమే అందుబాటులో ఉన్నారు. మిగిలినవారంతా వివిధ పనుల మీద ఫీల్డ్‌కు వెళ్లారని అక్కడి సిబ్బంది సమాధానం ఇచ్చారు. ఆ సమయంలో కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ కోసం వచ్చిన ఇద్దరు మాత్రమే సచివాలయంలో ఉన్నారు.

● బాలాజీనగర్ 147 నంబర్ సచివాలయానికి ఉదయం 11 గంటలకు వెళ్లేసరికి నలుగురు సిబ్బంది తమ విధుల్లో నిమగ్నమై ఉన్నారు. అయితే ఆ సమయంలో పనుల కోసం సచివాలయానికి వచ్చినవారు ఒక్కరు కూడా కనిపించకపోవడం ఆశ్చర్యం కలిగించింది.

● శివాజీపాలెం 150 సచివాలయానికి ఉదయం 11.10 గంటలకు వెళ్లేసరికి ముగ్గురు సిబ్బంది సచివాలయంలో ఉన్నారు. పనుల కోసం సచివాలయానికి వచ్చినవారు అక్కడ కూడా ఒక్కరూ లేకపోవడం విశేషం.

సచివాలయాల్లో చేరిన వారిలో కొందరు వివిధ కారణాలతో ఉద్యోగాలను విడిచిపెట్టేయడంతో ఖాళీలు పెరిగిపోయాయి. జీవీఎంసీ పరిధిలో ప్రస్తుతం 815 వార్డు సచివాలయ కార్యదర్శులు పోస్టులు ఖాళీగా ఉండడంతో పక్క సచివాలయాల్లోని సిబ్బందికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించినట్టు అధికారులు చెబుతున్నారు.

విశాఖ డెయిరీకి ఆర్‌డీఓ నోటీసులు

విశాఖపట్నం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): విశాఖ డెయిరీకి భీమునిపట్నం ఆర్‌డీఓ గురువారం నోటీసులు జారీచేశారు. చినగదిలి గ్రామంలో సర్వే నంబర్లు 13, 21, 26లలో 7.02 ఎకరాల ప్రభుత్వ భూమి చాలాకాలంగా డెయిరీ ఆధీనంలో ఉంది. అక్కడ పశువులకు అవసరమైన గడ్డిని పెంచుతున్నామని డెయిరీ ప్రతినిధులు చెబుతున్నారు. అయితే అదంతా అవాస్తవమని, ప్రభుత్వ భూమిని దుర్వినియోగం చేస్తున్నారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఇటీవల 'స్పందన'లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆ భూమికి సంబంధించిన ఒరిజనల్ డాక్యుమెంట్లతో వ్యక్తిగతంగా ఆర్‌డీఓ కార్యాలయంలో హాజరు కావాలని డెయిరీ యాజమాన్యానికి నోటీసులు ఇచ్చారు. అదేవిధంగా ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, పశు సంవర్థక శాఖ జాయింట్ డైరెక్టర్, విశాఖ రూరల్ తహసీల్దార్ కూడా హాజరు కావాలన్నారు.

మహారాణిపేట, వన్ టౌన్ సీఐలకు బదిలీ

మహారాణిపేట, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మహారాణిపేట సీఐగా బి. భాస్కరరావు, వన్‌టౌన్ సీఐగా జి. దేముడుబాబు నియామితులయ్యారు. ఈమేరకు సీపీ శంఖబ్రత బాగ్చీ ఉత్తర్వులు జారీ చేశారు. వన్‌టౌన్ సీఐగా ఉన్న భాస్కరరావును మహారాణిపేట స్టేషన్‌కు, అల్లూరి జిల్లాకు చెందిన దేముడుబాబును వన్ టౌన్ సీఐగా బదిలీ చేశారు. ఇప్పటివరకు మహారాణిపేట సీఐగా ఉన్న పి.శ్రీనివాసరావును ఇంటిలిజెన్స్ విభాగానికి బదిలీ చేసినట్టు తెలిసింది.

ఉక్కుకు సానుకూల పరిణామాలు

... 5వ పేజీ తరువాయి

ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేసే విషయం లోక్‌సభలో మాట్లాడాలని విశాఖ ఎంపీ శ్రీభరత్, అరకు ఎంపీ తనూజలకు కొయ్యూరు జడ్పీటీసీ సభ్యుడు నూకరాజు విజ్ఞప్తి చేశారు. చైర్‌పర్సన్ సుభద్ర మాట్లాడుతూ ఏజెన్సీలో కాఫీ, మిరియాలు తోటల పెంపకాన్ని ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయాలన్నారు. వ్యవసాయానికి ఉపాధి హామీ అనుసంధానం గురించి లోక్‌సభలో ప్రస్తావిస్తానని శ్రీభరత్ హామీ ఇచ్చారు. అరకు ఎంపీ తనూజరాణి మాట్లాడుతూ స్థానిక సమస్యలు పార్లమెంటులో ప్రస్తావిస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో ఆహార నాణ్యత, మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు పెంచాలన్నారు. భీమిలి జడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పుడు మాట్లాడుతూ ఇటీవల పద్మనాభం మండలం మద్దిలో ప్రైవేటు పాఠశాల బస్సు రెండు పర్యాయాలు ప్రమాదానికి గురైందని చెప్పగా, డీఈవో చంద్రకళ జోక్యం చేసుకుని పాఠశాల యాజమాన్యానికి షోకాజ్ ఇచ్చామన్నారు. ఈ సమయంలో విశాఖ కలెక్టర్ హరేంధిరప్రసాద్ మాట్లాడుతూ ఏటా జూన్, జూలై నెలల్లో విద్యా సంస్థల బస్సులు తనిఖీ ఉంటుందని, అయినా మరోసారి రవాణా శాఖకు ఆదేశాలు ఇస్తామన్నారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు మాట్లాడుతూ, మార్కెట్ కమిటీల ద్వారా వచ్చే ఆదాయాన్ని రైతుల అవసరాలకు వెచ్చించాల ని అన్నారు. సభ్యులు సమావేశాలకు వచ్చే ముందు స్థానిక సమస్యలపై అవగాహన పెంచుకోవాలని, అప్పుడు సమస్యలకు పరిష్కారం దొరుతుందన్నారు. తొలిసారి సమావేశానికి వచ్చిన హోం మంత్రి అనితను చైర్‌పర్సన్ సుభద్ర సత్కరించారు. ఎంపీలు శ్రీభరత్, తనూజరాణిలను సీఈవో నారాయణమూర్తి, డిప్యూటీ సీఈవో రాజ్‌కుమార్ సన్మానించారు. సమావేశానికి ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, అనకాపల్లి, విశాఖ, అల్లూరి జిల్లాల కలెక్టర్లు విజయకృష్ణన్, హరేంధిరప్రసాద్, దినేశ్‌కుమార్, పలు శాఖల అధికారులు హాజరయ్యారు.

వీఆర్‌ఎస్‌కే మొగ్గు!

... 5వ పేజీ తరువాయి

రూ.1,260 కోట్ల బడ్జెట్ కేటాయించింది. ఉక్కు ఉద్యోగుల్లో 1,497 మంది ఎగ్జిక్యూటివ్‌లు, 1,003 మంది నాన్ ఎగ్జిక్యూటివ్‌లకు వీఆర్‌ఎస్‌కు ఇవ్వడానికి అంచనాలు తయారుచేసింది. ఎగ్జిక్యూటివ్‌లకు రూ.918.92 కోట్లు, నాన్ ఎగ్జిక్యూటివ్‌లకు రూ.340.19 కోట్లు అవసరం అవుతాయని లెక్కగట్టి మొత్తం రూ.1,260 కోట్లు బడ్జెట్ ఇస్తున్నట్టు తెలిపింది. ఉద్యోగ వర్గాల సమాచారం ప్రకారం ఈ ఏడాది చివరికి వీఆర్‌ఎస్‌ను అమలు చేసి, 2,500 మందిని తగ్గించనున్నారు.

భారీగా పదవీ విరమణలు

విశాఖ ఉక్కు కర్మాగారంలో ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 ఏళ్లు. ఏ ఏటికి ఆ ఏడు పదవీ విరమణ చేసే వారి సంఖ్య పెరుగుతోంది. 2011 సంవత్సరంలో 147 మంది పదవీ విరమణ చేయగా, 2021కి వచ్చేసరికి వారి సంఖ్య 732కి చేరింది. 2022లో 960 మంది, 2023లో 1,005 మంది రిటైరయ్యారు. 2024లో మొత్తం 1,248 పదవీ విరమణ చేయనున్నారు. సాధారణంగా కర్మాగారాన్ని పూర్తిస్థాయిలో నడిపించే ఉద్దేశం ఉంటే రిటైరవుతున్న వారి పోస్టులు భర్తీ చేస్తూ అవసరాలకు తగ్గట్టుగా కొత్తవారిని నియమించుకోవాలి. కానీ నాలుగేళ్లుగా నియామకాలు నిలిపివేశారు. ఇప్పుడు వీఆర్‌ఎస్ ఇస్తున్నారు. అంటే ఉద్యోగుల సంఖ్య తగ్గించాలనేది వ్యూహంగా అర్థమవుతోంది

డీఈవోగా ప్రేమ్‌కుమార్

... 5వ పేజీ తరువాయి

సర్వీస్ ప్రారంభించి తరువాత 2016లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. విశాఖలో ఏడీగా పనిచేసిన తరువాత ఎలమంచిలి డిప్యూటీ డీఈవోగా వెళ్లారు. జిల్లాల విభజన సమయంలో పార్వతీపురం మన్యం డీఈవోగా బదిలీపై వెళ్లిన ప్రేమ్‌కుమార్ ఈ ఏడాది ఫిబ్రవరిలో విజయనగరం డీఈవోగా వచ్చారు. విశాఖ డీఈవోగా పోస్టింగ్ పొందిన ప్రేమకుమార్ గురువారం 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రమాణాలు పెంచుతామన్నారు. వచ్చే ఏడాది జరగనున్న పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తామని, ఇప్పటికే విద్యా శాఖ రూపొందించిన ప్రణాళికను అమలుపరిచేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఇదేం 'ప్లానింగ్'!

- గెడ్డలపై రిటైనింగ్ వాల్ నిర్మాణంలో జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారుల ద్వంద్వవైఖరి
- ఆక్రమణల పేరుతో పీతలవానిపాలెం గెడ్డపై రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల నిలిపివేత
- మంగాపురం గెడ్డ వద్ద మాత్రం అనుమతి
- అధికారుల తీరుపై స్థానికుల విస్మయం


ఆక్రమణల పేరుతో అధికారులు పనులు నిలిపి వేయించిన పీతలవానిపాలెం గెడ్డ

మద్దిలపాలెం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 22వ వార్డులో జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ సిబ్బంది సొంత చట్టాన్ని అమలు చేసుకుంటున్నారు. ఇంటికో న్యాయమన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ఇదేదో గృహ నిర్మాణాల్లో ఒక్కొక్కరి పట్ల ఒక్కో విధానాన్ని అవలంభిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక 22వ వార్డు పీతలవానిపాలెం గెడ్డకు ఆనుకుని వందల ఇళ్లు ఉన్నాయి. ఈ ఇళ్లకు నష్టం వాటిల్లకుండా గెడ్డలో రిటైనింగ్ వాల్ నిర్మించాలని ఎప్పటి నుంచో ప్రతిపాదన ఉంది. ఎట్టకేలకు 22వ వార్డులోని పిఠాపురం కాలనీ, మంగాపురం కాలనీ గెడ్డలపై రిటైనింగ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. పీతలవానిపాలెం గెడ్డలో రూ. 32 లక్షలతో టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభించారు. గెడ్డలో ఇనుపరాడ్డులు అమర్చి కాంక్రీట్ మిక్సర్ వేయడానికి సిద్ధమయ్యారు. అయితే ఈ గెడ్డపై ఆక్రమణలు ఉన్నాయని రిటైనింగ్ వాల్ పనులు ఆపాలని టౌన్‌ప్లానింగ్ సిబ్బంది అడ్డుకున్నారు. గెడ్డకు ఆనుకుని వందల నిర్మాణాలు ఉండగా, పదిమందికి మాత్రమే ఆక్రమణలు చేశారంటూ నోటీసులిచ్చారు. అంతటితో ఆగకుండా గెడ్డలో అమర్చిన ఇనుప రాడ్డులను తొలగించి రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయకూడదని హెచ్చరించారు.

మంగాపురం గెడ్డలో వాల్ నిర్మాణాలు

పీతలవానిపాలెం గెడ్డపై ప్రహరీ గోడలు తప్పితే ఇంటి నిర్మాణాలు లేవు. కానీ, మంగాపురం కాలనీ గెడ్డపై ఏకంగా ఇళ్లే నిర్మించారు. ఇక్కడ గెడ్డకు ఆనుకున్న ఉన్న నిర్మాణాలు జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులకు కనిపించకపోవడం గమనార్హం. గెడ్డలో పునాదుల కోసం మట్టి తవ్వితే కూలిపోయే స్థితిలో నిర్మాణాలున్నాయి. ఇళ్లకు నష్టం వాటిల్లకుండా గెడ్డలో పునాదులు తీసి రిటైనింగ్ వాల్ పనులు చేస్తున్నారు. పీతలవానిపాలెం గెడ్డలో రిటైనింగ్ వాల్ పనులు ఆపిన అధికారులు మంగాపురంకాలనీలో ఏవిధంగా నిర్మాణాలకు అనుమతి ఇచ్చారంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వార్డు అభివృద్ధికి కృషి చేయాలే కాని అడ్డుకోవడమేంటి అంటూ మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వాస్తవాలు తెలుసుకోవాలని, నిబంధనల మేరకు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.


ఆక్రమణలు ఉన్నప్పటికీ వాల్ నిర్మాణానికి అనుమతి ఇచ్చిన మంగాపురం గెడ్డ

☛ సంక్షిప్తంగా..

సెంట్రల్ జైలు డిప్యూటీ సూపరింటెండెంట్‌గా జవహర్‌బాబు

ఆరిలోవ, అక్టోబరు 24: (ఆంధ్రజ్యోతి) : విశాఖ కేంద్ర కారాగారంలో డెప్యూటీ సూపరింటెండెంట్‌గా కె.జవహర్‌లాల్ విధుల్లో చేరారు.ఈయన కడప సెంట్రల్ జైలులో విధులు నిర్వహించి ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకూ ఇక్కడ విధులు నిర్వహించిన డెప్యూటీ సూపరింటెండెంట్ కమలాకర్‌ను కడపకు బదిలీపై వెళ్లారు. కాగా, జవహర్‌బాబు 1995లో కృష్ణా జిల్లా అవనిగడ్డలో డెప్యూటీ జైలర్‌గా చేరారు. అనంతరం కడపలో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా పని చేసిన బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను జైలు సూపరింటెండెంట్ ఎస్.కిశోర్‌కుమార్, సిబ్బంది అభినందించారు.

ఖైదీలకు ఉపాధి కోర్సుల్లో శిక్షణ

- సెంట్రల్ జైలు సూపరింటెండెంట్

ఆరిలోవ, అక్టోబరు 24 : కేంద్ర కారాగారంలో వివిధ కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు ఉపాధి అవకాశాలు గల కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నట్టు జైలుసూపరింటెండెంట్ ఎస్.కిశోర్‌కుమార్ తెలిపారు. నేషనల్ స్కిల్‌డెవలప్‌మెంట్,హెచ్‌పీసీహెల్ సౌజన్యంతో మూడు రకాలకోర్సుల్లో మూడు నెలల పాటు తర్ఫీదు అందించనున్నట్టు చెప్పారు.పంబ్లింగ్, వెల్డింగ్, టైలరింగ్‌లో శిక్షణ ఉంటుందని, కోర్సు పూర్తి చేసిన తర్వాత ధ్రువపత్రాలు అందిస్తామన్నారు. ఖైదీలు తమ శిక్ష పూర్తి అయిన తర్వాత సమాజంలో బతికేందుకు ఈ వృత్తి విద్యా కోర్సులు దోహదపడతాయని కిశోర్‌కుమార్ అన్నారు. జైలులో ప్రస్తుతం గంజాయి కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న వారు సుమారు 1200 మంది, రిమాండ్ ఖైదీలు, సాధారణ శిక్ష పడిన ఖైదీలు సుమారు 700 మంది ఉన్నారని తెలిపారు.

మహిళా అభ్యుదయానికి కందుకూరి కృషి అమోఘం

- ఎంపీ శ్రీభరత్


విద్యార్థులకు బహుమతి ప్రదానం చేస్తున్న ఎంపీ శ్రీభరత్

మద్దిలపాలెం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మహిళల్లో చైతన్యం రగిల్చి సమాజాభివృద్ధిలో వారు భాగస్వామ్యం కావాలని తపించిన మహనీయుడు కందుకూరి వీరేశలింగం పంతులు అని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో గురువారం విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ నిర్వహించిన విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కందుకూరిపై అవగాహన కల్పించడానికి అకాడమీ నిర్వహకులు విద్యార్థులకు వ్యాచరచన పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ నిర్వహకులు రాంబాబు, ఎంఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో చురుగ్గా పాల్గొనండి

- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పిలుపు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెలగపూడి, పాల్గొన్న నేతలు, కార్యకర్తలు

ఎంవీపీ కాలనీ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 26 నుంచి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవుతున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని తూర్పు నియోజకవర్గం శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబు కోరారు. ఎంవీపీ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయం ఆవరణలో గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు చాలా సులభతరమైన ప్రక్రియ అని, ఉన్న చోటు నుంచే మొబైల్ ద్వారా వాట్సాప్, టెలిగ్రామ్ లేదా వెబ్‌సైట్ నుంచి ఆన్‌లైన్లో కొత్త సభ్యత్వాన్ని స్వీకరించవచ్చని తెలిపారు. పాత సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవడం, జీవితకాల సభ్యత్వాన్ని పొందడంతో పాటు మీతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులను పార్టీలో చేర్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నేతలు, కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు. పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్న వారికి రూ.5 లక్షల ప్రమాద బీమా ఉంటుందని తెలిపారు. గతంలో ఇది రూ.2 లక్షలు మాత్రమే ఉండేదన్నారు. సభ్యత్వం ఉన్న కుటుంబాల్లోని విద్యార్థుల చదువుకు తెలుగుదేశం పార్టీ ఆర్థిక సహాయం అందిస్తుందని, అలాగే ఉపాధి లేని వారికి పార్టీ సాధికారత విభాగం ద్వారా నైపుణ్య శిక్షణ ఇవ్వడంతో పాటు ఉద్యోగ అవకాశం కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలులోకి రానుందని, ఈ పథకంపై ప్రజల్లో ప్రచారం చేయాలని నాయకులకు సూచించారు. సమావేశంలో తూర్పు నియోజకవర్గం పరిధిలోని వివిధ వార్డుల నుంచి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సదస్సు ప్రారంభిస్తున్న కన్జర్వేటర్ దివాన్ మైధిన్

జూ కన్జర్వేటర్ బయాలజిస్టుల వర్క్‌షాప్

ఆరిలోవ, అక్టోబరు 24 : కేంద్ర కారాగారారంలో గురువారం జూ అథారిటీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి జూ కన్జర్వేటర్ బయాలజిస్టుల వర్కుషాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ కన్జర్వేటర్ దివాన్ మైధిన్ మాట్లాడుతూ బయాలజిస్టులకు వృత్తిపరమైన నైపుణ్యాలు పెంపొందించేందుకు ఇలాంటి వర్కుషాప్‌లు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ జూ అథారిటీ (సీజడ్ఏ) ఢిల్లీ సహకారంతో ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు ఈ వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూ ఇన్‌చార్జ్ క్యూరేటర్ మంగమ్మ, డాక్టర్ దేవేంద్రకుమార్, డాక్టర్ అసిత్‌దాస్, ప్రిన్సిపాల్ సైంటిస్ట్, పరిరక్షణ భాగస్వామి మూర్తి కంఠిమహంతి తదితరులు పాల్గొన్నారు.

నివాస ప్రాంతంలో మద్యం షాపు వద్దు

- ఎమ్మెల్యేకు పందిమెట్ట వాసుల వినతి


ఎమ్మెల్యే వెలగపూడిని కలిసిన పందిమెట్ట వాసులు

రామ్‌నగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : నివాస ప్రాంతాల్లో మద్యం షాపు ఏర్పాటు చేయవద్దని పందిమెట్టకు చెందిన పలువురు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబును కోరారు. జీవీఎంసీ 28వ వార్డులోని పందిమెట్ట జంక్షన్‌లో ఒక మద్యం షాపు ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో జనసేన సీనియర్ నాయకుడు నెక్కళ్ళ త్రినాథ్ ఆధ్వర్యంలో కొందరు స్థానికులు గురువారం ఎమ్మెల్యేను కలిసి ఈ ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటు చేయవద్దంటూ కోరారు. ఇప్పటికే ఉన్న బార్ అండ్ రెస్టారెంట్ కారణంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని, ఇప్పుడు మద్యం దుకాణం ఏర్పాటైతే మరిన్ని ఇబ్బందులు ఎదురవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ నివాస ప్రాంతాలు అధికంగా ఉండడంతో మద్యం షాపు ఏర్పాటు తగదన్నారు. దీనిపై ఎమ్మెల్యే వెలగపూడి స్పందిస్తూ జిల్లా కలెక్టర్‌తో చర్చించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

పెదజాలరిపేటలో అన్న సమారాధన


అన్నసమారాధనలో వడ్డిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణబాబు

పెదవాల్తేరు, అక్టోబరు 24 : జీవీఎంసీ 19వ వార్డులోని పెద్ద జాలరిపేటలోని జలసాగర్ ఆటోస్టాండ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం అన్నసమారాధన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు. పెద్ద ఎత్తున భక్తులు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో స్టాండ్ యూనియన్ ప్రతినిధులు, సభ్యులు, టీడీపీ నేతలు తెడ్డు రాజు, పైడిరాజు, పోలారావు, రవి తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

● **వీనమ్ :** మెలోడి, శరత్, శ్రీరామ, శ్రీవెంకటేశ్వర, కిన్నెర, ఊర్వశి (కంచరపాలెం), శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), మోహిని కాంప్లెక్స్ (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), నటరాజ్-1 (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), గణేష్ (తగరపువలస)

● **పొట్టేల్ :** వెంకటేశ్వర, సంగం, శ్రీనరసింహ (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)

● **ఎంతపనిచేసావ్ చంటి :** వెంకటేశ్వర, నరసింహ (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక)

● **లగ్గం :** విశేష్ (గాజువాక), తాతా (తగరపువలస)

● **దేవర :** జగదాంబ, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), కన్య కాంప్లెక్స్ (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), రాములమ్మ (తగరపువలస)

● **వేట్టయాన్ :** సంగం, గోకుల్, శ్రీకన్య కాంప్లెక్స్ (గాజువాక)

● **విశ్వం :** శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని కాంప్లెక్స్ (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)

● **జనక అయితే గనక :** శారద, కామేశ్వరి, హెవెన్ (గాజువాక), అరుణ (పెదగంట్యాడ)

నైపుణ్యంతోనే ఉపాధి అవకాశాలు

- ఏయూ రిజిస్ట్రార్ ధనుంజయరావు


ధ్రువపత్రాలను అందజేస్తున్న రిజిస్ట్రార్

వెంకోజీపాలెం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : నైపుణ్యం అందించే కోర్సులతో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఏయూ రిజిస్ట్రార్ ఈఎన్ ధనుంజయరావు అన్నారు. ఏయూలో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంటు సెంటర్ నిర్వహించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఈ కోర్సు పూర్తి చేసిన మెరుగైన ఉపాధి అవకాశాలను పొందే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. భవిష్యత్తులో ఈ కేంద్రంతో సంయుక్తంగా మరిన్ని కోర్సులో నిర్వహించడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ఓఎస్డీ ఏఎస్ శెట్టి మాట్లాడుతూ ఈ కోర్సులు నిర్వహణకు ఏయూ అందించిన సహకారాన్ని తాము మరువలేమన్నారు. భవిష్యత్తులో ఏయూతో సంయుక్తంగా మరిన్ని కోర్సులను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆచార్యులు పాల్గొన్నారు.

ఐరాస చొరవతో 3వ ప్రపంచ యుద్ధ నియంత్రణ

- నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వీసీ బాలమోహన్‌దాస్



మాట్లాడుతున్న ప్రొఫెసర్ బాలమోహన్‌దాస్

సిరిపురం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఐక్యరాజ్యసమితి (యూఎన్‌వో) సభ్యత్వం కలిగిన దేశాల చొరవ వల్ల 3వ ప్రపంచ యుద్ధం రాకుండా నివారించగలుగుతున్నామని నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య వి.బాలమోహన్‌దాస్ పేర్కొన్నారు. గురువారం సిరిపురంలోని నారాయణ కళాశాలలో ఇస్కాఫ్ ఆధ్వర్యంలో ఐక్యరాజ్యసమితి ఆవిర్భావ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాటాడుతూ ఐక్యరాజ్యసమితి 1945, అక్టోబరు 24న ఏర్పాటు చేయగా అప్పటికీ 51 దేశాలు చేరాయన్నారు. ప్రస్తుతం 193 దేశాలు సభ్యత్వం కలిగి ఉన్నాయన్నారు. యూఎన్‌వోలో అనేక విభాగాలుగా పని చేస్తున్నాయన్నారు. ఐక్యరాజ్యసమితి చేస్తున్న పనులు మనం అందరం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఇస్కాఫ్ జనరల్ సెక్రటరీ దేవరకొండ మార్కెండేయులు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి నిర్ణయాలతో మేలు జరుగుతున్నప్పటికీ ఇంకా చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశానికి శివానీ, డి.ఎక్షిత అధ్యక్షులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఎం.నరేష్‌కుమార్, శరత్‌కుమార్, సుకుమారన్ జోషి, శ్యామలరావు, రాంప్రభు, సత్యాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


సర్వమత ప్రార్థనలు చేస్తున్న విద్యార్థులు

యూఎన్‌వో పనితీరుపై అవగాహన సదస్సు

ఎంవీపీ కాలనీ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఐక్యరాజ్య సమితి (యూఎన్‌వో) ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఎంవీపీ కాలనీలోని ఎస్‌వీవీపీ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్, బీవీ ఫౌండేషన్ ఫర్ పీస్ అండ్ హార్మోనీ సంస్థలు సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించాయి. తొలుత సర్వమత ప్రార్థన నిర్వహించిన అనంతరం కేకు కట్ చేశారు. ఐఏఆర్ఎఫ్ ఛైర్మన్ నరవ ప్రకాశరావు, కళాశాల ప్రిన్సిపాల్ కె.జగదీశ్వరరావు, గాంధీ సెంటర్ జాయింట్ సెక్రటరీ కేవీఎస్ మూర్తి, డాక్టర్ బాబ్జి అబ్దుల్ మునీర్ ముషాద్ తదితరులు ప్రసంగించారు. 79 ఏళ్ల ఐక్యరాజ్య సమితిలో కాలానుగుణంగా మరిన్ని సంస్కరణలు తేవాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు వక్తలు వివరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 53, టమాటా 47, వంకాయలు (తెలుపు) 42, వంకాయలు (నలుపు) 60, బెండకాయలు 44, పచ్చిమిర్చి 50, కాకరకాయలు 44, బీరకాయలు 30, ఆనపకాయ 28, కాలీఫ్లవర్ 44, క్యాబేజీ 28, క్యారెట్ 58 దొండకాయలు 34, బంగాళదుంపలు 30, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 70, అల్లం (పాతది) 68, బరబటి 48, ముల్లంగి 28, నిమ్మకాయలు (కిలో) 80, గోరుచిక్కుడు 36, దోస కాయలు 38, వెల్లుల్లి (పెద్దవి) 290, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 140, పొటల్స్ 56, కీరదోస 28, కాప్సికమ్ 76, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 40, చిలగడదుంపలు 28, కంద 62, దేముడు చిక్కుడు 74, కొండఉసిరి 85, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 35, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడి కాయ 30, క్యాప్సికం... కర్రపెండలం 30, మామిడి అల్లం 74, బొప్పాయి 35, జామకాయలు (కిలో) 45.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	540
విజయనగరం	544
శ్రీకాకుళం	544

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	107
ఫారం ధర	127
విత్ స్కిన్	224
స్కిన్‌లెస్	234

రేపు నీటి సరఫరా ఉండని ప్రాంతాలు

వెంకోజీపాలెం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 2వ జోన్‌లో 8, 9, 10, 11, 12 వార్డుల పరిధిలోని, 3వ జోన్‌లో 20, 22 వార్డుల పరిధిలోని 26వ తేదీన పలు ప్రాంతాలలో తాగునీటికి సరఫరాకు అంతరాయం కలుగుతుందని జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు టీఎల్ సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జీవీఎంసీ కొమ్మాది పంపుహౌస్‌లోని పంపు సెట్లు మరమ్మతులకు గురైనందున తాగునీటికి అంతరాయం కలుగుతుందన్నారు. రెండవ జోన్‌లో గల 8వ వార్డు సాగర్ నగర్, గుడ్లవాని పాలెం, ఎండాడ, వివేకానంద నగర్, రాజీవ్ నగర్, రుషికొండ, పెద్ద రుషికొండ, 9, 10వ వార్డుకు సంబంధించిన మొత్తం అన్ని ప్రాంతాలు, 11వ వార్డులో గాంధీనగర్, బాలాజీనగర్, అన్నానగర్ 12వ వార్డు చినగదిలి, పెదగదిలి, సూర్యతేజనగర్, సాలిపేట తదితర ప్రాంతాలు, అలాగే మూడవ జోన్‌లో గల ఎంవీపీ సెక్టార్స్ 1 నుంచి 7, 9 నుంచి 11 వార్డుల్లో మొత్తము అన్ని ప్రాంతాలు, 20వ వార్డు పోలమాంబ గుడి లైన్, ప్రశాంతినగర్, వర్మగారి రోడ్డు, 22వ వార్డు మంగాపురం కాలనీ సగం, మంగాపురం కాలనీ డౌన్, కాగితాల వీధి సగం, కాగితాల వీధి డౌన్ తదితర ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం కలుగుతుందన్నారు. అయితే ప్రజలకు అత్యవసరమైన ప్రదేశాలలో తాగునీటికి అసౌకర్యం కలగకుండా నీటి ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయబడుతుందన్నారు. ఆయా ప్రాంతల ప్రజలు సహకరించవలసిందిగా సుధాకర్ కోరారు.

పర్యావరణహిత దీపావళి జరుపుకుందాం


ప్లకార్డులతో విద్యార్థుల ప్రదర్శన

ఎంవీపీ కాలనీ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ హితంగా దీపావళి నిర్వహించుకుందామంటూ విద్యార్థులు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఎంవీపీ కాలనీలోని ఏఎస్ రాజా జూనియర్ కళాశాలలో గురువారం గ్రీన్ క్లైమేట్ టీం, సిఫా సంస్థలు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటర్ విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమంలో కాలుష్య రహితంగా ఈసారి దీపావళిని నిర్వహించుకుందామని, దీని కోసం ప్రతి విద్యార్థిని తమ పరిధిలో పది మందికి అవగాహన చైతన్యం కలిగించేలా ప్రయత్నించాలని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.కాసు మాట్లాడుతూ ఎకో వైజాగ్ కోసం అందరూ కృషి చేద్దామని పేర్కొన్నారు. గ్రీన్ క్లైమెట్ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం, సిఫా సంస్థ ప్రతినిధులు హేమ, నర్సింగ్, భాస్కర్, కళాశాల అధ్యాపకులు స్వాతి, కృష్ణవేణి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారిణి సుశీల, ఆంధ్రా యూనివర్సిటీ సోషల్ వర్క్ విద్యార్థినిలు ఉషారాణి, తేజస్విని, ఆడమ్, చైత్య సరస్వతి, వాలంటీర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ అడిగి ద్విచక్ర వాహనాలతో ఉడాయిస్తున్న ఇద్దరి అరెస్టు

గాజువాక, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): లిఫ్ట్ అడిగి కొంత దూరం ప్రయాణించాక వాహనదారులను బెదిరించి వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను గాజువాక క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించి గురువారం వారు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గాజువాక ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి గతనెల 29న ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్లారు. గాజువాక వద్ద ఇద్దరు వ్యక్తులు ఆ వాహనానికి అడ్డంగా నిల్చొని డ్రాప్ చేయాలని అడగ్గా ఆయన నిరాకరించారు. దీంతో ఆ ఇద్దరు వ్యక్తులు వాహనదారున్ని బెదిరించి వెనక కూర్చున్నారు. కొంత దూరం వెళ్లాక వారు వాహనదారుని మెడను గట్టిగా పట్టుకుని జింక్ గేటు లోపలకు పోవాలని బెదిరించారు. ఆయన ఆ విధంగా ముందుకు వెళ్లి వాహనాన్ని ఆపారు. ఆ సమయంలో ఆ ఇద్దరి అగంతకులను బలవంతంగా తోసివేసి ద్విచక్ర వాహనంపై ఇంటికి చేరుకున్నారు. జరిగిన విషయాన్ని క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు దర్యాప్తు చేసి మల్కాపురం ప్రాంతానికి చెందిన ననేటి మహేష్‌నాథ్ (19), కందిపల్లి భానుప్రకాష్ (24)లను గురువారం అరెస్టు చేసినట్టు క్రైమ్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. నిందితులు పాల్పడిన నేరాలపై విచారణ సాగిస్తున్నామని ఆయనన్నారు.

మహిళలను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్టు


సూర్యనారాయణ, కోదండరావు

గాజువాక, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఒంటరిగా నడిచి వెళ్తున్న మహిళలను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను గాజువాక క్రైమ్ పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ నెల 10న దువ్వాడ స్టేషన్ పరిధిలోని అగనంపూడి వద్ద ఫార్మాసిటీలో విధులు నిర్వహిస్తున్న ఓ మహిళా రాత్రి తొమ్మిది గంటల సమయంలో బస్సు దిగి ఇంటికి వెళ్తుండగా గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమె హ్యాండ్ బ్యాగును లాక్కొని ఉడాయించారు. బ్యాగులో ఐడీ కార్డు, విలువైన వస్తువులు ఉండడంతో ఆమె దువ్వాడ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుల ఆచూకీ తెలుసుకుని గురువారం ఉదయం వడ్లపూడి బస్టాప్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న గంగవరం ప్రాంతానికి చెందిన గెదేల సూర్యనారాయణ (22), పరవాడ సమీపంలోని ముత్యాలమ్మపాలేనికి చెందిన కొవిరి కోదండరావు (26)లను నిందితులుగా గుర్తించి అరెస్టు చేసినట్టట సౌత్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు.

నేటి నుంచి జిల్లాలో పశుగణన

ఆరిలోవ, అక్టోబరు 24, (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా నాలుగు నెలల పాటు నిర్వహించే పశుగణనను జిల్లాలో శుక్రవారం నుంచి ప్రారంభించనున్నట్టు పశు సంవర్థక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ రామకృష్ణ తెలిపారు. 2025 ఫిబ్రవరి 26 వరకు జరిగే సర్వేలో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సమాచారం సేకరించి, ప్రభుత్వం రూపొందించిన యాప్‌లో వివరాలు పొందుపరుస్తారన్నారు. ఇప్పటికే 130 మందు ఎన్యూమరేటర్లు, 20 మంది సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చామన్నారు. పాడి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు, పందులతో పాటు వీధికుక్కల సమాచారాన్ని కూడా సేకరిస్తారన్నారు. జిల్లాలోని 6,02,190 నివాసాల్లో సమాచార సేకరణకు ప్రజలంతా సహకరించాలని కోరారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి కృషి

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

గాజువాక, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : విశాఖ జర్నలిస్టులు ఎంతోకాలంగా ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాల సమస్యతో పాటు ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు టీడీపీ ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వంకృషి చేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాకలో గురువారం జరిగిన ఏపీడబ్ల్యూజేఎఫ్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేసే జర్నలిస్టులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సంక్షేమం చేకూర్చుతుందన్నారు. జర్నలిస్టులకు సీఎం చంద్రబాబునాయుడు న్యాయం చేస్తారన్నారు.

రైతుబజార్ వద్ద పార్కింగ్ పరేషాన్

» అస్తవ్యస్త పార్కింగ్‌తో అవస్థలు

» ఏళ్లు గడిచినా పరిష్కారానికి నోచుకోని వైనం

సీతమ్మధార, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని అతి పెద్ద రైతుబజార్‌లో ఒక్కటైన సీతమ్మధార రైతుబజార్ ఒక్కటి. ఈ బజార్‌కు రోజూ కొన్ని వందల మంది వచ్చి కూరగాయలు కొనుగోలు చేస్తుంటారు. అయితే ఈ బజార్‌కు పార్కింగ్ పెద్ద సమస్యగా మారింది. బజార్ బయట గోడకు అనుకొని చిరు వ్యాపారులు తోపుడు బండ్లు పెట్టి వ్యాపారం సాగిస్తుంటారు. దీంతో రోడ్డులో కొంత భాగం వారికి పోతుంది.



బజార్ పక్కన నిలిపి ఉన్న వాహనాలు

బజార్‌కు వచ్చిన వారు తమకు నచ్చిన విధంగా ఎవరికి తోచిన విధంగా వారు తమ ద్విచక్ర వాహనాలను ఆ దుకాణాలకు ఎదురుగా నిలుపుతుంటారు. దీంతో సీతమ్మధార ప్రధాన రహదారి నుంచి వచ్చే పెద్ద వాహనాలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విధంగా వాహనాలు వచ్చినప్పుడు పాదచారులు నడిచి వెళ్లేందుకు కూడా వీలు లేకుండా పోతోంది. రైతుబజార్‌కు వెనుక ఉన్న రోడ్డులో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. బజార్ వెనుక ఉన్న ఆక్సీజన్ టవర్స్‌కు వచ్చిన వారు రైతుబజార్ పక్క రోడ్డులో వాహనాలను ఉదయం పార్కింగ్ చేసి రాత్రి వరకు నిలుపుతున్నారు. దీంతో అటుగా కూడా బజార్‌కు వచ్చిన వారు వాహనాలు పార్కింగ్ చేయడానికి వీలు లేకుండా పోతోంది. ఆ వాహనాలు పార్కింగ్ కూడా రైతుబజార్‌కు వచ్చిన వారి వాహనాల ఖాతాలోనే పోతుండటం, రైతుబజార్‌కు వచ్చిన వారే ఆ రోడ్డులో వాహనాలు పార్కింగ్ చేస్తున్నారని భావిస్తుంటారు. ఆ బహుళ అంతస్తులో ఉదయం నుంచి పనిచేయడానికి వచ్చిన వారి సంఖ్య కూడా ఎక్కువే. ఆ అంతస్తు ఉన్న వారి వాహనాలు మాత్రమే లోపల పార్కింగ్ చేయడానికి వీలుంటుంది. బయట వారి వాహనాలు బజార్ పక్క రోడ్డులో పార్కింగ్ చేస్తుంటారు. ఈ ప్రాంతంలో పార్కింగ్ సమస్య మరింత జఠిలమైంది. జీవీఎంసీ అధికారులు పార్కింగ్ నిమిత్తం ఆంధ్రాబ్యాంక్ ఎదుట పెద్ద రోడ్డును నిర్మించారు. అయితే ఆ రోడ్డులో కొన్ని వాహనాలు పార్కింగ్ చేస్తున్నప్పటికీ, అధిక శాతంగా బజార్‌కు వచ్చిన వారు తమకు నచ్చిన విధంగా బజార్ బయటే వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. కొద్ది రోజులు ట్రాఫిక్ పోలీసులు వచ్చి వాహనాలు పార్కింగ్ చేయకుండా చూసినప్పటికీ తర్వాత అంతా షరామామూలే అయింది.



సీతమ్మధార రైతుబజార్ బయట పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాలు

ఈ రైతు బజార్ ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇక్కడ పార్కింగ్ సమస్య ఉంది. అయితే ఏళ్లు గడుస్తున్న కొద్దీ ఈ సమస్య పరిష్కారానికి నోచుకోక పోగా, మరింత క్లిష్టంగా మారింది. ఈ సమస్యపై అధికారులు, ప్రజా ప్రతినిధులు ఏనాడూ సీరియస్‌గా స్పందించిన దాఖలాలు లేవని, అందుకే ఎప్పటికీ ఇక్కడ పార్కింగ్ సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని పలువురు మండి పడుతున్నారు. కూటమి ప్రభుత్వ హయాంలోనైనా పరిష్కారానికి నోచుకోవాలని కోరుతున్నారు.

అంతర్ కళాశాలల మహిళా కబడ్డీ విజేత 'ఎస్వీఎస్'



టోర్నీ గెల్చుకున్న ఎస్వీఎస్ కాలేజీ జట్టు

విశాఖపట్నం (స్పోర్ట్సు), అక్టోబరు 24 ఆంధ్రజ్యోతి : ఏయూ స్పోర్ట్సు బోర్డు నిర్వహించిన అంతర్ కళాశాలల మహిళల కబడ్డీ టోర్నీలో ఎస్వీఎస్ డిగ్రీ కాలేజి చీపురుపల్లి చాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ప్రభుత్వ డిగ్రీ కాలేజి చీపురుపల్లి రన్నరప్‌గా నిలవగా వీజీడీసీ మహిళా కళాశాల మూడో స్థానాన్ని దక్కించుకున్నది. ఏయూ జిమ్నాజియం ఇండోర్ స్పోర్ట్సు హాలులో గురువారం జరిగిన టోర్నీ ముగింపు కార్యక్రమానికి ఏయూ ప్లాటినం జూబ్లీ డీన్ ధనరాజ్, ఏయూ స్పోర్ట్సు బోర్డు కార్యదర్శి, ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్సు సైన్సెస్ డైరెక్టర్ ఎస్.విజయ్‌మోహన్ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు ట్రోఫీలు, ధ్రువపత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఐపీఈ స్పోర్ట్సు ఆఫీసర్ డాక్టర్ జి.వెంకటేశ్వర్లు, కబడ్డీ కోచ్ కృష్ణారెడ్డి, సురేష్, దయాకర్, ఫిజికల్ డైరక్టర్లు రామకృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

సాయి ధ్యాన మందిరంలో ఉచిత వైద్య శిబిరం

అక్కయ్యపాలెం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ 42వ వార్డు రైల్వే ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న షిర్డీ సాయి ధ్యానమందిరంలో గురువారం టైయో ల్యాబ్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య సిబ్బంది భక్తులకు షుగర్, కిడ్నీ, బీపీ, రక్త పరీక్షలు నిర్వహించారు. అలాగే వివిధ రకాల వ్యాధులు రావడానికి గల కారణాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు, మార్కెటింగ్ చీఫ్ రమేష్, సీఆర్ఎం ప్రసన్న, ఎగ్జిక్యూటివ్‌మార్కెటింగ్ యశ్వంత్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

27న వైద్య శిబిరం

మురళీనగర్, అక్టోబర్ 24 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ 50వ వార్డులోని మురళీనగర్ వాకర్స్‌క్లబ్ అధ్వర్యంలో ఈ నెల 27న ఉచిత వైద్య సేవల శిబిరం నిర్వహించనున్నట్టు వాకర్స్‌క్లబ్ అధ్యక్షులు పల్లా చంద్రమౌళి తెలిపారు. అపోలో వైద్యుల పర్యవేక్షణలో జరిగే శిబిరంలో అన్ని వయస్సుల వారు వైద్య పరీక్షలు చేయించుకోవచ్చాన్నారు.

రెస్క్యూ ఆపరేషన్‌పై రైల్వే సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్

విశాఖపట్నం, అక్టోబరు 24, ఆంధ్రజ్యోతి : విపత్తులు, బాంబు పేలుడు, అగ్ని ప్రమాదాలు వంటి ఘటనలలో పౌరుల రక్షణకు సివిల్ డిఫెన్స్ వలంటీర్లు చేపట్టే రెస్క్యూ ఆపరేషన్స్, రిలీఫ్ ఎక్సర్‌సైజ్‌లకు సంబంధించి రైల్వే సివిల్ డిఫెన్స్ వలంటీర్లు గురువారం మాక్ డ్రిల్ నిర్వహించారు. వాల్తేరు డివిజన్ ప్రధాన కార్యాలయం సమీపంలోని జోనల్ సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో ఈస్ట్‌కోస్ట్ రైల్వే, సౌత్ సెంట్రల్ రైల్వే సివిల్ డిఫెన్స్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన మాక్ డ్రిల్ ఆకట్టుకున్నది. విపత్తులు, అగ్ని ప్రమాదాలు, బాంబు పేలుడు సంఘటనలలో చిక్కుకున్నవారినిరక్షించే విధానంతోపాటు వారికి అందించే ప్రథమ చికిత్స వంటి అంశాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా డీఆర్ఎం సౌరబ్‌ప్రసాద్ మాట్లాడుతూ ప్రమాద, విపత్తుల సమయంలో రైల్వే సివిల్ డిఫెన్స్ వలంటీర్లు అందించే సేవలు వెలకట్టలేమని పేర్కొన్నారు. అనేక సందర్భాలలో రైల్వే సివిల్ డిఫెన్స్ వలంటీర్లు సమర్థవంతమైన కీలకపాత్ర పోషించారని కొనియాడారు. ఈస్ట్‌కోస్ట్ రైల్వే, సౌత్ సెంట్రల్ రైల్వే సివిల్ డిఫెన్స్ వలంటీర్లు సంయుక్తంగా మాక్ డ్రిల్ నిర్వహించడం అభినందనీయమన్నారు. వాల్తేరు డివిజన్ సీనియర్ డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్ సిద్ధార్థ్ ప్రధాన్ మార్గ దర్శకత్వంతో దక్షిణ మధ్య రైల్వే సివిల్ డిఫెన్స్ ఇన్‌స్పెక్టర్ సుధీర్‌బాబు పర్యవేక్షణలో జరిగిన మాక్ డ్రిల్‌లో సివిల్ డిఫెన్స్ ఇన్‌స్పెక్టర్ చుబ్ ప్రసాద్, కౌన్సలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న వలంటీర్లు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అక్కయ్యపాలెం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : నిర్వహణ పనులు చేపడుతున్నందున శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఈపీడీసీఎల్ ఈఈ బి.సింహాచలం నాయుడు తెలిపారు. కస్తూరినగర్- 1, 2, మధుసూదన్‌నగర్, దుర్గా కైలాస్‌నగర్, సత్యసాయినగర్, కైలాసపురం ఏరియా, నరసింహనగర్, రైతుబజారు ఏరియా, బిజినెస్ సెంటర్, విద్యుత్‌నగర్, బీఎస్ లే అవుట్, ఎన్జీవోస్ కాలనీ సచివాలయం ఏరియాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ఆటో బోల్తా : పలువురికి గాయాలు



ప్రమాదానికి గురైన ఆటో

సీతంపేట, అక్టోబరు 24 : (ఆంధ్రజ్యోతి) : నాలుగో పట్టణ పోలీసు స్టేషన్ పరిధి పోర్టు ఆస్పత్రి రోడ్డులో గురువారం ఉదయం ఆటో బోల్తా పడడంతో అందులో ఉన్న పలువురు గాయపడ్డారు. వివరాలిలా ఉన్నాయి. కైలాసపురం నుంచి పోర్టు ఆస్పత్రి డౌన్ రోడ్డులో వేగంగా వెళుతున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో అందులో ఉన్న పలువురు స్కూల్ విద్యార్థులు, కళాశాలకు వెళ్తున్న విద్యార్థులు, మరో ఇద్దరు మహిళ ప్రయాణికులకు గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి నాలుగో పట్టణ ట్రాఫిక్ పోలీసులు చేరుకొని క్షతగాత్రులను పోర్టు ఆస్పత్రికి చికిత్స చేయించారు. ఆటో డ్రైవర్ గేదెల మాధవ్‌ను అదుపులోకి తీసుకున్నారు.

మానవ హక్కులపై అవగాహన సదస్సు

కంచరపాలెం, అక్టోబరు 24 : మానవ హక్కులపై ఊర్వశి జంక్షన్ స్టీల్‌సిటీ స్కూల్ ఆవరణంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ వివేకానంద మానవ హక్కుల సంస్థ ఆధ్వర్యంలో స్థానికులకు హక్కులపై వివరించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు, జాతీయ ఛైర్మన్ శ్రీసంపం లోకేశ్ పాల్గొని హక్కులు, అధికారాలను వివరించారు. ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నిర్లక్ష్యం, అవినీతి అక్రమాలపై ప్రశ్నించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సంస్థ ఏపీ స్టేట్ జనరల్ సెక్రటరీగా త్రినాథరావును ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఏపీ స్టేట్ కో-ఆర్డినేటర్ చెంగల పి.రాజు, ఆదినారాయణ, బడిగంటి కుమార్, ఇందిరానగర్-3 గ్రామ అధ్యక్షుడు సత్యాడ అప్పారావు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

దళిత క్రిస్టియన్లను ఎస్సీ జాబితాలో చేర్చాలి



అతిథులను సన్మానిస్తున్న నిర్వాహకులు

సీతంపేట, అక్టోబరు 24: (అక్టోబరు) : దళిత క్రిష్టియన్లను ఎస్సీ జాబితాలో చేర్చాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి ఐ.శ్యామల్ ఆనంద్‌కుమార్, విశ్రాంత ఐపీఎస్ అధికారి డాక్టర్ కూచుపూడి బాబూరావు డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని గురుద్వార్ సమీపంలో గల క్రీస్తు చర్చ్ ఆల్ ఇండియా క్రిస్టియన్స్ మైనారిటీ ఫ్రంట్ ఆధ్వర్యంలో క్రిస్టియన్ సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత క్రిష్టియన్స్ ఎస్సీ హోదా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఏపీలో పర్యటించనున్న బాలకృష్ణన్ కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అతిథులుగా వచ్చిన వారిని నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియన్ క్రిస్టియన్స్ మైనారిటీ ఫ్రంట్ బ్రదర్ ఎం.సుధాకర్, ఫ్రంట్ సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బోనాలు అమ్మవారి పండుగ



దీపాలను, అమ్మవారి ప్రతిమలతో మహిళలు

సీతమ్మధార, అక్టోబరు 24: (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ విశాఖ 24వ వార్డు నక్కవానిపాలెంలో క్రేజీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి పండుగ ఉత్సవాల్లో భాగంగా గురువారం బోనాలు అమ్మవారి ఊరేగింపు, దీపాల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. నక్కవానిపాలెం గ్రామం రామాలయం వద్ద నుంచి మహిళాలంతా దీపాలు వెలిగించి తలపై పెట్టుకొని, కొంత మంది మహిళ భక్తులు బోనాలు అమ్మవారి ప్రతిమలను తలపై పెట్టుకొని పలు వీధుల్లో ఊరేగింపుగా వెళ్లారు. కార్యక్రమంలో యూత్ ప్రతినిధులు ధర్మల గురుమూర్తి రెడ్డి, అశోక్‌కుమార్, శ్రావణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ధీనిష్ రెడ్డి, నర్సింగ్ రెడ్డి, వేణురెడ్డి, గౌతమ్ పాల్గొన్నారు.

ఈపీడీసీఎల్‌కు జాతీయ అవార్డు



అవార్డు అందుకుంటున్న సీఎండీ పృథ్వీతేజ్

విశాఖపట్నం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి):ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్)కు జాతీయ అవార్డు లభించింది. ఇంధన రంగంలో విశేష సేవలు అందించిన సంస్థలను ఢిల్లీలో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఈ నెల 22, 23 తేదీల్లో '12వ ఇన్నోవేషన్ ఇంపాక్ట్ అవార్డ్స్'తో సత్కరించింది. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు, నిరంతర విద్యుత్ అందించడంతో పాటు నూతన ఆవిష్కరణలతో ముందుకు వెళుతున్న ఈపీడీసీఎల్‌కు 'ఇన్నోవేషన్ విత్ ఇంపాక్ట్-లార్జ్ డిస్కమ్' అవార్డును ప్రదానం చేసింది. సీఎండీ పృథ్వీతేజ్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ ఉద్యోగులు పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేయడం వల్లనే ఈ అవార్డు లభించిందన్నారు.

నేటి నుంచి యువజనోత్సవాలు

జ్ఞానాపురం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : సెయింట్ జోసఫ్ మహిళా కళాశాలలో శుక్ర, శనివారం యుజనోత్సవాలు నిర్వహించను న్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ షైజీ తెలిపారు. గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినుల ఆర్థిక సహాయార్థం గత ఎనిమిదేళ్లుగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.

రోడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని డోలీలతో నిరసన



డోలీలతో నిరసన తెలుపుతున్న గిరిజనులు

మహారాణిపేట, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీలో రహదారులు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ పీవీటీజీ తెగకు చెందిన గిరిజనులు గురువారం విశాఖ జిల్లా పరిషత్ సమావేశ మందిరం వద్ద ఆందోళన చేపట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన గిరిజనులు డోలీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మూలపేట పంచాయతీ, అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం పిత్రగడ్డ, నీలబండ, పెడబూరును కలుపుతూ ఆర్ల నుంచి జాజులబండ గ్రామానికి 2023-24లో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి రూ.కోటి నిధులు మంజూరయ్యాయని, అయితే మూడు కల్వర్టులు మాత్రమే నిర్మించి, రూ.26 లక్షలు ఖర్చు చేసినట్టు బిల్లులు చేసుకున్నారని వారు ఆరోపించారు. అదేవిధంగా అనంతగిరి మండలం జీనబాడు, పినకోట, పెదకోట మీదుగా రహదారి, బల్లగురువు నుంచి రాచికిలం తదితర పది గ్రామాలను కలిపే రహదారులకు మంజూరైన నిధులను పనులు చేపట్టకుండానే డ్రా చేశారని విమర్శించారు. ఈ నేపథ్యంలో తమ ప్రాంతాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయిందన్నారు. దీంతో పాటు గ్రామాలకు విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో చీకట్లో మగ్గుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం రూ.కోట్లు మంజూరుచేస్తున్నా ప్రయోజనం కనిపించడం లేదన్నారు. కొంతమంది కాంట్రాక్టర్లు పనులు చేయకుండానే బిల్లులు చేసుకుంటున్న వైనంపై అల్లూరి జిల్లా కలెక్టర్ దృష్టిసారించాలని కోరారు. కాగా జిల్లా పరిషత్ సమావేశానికి హాజరైన హోం మంత్రి వంగలపూడి అనిత గిరిజనుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఖాకీల కలెక్షన్

... 5వ పేజీ తరువాయి

కోర్టుకు అందజేస్తే కోర్టు ఒకరోజు వారిని పిలిచి జరిమానా/జైలు శిక్ష విధిస్తుంది. డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మరుసటిరోజు వాహనాన్ని తెచ్చుకోవడం, పోలీసులు అడిగిన డాక్యుమెంట్లు అందజేయడంతో పాటు కోర్టుకు హాజరవ్వడం చేయాల్సి ఉంటుంది కాబట్టి, కేసు లేకుండా చూడాలని పోలీసులను వేడుకోవడం సాధారణంగా జరుగుతుంది. కొంతమంది పోలీసులు ప్రధానంగా ట్రాఫిక్ పోలీసులు దీనిని తమకు అవకాశంగా మార్చుకుంటున్నారు. వాహనాన్ని ఆపి బ్రీత్ అనలైజర్‌లోకి గాలి ఊదాలని ఆదేశించినప్పుడే మద్యం సేవించి వాహనం నడుపుతున్న వ్యక్తి తనను వదిలేయాలని ప్రాధేయపడడం మొదలుపెడతాడు. దీంతో డబ్బుకు కక్కుర్తిపడే కొందరు పోలీసులు కేసు నమోదైతే చాలా ఇబ్బందులు పడాల్సి ఉంటుందని మరింత ఆందోళనకు గురిచేస్తారు. ఎంతోకొంత ఇచ్చుకుంటానని బాధితుడే స్వచ్ఛందంగా ప్రతిపాదిస్తాడు. దీనికోసమే ఎదురుచూసే సిబ్బంది రూ.ఐదు వేల నుంచి రూ.పది వేలు వరకూ డిమాండ్ చేస్తున్నారు. జేబులో డబ్బులుంటే బాధితుడు ఎంతో కొంత ఇచ్చి అక్కడి నుంచి బయటపడుతున్నాడు. కొందరు తమ వద్ద నగదు లేదని, ఫోన్‌పే చేస్తామని చెబితే...ట్రాఫిక్ పోలీసులు ముందుగానే తమకు అనుకూలంగా నియమించుకునే వ్యక్తులు, ఆటోడ్రైవర్ల నంబర్లకు ఫోన్‌పే చేయించుకుంటున్నారు. తర్వాత వారి నుంచి తమ నంబర్లకు ఫోన్ పే ద్వారా డబ్బులు బదిలీ చేయించుకుంటున్నారు. మరికొందరైతే ఏకంగా తమకుటుంబసభ్యుల నంబర్లకు ఫోన్‌పే చేయించుకుంటున్నారు.

ఇద్దరు ఎస్ఐలు, ఇద్దరు హోం గార్డులపై సీపీ వేటు

మహారాణిపేట ట్రాఫిక్ ఎస్ఐ ఎం.ప్రసాద్ ఈనెల 17న బీచ్‌రోడ్డులో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. అతడ్ని కేసు నుంచి తప్పించేందుకు హోంగార్డు వెంకటత్రినాథ్ సహకారంతో ఒక ఆటోడ్రైవర్‌కు రూ.ఆరు వేలు ఫోన్‌పే చేయించుకున్నారు. తర్వాత ఆటోడ్రైవర్ నుంచి తమ ఫోన్‌పే నంబర్‌కు డబ్బులు బదిలీ చేయించుకున్నారు. తర్వాత బాధితుడిని విడిచిపెట్టడంలో జాప్యం చేయడంతో అతను నేరుగా సీపీకి ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. అలాగే టూటౌన్ ట్రాఫిక్ ఎస్ఐ షేక్ నజరుద్దీన్, హోంగార్డు శివగణేష్‌తో కలిసి డాబాగార్డెన్స్ ప్రాంతంలో డ్రంకన్ డ్రవ్ తనిఖీలు నిర్వహిస్తూ వాహనచోదకుడు నుంచి వసూళ్లకు పాల్పడ్డారు. దీనిపై సీపీ శంఖబ్రతబాగ్చికి ఫిర్యాదు అందడంతో రెండు ఘటనలపైనా విచారణకు ఆదేశించారు. విచారణలో డబ్బులు వసూలు చేయడం వాస్తవమేనని తేలడంతో ఇద్దరు ఎస్ఐలతోపాటు హోంగార్డులను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ తరహా దందా నగరంలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోనూ జరుగుతోందనే ఆరోపణలు ఉన్నాయి.

చడీచప్పుడు లేదు

... 5వ పేజీ తరువాయి

నలుగురు రాజీనామా చేయడంతో ఐదుగురు మాత్రమే మిగిలారు. అక్కడ పనుల కోసం వచ్చినవారు ఒక్కరు కూడా లేకపోవడం విశేషం.

- శివాజీపాలెం 151 నంబర్ సచివాలయానికి 10.50 గంటలకు వెళ్లేసరికి అడ్మిన్ సెక్రటరీతోపాటు ఎమినిటీస్ అండ్ శానిటేషన్ సెక్రటరీ మాత్రమే అందుబాటులో ఉన్నారు. మిగిలినవారంతా వివిధ పనుల మీద ఫీల్డ్‌కు వెళ్లారని అక్కడి సిబ్బంది సమాధానం ఇచ్చారు. ఆ సమయంలో కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ కోసం వచ్చిన ఇద్దరు మాత్రమే సచివాలయంలో ఉన్నారు.
- బాలాజీనగర్ 147 నంబర్ సచివాలయానికి ఉదయం 11 గంటలకు వెళ్లేసరికి నలుగురు సిబ్బంది తమ విధుల్లో నిమగ్నమై ఉన్నారు. అయితే ఆ సమయంలో పనుల కోసం సచివాలయానికి వచ్చినవారు ఒక్కరు కూడా కనిపించకపోవడం ఆశ్చర్యం కలిగించింది.
- శివాజీపాలెం 150 సచివాలయానికి ఉదయం 11.10 గంటలకు వెళ్లేసరికి ముగ్గురు సిబ్బంది సచివాలయంలో ఉన్నారు. పనుల కోసం సచివాలయానికి వచ్చినవారు అక్కడ కూడా ఒక్కరూ లేకపోవడం విశేషం.

సచివాలయాల్లో చేరిన వారిలో కొందరు వివిధ కారణాలతో ఉద్యోగాలను విడిచిపెట్టేయడంతో ఖాళీలు పెరిగిపోయాయి. జీవీఎంసీ పరిధిలో ప్రస్తుతం 815 వార్డు సచివాలయ కార్యదర్శులు పోస్టులు ఖాళీగా ఉండడంతో పక్క సచివాలయాల్లోని సిబ్బందికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించినట్టు అధికారులు చెబుతున్నారు.

విశాఖ డెయిరీకి ఆర్‌డీఓ నోటీసులు

విశాఖపట్నం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): విశాఖ డెయిరీకి భీమునిపట్నం ఆర్‌డీఓ గురువారం నోటీసులు జారీచేశారు. చినగదిలి గ్రామంలో సర్వే నంబర్లు 13, 21, 26లలో 7.02 ఎకరాల ప్రభుత్వ భూమి చాలాకాలంగా డెయిరీ ఆధీనంలో ఉంది. అక్కడ పశువులకు అవసరమైన గడ్డిని పెంచుతున్నామని డెయిరీ ప్రతినిధులు చెబుతున్నారు. అయితే అదంతా అవాస్తవమని, ప్రభుత్వ భూమిని దుర్వినియోగం చేస్తున్నారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఇటీవల 'స్పందన'లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆ భూమికి సంబంధించిన ఒరిజనల్ డాక్యుమెంట్లతో వ్యక్తిగతంగా ఆర్‌డీఓ కార్యాలయంలో హాజరు కావాలని డెయిరీ యాజమాన్యానికి నోటీసులు ఇచ్చారు. అదేవిధంగా ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్, విశాఖ రూరల్ తహసీల్దార్ కూడా హాజరు కావాలన్నారు.

మహారాణిపేట, వన్ టౌన్ సీఐలకు బదిలీ

మహారాణిపేట, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మహారాణిపేట సీఐగా బి. భాస్కరరావు, వన్‌టౌన్ సీఐగా జి. దేముడుబాబు నియామితులయ్యారు. ఈమేరకు సీపీ శంఖబ్రత బాగ్చీ ఉత్తర్వులు జారీ చేశారు. వన్‌టౌన్ సీఐగా ఉన్న భాస్కరరావును మహారాణిపేట స్టేషన్‌కు, అల్లూరి జిల్లాకు చెందిన దేముడుబాబును వన్ టౌన్ సీఐగా బదిలీ చేశారు. ఇప్పటివరకు మహారాణిపేట సీఐగా ఉన్న పి.శ్రీనివాసరావును ఇంటిలిజెన్స్ విభాగానికి బదిలీ చేసినట్టు తెలిసింది.

ఉక్కుకు సానుకూల పరిణామాలు

... 5వ పేజీ తరువాయి

ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేసే విషయం లోక్‌సభలో మాట్లాడాలని విశాఖ ఎంపీ శ్రీభరత్, అరకు ఎంపీ తనూజలకు కొయ్యూరు జడ్పీటీసీ సభ్యుడు నూకరాజు విజ్ఞప్తి చేశారు. ఛైర్‌పర్సన్ సుభద్ర మాట్లాడుతూ ఏజెన్సీలో కాఫీ, మిరియాలు తోటల పెంపకాన్ని ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయాలన్నారు. వ్యవసాయానికి ఉపాధి హామీ అనుసంధానం గురించి లోక్‌సభలో ప్రస్తావిస్తానని శ్రీభరత్ హామీ ఇచ్చారు. అరకు ఎంపీ తనూజరాణి మాట్లాడుతూ స్థానిక సమస్యలు పార్లమెంటులో ప్రస్తావిస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో ఆహార నాణ్యత, మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు పెంచాలన్నారు. భీమిలి జడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు మాట్లాడుతూ ఇటీవల పద్మనాభం మండలం మద్దిలో ప్రైవేటు పాఠశాల బస్సు రెండు పర్యాయాలు ప్రమాదానికి గురైందని చెప్పగా, డీఈవో చంద్రకళ జోక్యం చేసుకుని పాఠశాల యాజమాన్యానికి షోకాజ్ ఇచ్చామన్నారు. ఈ సమయంలో విశాఖ కలెక్టర్ హరేంధిరప్రసాద్ మాట్లాడుతూ ఏటా జూన్, జూలై నెలల్లో విద్యా సంస్థల బస్సులు తనిఖీ ఉంటుందని, అయినా మరోసారి రవాణా శాఖకు ఆదేశాలు ఇస్తామన్నారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ, మార్కెట్ కమిటీల ద్వారా వచ్చే ఆదాయాన్ని రైతుల అవసరాలకు వెచ్చించాల ని అన్నారు. సభ్యులు సమావేశాలకు వచ్చే ముందు స్థానిక సమస్యలపై అవగాహన పెంచుకోవాలని, అప్పుడు సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. తొలిసారి సమావేశానికి వచ్చిన హోం మంత్రి అనితను ఛైర్‌పర్సన్ సుభద్ర సత్కరించారు. ఎంపీలు శ్రీభరత్, తనూజరాణిలను సీఈవో నారాయణమూర్తి, డిప్యూటీ సీఈవో రాజ్‌కుమార్ సన్మానించారు. సమావేశానికి ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, అనకాపల్లి, విశాఖ, అల్లూరి జిల్లాల కలెక్టర్లు విజయకృష్ణన్, హరేంధిరప్రసాద్, దినేశ్‌కుమార్, పలు శాఖల అధికారులు హాజరయ్యారు.

వీఆర్ఎస్‌కే మొగ్గు!

... 5వ పేజీ తరువాయి

రూ.1,260 కోట్ల బడ్జెట్ కేటాయించింది. ఉక్కు ఉద్యోగుల్లో 1,497 మంది ఎగ్జిక్యూటివ్‌లు, 1,003 మంది నాన్ ఎగ్జిక్యూటివ్‌లకు వీఆర్ఎస్‌కు ఇవ్వడానికి అంచనాలు తయారుచేసింది. ఎగ్జిక్యూటివ్‌లకు రూ.918.92 కోట్లు, నాన్ ఎగ్జిక్యూటివ్‌లకు రూ.340.19 కోట్లు అవసరం అవుతాయని లెక్కగట్టి మొత్తం రూ.1,260 కోట్లు బడ్జెట్ ఇస్తున్నట్టు తెలిపింది. ఉద్యోగ వర్గాల సమాచారం ప్రకారం ఈ ఏడాది చివరికి వీఆర్ఎస్‌ను అమలు చేసి, 2,500 మందిని తగ్గించనున్నారు.

భారీగా పదవీ విరమణలు

విశాఖ ఉక్కు కర్మాగారంలో ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 ఏళ్లు. ఏ ఏటికి ఆ ఏడు పదవీ విరమణ చేసే వారి సంఖ్య పెరుగుతోంది. 2011 సంవత్సరంలో 147 మంది పదవీ విరమణ చేయగా, 2021కి వచ్చేసరికి వారి సంఖ్య 732కి చేరింది. 2022లో 960 మంది, 2023లో 1,005 మంది రిటైరయ్యారు. 2024లో మొత్తం 1,248 పదవీ విరమణ చేయనున్నారు. సాధారణంగా కర్మాగారాన్ని పూర్తిస్థాయిలో నడిపించే ఉద్దేశం ఉంటే రిటైరవుతున్న వారి పోస్టులు భర్తీ చేస్తూ అవసరాలకు తగ్గట్టుగా కొత్తవారిని నియమించుకోవాలి. కానీ నాలుగేళ్లుగా నియామకాలు నిలిపివేశారు. ఇప్పుడు వీఆర్ఎస్ ఇస్తున్నారు. అంటే ఉద్యోగుల సంఖ్య తగ్గించాలనేది వ్యూహంగా అర్థమవుతోంది

డీఈవోగా ప్రేమ్‌కుమార్

... 5వ పేజీ తరువాయి

సర్వీస్ ప్రారంభించి తరువాత 2016లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. విశాఖలో ఏడీగా పనిచేసిన తరువాత ఎలమంచిలి డిప్యూటీ డీఈవోగా వెళ్లారు. జిల్లాల విభజన సమయంలో పార్వతీపురం మన్యం డీఈవోగా బదిలీపై వెళ్లిన ప్రేమ్‌కుమార్ ఈ ఏడాది ఫిబ్రవరిలో విజయనగరం డీఈవోగా వచ్చారు. విశాఖ డీఈవోగా పోస్టింగ్ పొందిన ప్రేమ్‌కుమార్ గురువారం 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రమాణాలు పెంచుతామన్నారు. వచ్చే ఏడాది జరగనున్న పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తామని, ఇప్పటికే విద్యా శాఖ రూపొందించిన ప్రణాళికను అమలుపరిచేలా చర్యలు తీసుకుంటామన్నారు.

పారిశ్రామిక ప్రాంతంలో చీకటి రాజ్యం!

- జింక్ గేటు నుంచి సింధియా జంక్షన్ అంధకారమయం
- తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు, పాదచారులు

మల్కాపురం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): పారిశ్రామిక ప్రాంతంలో చీకటి రాజ్యమేలుతోంది. ప్రధాన రహదారితో పాటు పలు ప్రాంతాల్లో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా జింక్ గేటు నుంచి సింధియా జంక్షన్ వరకు ఉన్న రహదారిలో ఉన్న విద్యుత్ దీపాలు వెలగకపోవడం వల్ల ఈ మార్గం గుండా రాకపోకలు సాగించే వేలాది మంది ప్రజలు, కార్మికులు నానాపాట్లు పడుతున్నారు. మల్కాపురం మహాలక్ష్మి థియేటర్ కూడలి నుంచి సింధియా జంక్షన్ వరకు గల ప్రధాన రోడ్డులోని డివైడర్ల మధ్యలో ఉన్న విద్యుత్ దీపాలను కొన్నేళ్ల క్రితం హెచ్‌పీసీఎల్ విస్తరణ పనుల నేపథ్యంతో తొలగించి ఇటీవలే ఏర్పాటు చేశారు. అయితే ఈ వీధి దీపాలు మూన్నాళ్ల ముచ్చటిగానే మిగలడంతో రాత్రయ్యేసరికి ఈ ప్రాంతామంతా చీకటి అలుముకుంటుంది. చీకటిమయమైన ఈ మార్గంలో రాత్రి వేళల్లో, రాకపోకలు సాగించే వారితో పాటు వేకువజామున వాకింగ్ చేసేవారు ఇబ్బందులు పడుతున్నారు. పలు పశువులు, కుక్కలు కూడా రాత్రి వేళల్లో నడిరోడ్డుపైనే ఉంటూ చీకట్లో భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కోసారి తమ వాహనాల వెనక వీధి కుక్కలు వెంటబడుతుండడంతో చీకట్లో స్పీడుగా వెళ్లాల్సి వస్తుందని, ఈ క్రమంలో ఒక్కోసారి కిందపడి గాయపడుతున్నామని పలువురు వాపోతున్నారు. అందువల్ల ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వీధి దీపాలు వెలిగేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



చీకటిమయంగా ఉన్న పారిశ్రామిక ప్రాంత ప్రధాన రహదారి



అంధకారంగా జై ఆంధ్రా కాలనీ-క్రాంతి నగర్ రోడ్డు

సీసీ కెమెరాలు లేక ఇబ్బందులు

ఇదిలా ఉండగా పారిశ్రామిక ప్రాంతం ప్రధాన రహదారిలో సీసీ కెమెరాలు లేకపోవడంతో పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ మార్గంలో ఏదైనా ప్రమాదం సంభవించినా అందుకు గల కారణాలను తెలుసుకునేందుకు పోలీసులు అష్టకష్టాలు పడుతున్నారు. ఇటీవల మల్కాపురం పాత పెట్రోల్ బంక్ వద్ద నడిరోడ్డుపై ఉన్న చెట్టుపై వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి కూర్చుని ఉండడం పలు అనుమానాలకు దారితీసింది. దీంతో సదరు నిజంగానే ఆత్మహత్య చేసుకున్నాడా, లేక ఎవరైనా ఏదైనా చేశారా? అన్న కోణంలో వివరాలు సేకరించేందుకు సీసీ కెమెరాలు పోలీసులకు అందుబాటులో లేకుండా పోయాయి. గతంలో ఈ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఉండేవి. ఏడెనిమిదేళ్ల క్రితం హెచ్‌పీసీఎల్ విస్తరణ పనుల నేపథ్యంలో రిఫైనరీకి భారీ వాహనాలపై యంత్రాలను తీసుకువచ్చే క్రమంలో సీసీ కెమెరాటు అడ్డంకిగా ఉండడంతో తొలగించారు. అలా తొలగించిన వాటిని మళ్లీ ఏర్పాటు చేయలేదు. అందువల్ల పోలీస్ ఉన్నతాధికారులు, జీవీఎంసీ అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

63వ వార్డులో అలుముకున్న చీకట్లు

సింధియా: జీవీఎంసీ 63వ వార్డులోని పలు ప్రాంతాలు చీకటిమయంగా మారాయి. వార్డు పరిధిలోని జైఆంధ్రా కాలనీ, చింతలలోవ, క్రాంతి నగర్ ప్రాంతాల్లోని ప్రధాన రహదారులు, వీధుల్లో గత కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగకపోవడంతో సాయంత్రం ఆరు గంటలు దాటితే చాలు ఆయా ప్రాంతాల్లో చీకట్లు అలుముకుంటున్నాయి. ముఖ్యంగా సింధియా నుంచి ఆయా ప్రాంతాలకు చేరుకునే ప్రధాన మార్గంలో ఇటీవల వేసిన వీధి దీపాలు మూన్నాళ్ల ముచ్చటగా మారడంతో చీకట్లో రాకపోకలు సాగించేందుకు వాహన చోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు చీకటి ప్రాంతాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారడంతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేందుకు మహిళలు, యువతులు ఇబ్బందులకు గురవుతున్నారు. అందువల్ల అధికారులు స్పందించి వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా చూడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

లిఫ్ట్ అడిగి ద్విచక్ర వాహనాలతో ఉడాయిస్తున్న ఇద్దరి అరెస్టు

గాజువాక, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): లిఫ్ట్ అడిగి కొంత దూరం ప్రయాణించాక వాహనదారులను బెదిరించి వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను గాజువాక క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించి గురువారం వారు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గాజువాక ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి గతనెల 29న ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్లారు. గాజువాక వద్ద ఇద్దరు వ్యక్తులు ఆ వాహనానికి అడ్డంగా నిల్చొని డ్రాప్ చేయాలని అడగ్గా ఆయన నిరాకరించారు. దీంతో ఆ ఇద్దరు వ్యక్తులు వాహనదారున్ని బెదిరించి వెనక కూర్చున్నారు. కొంత దూరం వెళ్లాక వారు వాహనదారుని మెడను గట్టిగా పట్టుకుని జింక్ గేటు లోపలకు పోవాలని బెదిరించారు. ఆయన ఆ విధంగా ముందుకు వెళ్లి వాహనాన్ని ఆపారు. ఆ సమయంలో ఆ ఇద్దరి అగంతకులను బలవంతంగా తోసివేసి ద్విచక్ర వాహనంపై ఇంటికి చేరుకున్నారు. జరిగిన విషయాన్ని క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు దర్యాప్తు చేసి మల్కాపురం ప్రాంతానికి చెందిన ననేటి మహేష్‌నాథ్ (19), కందిపల్లి భానుప్రకాష్ (24)లను గురువారం అరెస్టు చేసినట్టు క్రైమ్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. నిందితులు పాల్పడిన నేరాలపై విచారణ సాగిస్తున్నామని ఆయనన్నారు.



నిందితులు భానుప్రకాశ్, మహేష్‌నాథ్

మహిళలను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్టు

గాజువాక, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఒంటరిగా నడిచి వెళ్తున్న మహిళలను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను గాజువాక క్రైమ్ పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ నెల పదో తేదీన దువ్వాడ స్టేషన్ పరిధిలోని అగనంపూడి వద్ద ఫార్మాసిటీలో విధులు నిర్వహిస్తున్న ఓ మహిళా రాత్రి తొమ్మిది గంటల సమయంలో బస్సు దిగి ఇంటికి వెళ్తుండగా గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమె హ్యాండ్ బ్యాగును లాక్కొని ఉడాయించారు. బ్యాగులో ఐడీ కార్డు, విలువైన వస్తువులు ఉండడంతో ఆమె దువ్వాడ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుల ఆచూకీ తెలుసుకుని గురువారం ఉదయం వడ్లపూడి బస్టాప్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న గంగవరం ప్రాంతానికి చెందిన గెడేల సూర్యనారాయణ (22), పరవాడ సమీపంలోని ముత్యాలమ్మపాలేనికి చెందిన కొవిరి కోదండరావు (26) లను నిందితులుగా గుర్తించి అరెస్టు చేసినట్టుట సౌత్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు.



నిందితులు సూర్యనారాయణ, కోదండరావు

అదృశ్యమైన మహిళ, పిల్లలు కుటుంబ సభ్యులకు అప్పగింత

మరో కేసులో అదృశ్యమైన యువతిని కూడా..

కూర్మన్నపాలెం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు పిల్లలతో సంవత్సరంన్నర క్రితం అదృశ్యమైన ఓ మహిళను దువ్వాడ పోలీసులు పట్టుకుని కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వడ్లపూడి ప్రాంతానికి చెందిన ఓ మహిళ తన కుమారుడు, కుమార్తెతో అదృశ్యమైనట్టు గత ఏడాది మే నెలలో కుటుంబ సభ్యులు దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే సమయంలో అదే ప్రాంతానికి చెందిన ఓ యువతి కూడా అదృశ్యమైనట్టు ఫిర్యాదు అందింది. కేసు నమోదు చేసిన పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు సాగించారు. ఈ క్రమంలో సదరు మహిళ తమ పిల్లలను పాఠశాలలో చేర్పించిన అడ్మిషన్ ఆధారంగా రాజమహేంద్రవరంలో ఉన్నట్టు గుర్తించి పోలీసులు అక్కడకు వెళ్లి పట్టుకున్నారు. అలాగే మరో కేసులో అదృశ్యమైన యువతిని కూడా కాల్ డేటా ఆధారంగా రాజమహేంద్రవరంలో పట్టుకున్నారు. వీరిని గురువారం వారి కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు. ఈ కేసులో చురుగ్గా దర్యాప్తు సాగించిన మహిళా హెడ్ కానిస్టేబుల్ పి.సుశీల, హెచ్‌సీ ఎం.నూరిబాబు, కానిస్టేబుళ్లు బొత్స నవీన్, విజయచంద్రలను ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

నేటి నుంచి పశుగణన

పెందుర్తి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): మండల పశు వైద్యశాల పరిధిలో గల గ్రామాల్లో శుక్రవారం నుంచి ఈ నెల 28వ తేదీ వరకు పశు గణన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పశువైద్యాధికారి జగన్మోహన రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా పశు జాతుల సంఖ్యను సిబ్బంది నమోదు చేస్తారన్నారు. భవిష్యత్తులో పశువులకు సంబంధించిన వివిధ ప్రభుత్వ పథకాలకు ఈ పశుగణన ప్రామాణికం అని కావున పాడిరైతులు ఈకార్యక్రమానికి సహకరించి విజయవంతం చేయాలని కోరారు.

తహసీల్దార్ కార్యాలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు

ఎన్.ఎ.డి.జంక్షన్, అక్టోబరు 24: జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజుపాలెంలో ఉన్న గోపాలపట్నం తహసీలార్ కార్యాలయంలో నూతనంగా నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. కార్యాలయంలో రికార్డులు భద్రపరిచే రూమ్‌కు, ఉద్యోగులు పనిచేసే గదిలో, కార్యాలయం ప్రవేశించే మార్గంతో పాటు లోపలతో కలిపి నాలుగు కెమెరాలను అమర్చారు. వీటన్నింటినీ తహసీల్దార్ తన చాంబర్ నుంచి వీక్షించేలా ఎల్‌ఈడీ స్ర్కీన్‌ను ఏర్పాటు చేశారు. రికార్డుల భద్రతతో పాటు కార్యాలయానికి వచ్చి వెళ్లే వారిని గుర్తించేందుకు వీలుగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు తహసీల్దార్ రమేశ్ తెలిపారు.

ఉద్యమాలతో స్టీల్‌ప్లాంటును కాపాడుకుంటాం

- మహా ధర్నాను విజయవంతం చేయాలి
- ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ

కూర్మన్నపాలెం, అక్టోబరు 24: (ఆంధ్రజ్యోతి): ప్రజా సహకారంతో ఉద్యమాలను ఉధృతం చేసి స్టీల్‌ప్లాంటును కాపాడుకుంటామని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 1,351వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కు యాజమాన్యం కార్మికుల్లో గందరగోళాన్ని సృష్టించి వీఆర్‌ఎస్ పేరుతో చేస్తున్న దుష్ప్రచారాలను ఆపాలన్నారు. కార్మిక ప్రయోజనాలకు గండి కొడుతూ యాజమాన్యం ఏకపక్ష నిర్ణయాలను తీసుకుంటుందని మండిపడ్డారు. ఈ నెల 28న చేపట్టనున్న మహా ధర్నాలో కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కమిటీ నాయకుడు ఎస్.రామారావు మాట్లాడుతూ ఉక్కు కార్మికుల కోసం అన్ని రాజకీయ పార్టీలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కార్మికుల కన్నీటికి విలువనిచ్చి సంక్షేమ పాలన సాగించాలని, ఇకపై ఎవరూ ప్రాణ త్యాగాలకు పాల్పడకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్రం తమ నిరంకుశత్వాన్ని విడనాడకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న ఆదినారాయణ

మహా ధర్నాను విజయవంతం చేయాలని ప్రచారం

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి యాజమాన్యం కృషి చేయాలని కోరుతూ ఈ నెల 28న ఉక్కు పరిపాలన భవనం వద్ద చేపట్టనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ అఖిలపక్ష ఉద్యోగ, కాంట్రాక్టు కార్మిక సంఘ నాయకులు కర్మాగారంలోని పలు విభాగాల్లో ప్రచారం చేశారు. తొలుత సమ్మె చేయాలని నిర్ణయించామని, అయితే ప్లాంటులో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా దానిని విరమించి మహా ధర్నా చేపడుతున్నామన్నారు. కర్మాగారంలోని సమస్యలను యాజమాన్య ప్రతినిధులు కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో నాయకులు రామచంద్రరావు, దాసు, స్వామి, రమణారెడ్డి, ప్రసాద్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి కృషి

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

గాజువాక, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): విశాఖ జర్నలిస్టులు ఎంతోకాలంగా ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాల సమస్యతో పాటు ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు టీడీపీ ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాకలో గురువారం జరిగిన ఏపీడబ్ల్యూజేఎఫ్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే జర్నలిస్టులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సంక్షేమం చేకూర్చుతుందన్నారు. జర్నలిస్టులకు సీఎం చంద్రబాబునాయుడు న్యాయం చేస్తారన్నారు. సమావేశంలో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, యూనియన్ జిల్లా అధ్యక్షుడు పి.నారాయణ్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాజువాక నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా డి.నారాయణరావు, అధ్యక్షునిగా పితాని సూర్యప్రసాద్, ఉపాధ్యక్షునిగా ఎం.గిరిబాబు, కార్యదర్శిగా టి.రమణారావు, కోశాధికారిగా జి.రాంబాబుతో పాటు పలువురు సభ్యులుగా ఎన్నికయ్యారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న పల్లా శ్రీనివాసరావు

కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని 'పల్లా'కు వినతి

ఉక్కుటౌన్‌షిప్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ నిర్వాసిత కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని కోరుతూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు ఉక్కు నిర్వాసిత సంఘం నాయకులు గాజువాకలోని పార్టీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. 50 ఏళ్ల పైబడిన కాంట్రాక్టు కార్మికులకు మెడికల్ టెస్టులు నిర్వహిస్తామని ఉక్కు అధికారులు చెబుతుండడం తొలగింపులో కుట్రలో భాగమేనని వివరించారు. ప్లాంటు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులు ఉపాధి లేక ఉక్కు కర్మాగారంలో కూలి పనులు చేస్తున్నారని, ఇప్పుడు ఆ పనుల నుంచి కూడా తొలగించాలని చూడడం దారుణమన్నారు. ప్లాంటులో ఒక్క కాంట్రాక్టు కార్మికుడిని కూడా తొలగించకుండా చూస్తానని పల్లా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు పితాని భాస్కరరావు, యు.అప్పారావు, రామారెడ్డి, నరసింగరావు, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **వీనమ్:** మెలోడి, శరత్, శ్రీరామ, శ్రీవెంకటేశ్వర, కిన్నెర, ఊర్వశి (కంచరపాలెం), శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), మోహిని కాంప్లెక్స్ (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), నటరాజ్-1 (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), గణేష్ (తగరపువలస)
- **పొట్టేల్:** వెంకటేశ్వర, సంగం, శ్రీనరసింహ (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **ఎంతపనిచేసావ్ చంటి:** వెంకటేశ్వర, నరసింహ (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక)
- **లగ్గం:** విశేష్ (గాజువాక), తాతా (తగరపువలస)
- **దేవర:** జగదాంబ, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), కన్య కాంప్లెక్స్ (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), రాములమ్మ (తగరపువలస)
- **వేట్టయాన్:** సంగం, గోకుల్, శ్రీకన్య కాంప్లెక్స్ (గాజువాక)
- **విశ్వం:** శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని కాంప్లెక్స్ (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **జనక అయితే గనక:** శారద, కామేశ్వరి, హెవెన్ (గాజువాక), అరుణ (పెదగంట్యాడ)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 53, టమాటా 47, వంకాయలు (తెలుపు) 42, వంకాయలు (నలుపు) 60, బెండకాయలు 44, పచ్చిమిర్చి 50, కాకరకాయలు 44, బీరకాయలు 30, ఆనపకాయ 28, కాలీఫ్లవర్ 44, క్యాబేజ్ 28, క్యారెట్ 58, దొండకాయలు 34, బంగాళదుంపలు 30, అరటికాయ (పెద్దది) 6, మునక్కాడలు (కిలో) 70, అల్లం (పాతది) 68, బరబాటి48, ముల్లంగి 28, నిమ్మకాయలు (కిలో) 80, గోరుచిక్కుడు 36, దోసకాయలు 38, వెల్లుల్లి (పెద్దవి) 290, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 140, పొటల్స్ 56, కీర దోస 28, క్యాప్సికమ్ 76, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 40, చిలగడదుంపలు 28, కంద 62, దేముడు చిక్కుడు 74, కొండఉసిరి 85, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 35, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 30, మామిడి అల్లం 74, బొప్పాయి 35, జామకాయలు (కిలో) 45.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	540
విజయనగరం	544
శ్రీకాకుళం	544

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	110
ఫారం ధర	130
విత్ స్కిన్	230
స్కిన్‌లెస్	240

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

గోపాలపట్నం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని స్థానిక ఆదిత్య కళాశాలలో విద్యార్థులకు గురువారం గోపాలపట్నం పోలీసులు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ అప్పలనాయుడు మాట్లాడుతూ నేరాల నియంత్రణలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు వాటిపై అవగాహన పెంచుకుని ఇతరులకు తెలియజేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. వ్యాసరచన పోటీల విజేతలకు సీఐ సురేశ్ బహుమతులు అందజేయనున్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు



ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థినులతో తలశిల బలరామకృష్ణ, తదితరులు

ఆటోనగర్, అక్టోబరు 24: (ఆంధ్రజ్యోతి): క్రీడల్లో రాణించే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని శ్రీనగర్ యాపిల్ స్కూల్ చైర్మన్ తలశిల బలరామకృష్ణ అన్నారు. ఈ నెల 26న చిత్తూరులో జరగనున్న ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు యాపిల్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన కావ్య, లిఖిత, తనిష్క, పూర్ణ వర్షిణిలను గురువారం పాఠశాలలో ఆయన అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పమీలాముఖర్జీ, కోచ్, తదితరులు పాల్గొన్నారు.

62వ వార్డులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు

సింధియా, అక్టోబర్ 24 (ఆంధ్రజ్యోతి): వాహనదారుల వేగానికి కళ్లెం వేసేందుకు, రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు ఎంతైనా అవసరమని టీడీపీ 62వ వార్డు అధ్యక్షుడు మజ్జి మాలినాయుడు అన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ఆదేశాల మేరకు గురువారం వార్డు పరిధిలోని పలు ప్రధాన రహదారుల్లో జీవీఎంసీ సహకారంతో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాహనదారులందరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు.



దుర్గా నగర్‌లో స్పీడ్ బ్రేకర్‌ను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

40వ వార్డులో వీధి దీపాలు..

గ్రేటర్ 40వ వార్డు పరిధి ఏకేసీ కాలనీలో నూతనంగా తొమ్మిది విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలను అమర్చారు. గత కొన్ని రోజులుగా కాలనీలోని వీధులన్నీ చీకటిమయంగా ఉండడంతో బీజేపీ వార్డు అధ్యక్షురాలు స్వప్నకుమారి దృష్టికి స్థానికులు సమస్యను తీసుకువెళ్లారు. దీంతో ఆమె సంబంధిత అధికారులతో మాట్లాడి వీధి దీపాలను వేయించారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే..

అగనంపూడి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): పెదముషిడివాడ సబ్ స్టేషన్ పరిధి ఇ-మర్రి పాలెం ఫీడర్‌లో చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపడుతున్నందున శుక్రవారం ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఏఈ వినోద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా ఇ-మర్రిపాలెం, గొన్నవానిపాలెం, మినీ ఆటోనగర్, ఫార్మాసిటీ పునరావాస కాలనీలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

దువ్వాడలో 'వందే భారత్'కు హాల్ట్ కల్పించాలని వినతి

కూర్మన్నపాలెం, అక్టోబరు 24: వందే భారత్ రైలుకు దువ్వాడ రైల్వే స్టేషన్‌లో హాల్ట్ కల్పించాలని కోరుతూ గురువారం దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు డీఆర్ఎం సౌరభ్‌ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గాజువాక పరిసరాల్లో వివిధ ప్రాంతాలకు చెందిన వేలాది మంది నివసిస్తున్నందున దువ్వాడలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ కల్పించాలన్నారు. అలాగే స్పందన చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతినెలా దువ్వాడ రైల్వే స్టేషన్ పరిసరాల్లో స్వచ్ఛ భారత్ నిర్వహణకు అనుమతించాలని అసోసియేషన్ ప్రతినిధి కంచుమూర్తి ఈశ్వర్, తదితరులు కోరారు.

నెలాఖరులు షెల్ కంపెనీకి చెందిన పెట్రోల్ బంక్ మూసివేత?

మల్కాపురం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): గాజువాక ఆర్టీసీ డిపో సమీపంలో ఉన్న షెల్ కంపెనీకి చెందిన పెట్రోల్ బంక్‌ను ఈ నెలఖారున మూసివేసేందుకు యజమాన్యం నిర్ణయించినట్టు తెలిసింది. యూరప్ దేశానికి చెందిన షెల్ పెట్రోల్ కంపెనీ మన రాష్ట్రంలో గుంటూరు, రాజమండ్రి, విశాఖపట్నంలలో మూడుచోట్ల మాత్రమే తమ బంక్‌లను ఏర్పాటు చేసింది. ఈ బంక్‌లో లభ్యమయ్యే పెట్రోల్, డీజిల్ ఎంతో శుద్ధిగా ఉంటుందని అందరూ నమ్ముతారు. అందువల్ల మిగతా పెట్రోల్ బంక్‌ల్లో కంటే ఇక్కడ పెట్రోల్, డీజిల్ ధర కూడా ఎక్కువే. హెచ్‌పీ, ఐవోసీ, భారత్ పెట్రోల్ బంక్‌ల్లో లీటర్ పెట్రోల్ రూ.108 ఉంటే షెల్ బంక్‌లో రూ.110 ఉండేది. అయితే రానురాను వీరివద్ద పెట్రోల్ ధర బాగా పెరిగిపోవడంతో వినియోగదారుల సంఖ్య తగ్గిపోవడంతో బంక్ నష్టాల బాట పట్టినట్టు తెలియవచ్చింది. ప్రసుత్తం ఈ బంక్‌లో లీటర్ పెట్రోల్ రూ.123 ఉండగా, హెచ్‌పీ బంక్‌లో రూ.108 పలుకుతోంది. ధరలో ఇంత తేడా ఉండడంతో వినియోగదారుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం ఈ బంక్‌లో డీజిల్ తప్పా పెట్రోల్ లభించడం లేదు.

తాగునీటి పైపు లైన్లకు మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కూర్మన్నపాలెం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 86వ వార్డు పరిధి వుడా నగర్ ఫేజ్-1, రాసాలమ్మ కాలనీ పరిసర ప్రాంతాల్లోని తాగునీటి పైపులు, ఫ్లాంజ్‌లకు లేకేజీలు ఏర్పడు తాగునీరు వృథాగా పోతుండడంపై 'ఆంధ్రజ్యోతి'లో ఈ నెల 21న 'తాగునీటి వృథాపై దృష్టి సారించరూ' శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు గురువారం లీకేజీలు ఏర్పడిన పైపు లైన్లు, ఫ్లాంజ్‌లకు తాగునీటి సరఫరా విభాగం అధికారులు మరమ్మతులు చేయించారు.



వుడా నగర్ ఫేజ్-1లో మరమ్మతులు చేసిన దృశ్యం

న్యూ ఐటీఐలో జాబ్ మేళాకు విశేష స్పందన

గాజువాక, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఇక్కడి ప్రభుత్వ న్యూ ఐటీఐలో గురువారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చింది. ఈ సందర్భంగా ఐటీఐ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ చదువుతో పాటు వృత్తివిద్య కూడా ప్రస్తుత కాలంలో విద్యార్థులకు ఎంతో అవసరమన్నారు. ఉద్యోగ మేళాలో పాల్గొనడం వల్ల అర్హతను బట్టి అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఐటీఐలో ఎప్పటికప్పుడు చేపడుతున్న జాబ్ మేళాలను నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మేళాలో మొత్తం 207 మంది అభ్యర్థులు పాల్గొనగా 75 మందికి ఐదు కంపెనీలకు చెందిన నిర్వాహకులు ఉద్యోగావకాశాలు కల్పించారు. కార్యక్రమంలో వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

కేంద్రం సహకారంతో మరింత అభివృద్ధి: 'కరణంరెడ్డి'

గాజువాక, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని బీజేపీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. గొంతినవానిపాలెంలో గురువారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గాజువాకలో బీజేపీ సభ్యత్వాలను నమోదు చేస్తున్నామన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలన పట్ల ప్రజలు ఆకర్షితులవుతుండడమే ఇందుకు కారణమన్నారు. కార్యక్రమంలో నాయకులు ద్వారాపురెడ్డి సూర్యనారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, రంగనాయకులు, రాజశేఖర్, బొత్స జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.


ఇండోర్ సబ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని 'పల్లా' లేఖ

అగనంపూడి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): అగనంపూడి ఉక్కు నిర్వాసిత కాలనీల్లో లో వోల్టేజీ సమస్యను దృష్టిలో పెట్టుకుని స్థానికంగా ఇండోర్ సబ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని ఈపీడీసీఎల్ అధికారులకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు లేఖ రాశారు. ఈ లేఖను గురువారం కూటమి నాయకులు ఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఈకి స్థానికంగా నెలకొన్న విద్యుత్ సమస్యలను వివరించారు. అగనంపూడి పరిసరాల్లో లో వోల్టేజీ సమస్యతో గృహోపకరణాలు దగ్ధమవుతున్నాయని, అందువల్ల ఇండోర్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్‌ఈని కలిసిన వారిలో నాయకులు బి.సత్యనారాయణ, బండారు చందూ రమేశ్, ఆశాలత, తదితరులు ఉన్నారు.

విదేశీ విద్యపై అవగాహన

అగనంపూడి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): దువ్వాడ విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో యునీ ఎక్స్‌పర్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం విదేశాల్లో ఉన్నత చదువుల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యూఎస్‌ఏలోని గ్రాడ్యుయేట్ అడ్మిషన్స్ యూనివర్సిటీ ఆఫ్ డేన్వర్ ప్రతమేశ్ పాండే, గ్రాండ్ వ్యాలీ స్టేట్ యూనివర్సిటీ నుంచి భాగ్యశ్రీ వస్వనిలు ముఖ్యఅతిథిలుగా విచ్చేసి విదేశాల్లో అడ్మిషన్ ప్రక్రియ, స్కాలర్‌షిప్‌లతో పాటు అక్కడ చదువుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.సుధాకర్, రెక్టార్ వి.మధుసూదనరావు, కో-ఆర్డినేటర్ సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.







ఏపీ స్టడీ సర్కిల్‌లో 150 మంది ఎస్సీ యువతులకు అవకాశం

డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ


ఏపీ స్టడీ సర్కిల్ భవనం

ఏ జిల్లాకు చెందిన వారైనా దరఖాస్తు చేసుకునే వీలు

ప్రైవేటు శిక్షణ సంస్థల్లో మరో వందమందికి శిక్షణ

- పురుష అభ్యర్థులూ అర్హులే
- శిక్షణ ఇచ్చే సంస్థలకు ఫీజులు చెల్లించనున్న ప్రభుత్వం
- ఒక్కో అభ్యర్థికి నెలకు రూ.4500 స్టైపెండ్
- రూ.3 వేలు విలువచేసే మెటీరియల్ అందజేత
- బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలోనూ ఏర్పాట్లు
- శిక్షణ కాలంలో రూ.1500 చొప్పున స్టైపెండ్
- నేటితో ముగియనున్న దరఖాస్తుల గడువు

విశాఖపట్నం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): విద్యాశాఖలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే టెట్ నిర్వహించగా, వచ్చే నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా 16వేలకు పైగా పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేయనున్న నేపథ్యంలో సాంఘిక, బీసీ, గిరిజన సంక్షేమశాఖల ఆధ్వర్యంలో ఆయా కేటగిరీలకు చెందిన అభ్యర్థులకు ఉచిత శిక్షణఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డీఎస్సీలో ఉచిత శిక్షణతో పాటు అభ్యర్థులకు స్టైపెండ్ అందించనున్నారు. ఈ మేరకు జిల్లాలోని సాంఘిక, బీసీ, గిరిజన సంక్షేమశాఖ అధికారులు దరఖాస్తులను ఆహ్వానించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఏపీ స్టడీ సర్కిల్‌లో 150మంది ఎస్సీ యువతులకు ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలోని 26 జిల్లాల వారూ దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ నెల 25వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తారు. ఉచితంగా మెటీరియల్ అందించనున్నారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించి ఎంపిక చేస్తారు. అర్హులైన అభ్యర్థులు ఉచిత శిక్షణ కోసం https://mdfc.apcfss.in, http//jnanabhumi.ap.gov.in అనే పోర్టల్ లోకి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలి. సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు సిద్ధమవుతున్న అభ్యర్థులు మాత్రమే ఏపీ స్టడీ సర్కిల్‌లో శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి. ఎస్సీ ఎస్టీ కేటగిరీ పురుష అభ్యర్థులతోపాటు మహిళలకూ ప్రైవేటు శిక్షణ సంస్థల్లో ఉచితంగా శిక్షణ అందించనున్నారు. ఇందుకోసం ఇదే వెబ్‌సైట్‌లోకి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలి. విభజిత విశాఖ జిల్లాకు చెందిన 150 మందికి ప్రైవేటు శిక్షణ సంస్థల్లో ఉచితంగా శిక్షణ అందించనున్నారు. ఇందుకోసం బీఈడీ పూర్తి చేసిన అభ్యర్థులకు రూ.12 వేలు, డీఎడ్ పూర్తి చేసిన అభ్యర్థులకు రూ. 10 వేలు చొప్పున ప్రభుత్వం ఆయా శిక్షణ సంస్థలకు ఫీజు చెల్లించనుంది. ఎంపికైన అభ్యర్థులకు రూ.3వేలు విలువజేసే మెటీరియల్‌ను ఉచితంగా అందించనున్నారు. శిక్షణ కాలంలో నెలకు రూ.4,500 చొప్పున స్టైపెండ్ ఇస్తారు. శిక్షణ కాలం మూడు నెలలు.

బీసీ స్టడీ సర్కిల్‌లో...

బీసీ అభ్యర్థులకు కూడా ఉచిత శిక్షణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన 200 మంది బీసీ అభ్యర్థులకు ఎంవీపీ కాలనీలోని బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ ఇస్తారు. ఇప్పటివరకు 250 మంది దరఖాస్తు చేసుకున్నారు. మెరిట్ ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపిక చేస్తారు. శిక్షణ కాలంలో రూ.3 వేలు విలువజేసే మెటీరియల్‌తోపాటు రూ. 1,500 చొప్పున స్టైపెండ్ ఇస్తారు.

సద్వినియోగం చేసుకోవాలి


డీఎస్సీ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మెరుగైన శిక్షణ అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ అవకాశాన్ని కల్పించింది. ఏపీ స్టడీ సర్కిల్‌తో పాటు ప్రైవేటు శిక్షణ సంస్థల ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టింది. ఒక్కో అభ్యర్థికి సుమారు రూ.25 వేలు వెచ్చించనుంది. పలు అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రైవేటు శిక్షణ సంస్థలను ఎంపిక చేశాం. గత డీఎస్సీలో 100 ఉద్యోగాలు సాధించిన,మూడేళ్ల సరాసరి టర్నోవర్ రూ.40 లక్షలున్న, రెండు డీఎస్సీలకు శిక్షణ ఇచ్చిన అనుభవం కలిగిన సంస్థలను ఎంపిక చేశాం. దరఖాస్తుదారులకు వచ్చే నెల మొదటి వారంలో రాత పరీక్ష నిర్వహించి శిక్షణకు ఎంపిక చేస్తాం.

- కె.రామారావు, సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు


జిప్‌లైన్‌లో ప్రయాణిస్తున్న పర్యాటకుడు

తాజంగి వెళ్దాం.. ఎంజాయ్ చేద్దాం

- ప్రకృతి అందాలతో పాటు సాహస క్రీడల సమాహారం
- పర్యాటక సీజన్‌లో సందడే సందడి

ప్రకృతి అందాలను ఆస్వాదించడంతోపాటు సాహస క్రీడల్లో పాల్గొనాలంటే ఆంధ్ర కశ్మీర్ లంబసింగి సమీపంలోని తాజంగి జలాశయానికి వెళ్లాల్సిందే. లంబసింగి మంచు అందాలను తిలకించేందుకు శీతాకాలంలో భారీ సంఖ్యలో పర్యాటకులు తరలివస్తుంటారు. ఇక్కడి అందాలను తిలకించిన తరువాత తాజంగి జలాశయం వద్దకు వెళుతుంటారు. ఇక్కడ జిప్‌లైన్, ఆర్చరీ, బంగీ జంప్, బోటు షికార్ అందుబాటులో ఉన్నాయి. జిప్‌లైన్ పర్యాటకులను అమితంగా ఆకట్టుకుంటుంది. కొండ పైనుంచి జలాశయం మీదుగా వెళ్లడం మంచి అనుభూతిని ఇస్తుందని పర్యాటకులు చెబుతుంటారు. అలాగే ఆర్చరీ, బంగీ జంప్‌లను ఎంజాయ్ చేస్తున్నారు. జలాశయం వద్ద రెండు పెడలింగ్ బోట్లు, ఒక సైక్లింగ్, కయాక్ బోట్లు అందుబాటులో ఉన్నాయి. సందర్శకులు సాహస క్రీడలతో పాటు బోటింగ్ చేసే అవకాశం ఉంది.


బోటు షికార్ చేస్తున్న పర్యాటకులు

గిరిజన నృత్యం థింసా ప్రదర్శన

ఉదయం వేళ పర్యాటక వికాస్ యువత తాజంగి మహిళలతో గిరిజన సంప్రదాయ నృత్యమైన థింసాను ప్రదర్శిస్తున్నారు. జలాశయానికి వచ్చిన పర్యాటకులు థింసాను తిలకించి ఎంజాయ్ చేస్తున్నారు. పొరుగు జిల్లాలు, రాష్ట్రాల ప్రజలు ఆదివాసీలతో కలిసి థింసా నృత్యానికి స్టెప్పులు వేస్తుంటారు. కాగా జలాశయం వద్ద అదనపు సాహస క్రీడలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రధానంగా బంజీ ట్రాపోలిన్, స్కై సైక్లింగ్, బర్మాబ్రిడ్జి, టైర్‌వాల్ సాహస క్రీడలను ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

జలాశయానికి ఎలా వెళ్లాలంటే..

లంబసింగికి ఏడు కిలోమీటర్ల దూరంలో జి.మాడుగుల- తాజంగి ప్రధాన రహదారికి ఆనుకుని ఈ జలాశయం ఉంది. జలాశయానికి వెళ్లేందుకు కేవలం ప్రైవేటు వాహనాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. వ్యక్తిగత వాహనాల ద్వారా నేరుగా జలాశయానికి చేరుకోవచ్చు.

సాహస క్రీడలు, బోటింగ్ ధరలు

తాజంగి జలాశయం వద్ద ఏర్పాటుచేసిన సాహస క్రీడల ధరలను కూడా ఐటీడీఏ నిర్ణయించింది. జిప్‌లైన్‌లో ప్రయాణానికి ఒక్కొక్కరికి రూ.200, ఆర్చరీ రూ.50, బంగీ జంప్ రూ.30, బోట్ షికారు ఒకరికి రూ.100గా నిర్ణయించారు.

● చింతపల్లి, ఆంధ్రజ్యోతి

ఆడపిల్లల భద్రతే ప్రభుత్వ ధ్యేయం

- హోం మంత్రి వంగలపూడి అనిత

మహారాణిపేట, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఆడపిల్లల భద్రతే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. గురువారం రాత్రి ఆమె ఆంధ్ర వైద్య కళాశాలలోని మహిళా వసతిగృహాన్ని పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి, వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గతంలో మెడికల్ కళాశాల విద్యార్థినులు కొన్ని సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, వాటి పరిష్కారంలో భాగంగా ఆస్పత్రిలో మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎక్కడా సీసీ కెమెరాలు పనిచేసిన దాఖలాలు లేవని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా సీసీ కెమెరాల ఏర్పాటుపై సమీక్షించారని తెలిపారు. నగరంలో ఎక్కడ ఏ నేరం జరిగినా పోలీసులు 24 గంటల్లో నిందితులను పట్టుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్, సీపీ శంఖబ్రత బాగ్చీ, కేజీహెచ్ సూపరింటెండెంట్ శివానంద్, ఏఎంసీ ప్రిన్సిపాల్ బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి కలెక్టర్, సీపీతో కలిసి బీచ్‌రోడ్డును సందర్శించి, నేర నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆదేశాలిచ్చారు.


కలెక్టర్, సీపీతో కలిసి బీచ్‌రోడ్డును పరిశీలిస్తున్న హోం మంత్రి వంగలపూడి అనిత

బీచ్‌రోడ్డులో యువకుడిపై హత్యాయత్నం

- బుధవారం అర్ధరాత్రి ఘటన


వెంకట నవీన్

ఎండాడ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): బీచ్ రోడ్డు మరిడిమాంబ ఆలయ సమీపంలో బుధవారం అర్ధరాత్రి యువకుడిపై హత్యాయత్నం జరిగింది. పీఎంపాలెం సీఐ జి. బాలకృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం.. పాత డెయిరీ ఫారమ్ గాంధీనగర్‌కు చెందిన జామి వెంకట నవీన్ (20)ను మరిడిమాంబ ఆలయ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు తలపై బలంగా కొట్టి పరారయ్యారు. గాయాలతో పడి ఉన్న అతడిని వాహనదారులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వగా స్థానికుల సహాయంతో కేజీహెచ్‌కు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు. నార్త్ జోన్ ఏసీపీ అప్పలరాజు నిందితులను పట్టుకునేందుకు చర్యలు ముమ్మరం చేశారు. ఇద్దరు లేదా ముగ్గురు దాడికి పాల్పడినట్టు అనుమానిస్తున్నారు. ఇప్పటికే కొందరిని స్టేషన్‌కి పిలిచి విచారిస్తున్నారు. రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సీసీ కెమెరాలు, అనుమానిత వ్యక్తుల నుంచి వివరాలు సేకరిస్తున్నారు. గాయపడిన యువకుడు పలు చోరీ కేసుల్లో నిందితుడు. అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని తల్లిదండ్రులు పోలీసులకు తెలిపారు. వీరంతా ఏదో నేరం చేసేందుకు బీచ్‌రోడ్డుకు వచ్చినట్టు పోలీసులు భావిస్తున్నారు.

వృద్ధుడిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన మహిళ

- సీతంపేట కూడలిలో ఘటన


గాయపడిన వృద్ధుడు

సీతంపేట, అక్టోబరు 24, (ఆంధ్రజ్యోతి): తనను పట్టించుకోవడం మానేశాడనే నెపంతో ఓ వృద్ధుడిపై మహిళ పెట్రోల్ పోసి నిప్పంటించింది. దీంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన గురువారం సీతంపేట కూడలిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తాటిచెట్లపాలెం చిన్నాలో సుధాకర్‌గుప్త (72), శంకరమఠానికి చెందిన సుమారు 60 ఏళ్ల వయసున్న మహిళల మధ్య కొద్దికాలంగా సాన్నిహిత్యం ఉంది. ఆమెకు ఇటీవల క్యాన్సర్ రావడంతో చికిత్స తీసుకుంది. ఆ సమయంలో కనీసం ఆస్పత్రికి రాలేదని, మాట్లాడడం లేదని కోపం పెంచుకుంది. దీంతో ఎక్కడ దొరుకుతాడా అని ఎదురుచూసింది. ఈ క్రమంలో గురువారం మందులు కొనుగోలు చేయడానికి వచ్చిన సుధాకర్ గుప్తాను కలిసింది. మాట్లాడుతుండగా తనతో పాట వాటర్ బాటిల్‌లో తెచ్చుకున్న పెట్రోల్‌ను సుధాకర్‌గుప్తా తలపై పోసి, లైటర్‌తో నిప్పటించింది. స్థానికులు స్పందించి వెంటనే మంటలను అదుపుచేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ద్వారకా పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఎందుకిలా చేశావని ప్రశ్నిస్తే సినిమాలు చూడడం లేదా... నన్ను పట్టించుకోకపోవడంతోనేనని సమాధానమిచ్చింది. గాయపడిన వ్యక్తిని కేజీహెచ్‌కు తరలించి, కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

చీటీల పేరుతో మోసం చేసిన దంపతుల అరెస్టు

తగరపువలస, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): చీటీల పేరుతో మోసం చేసిన వంగపండు రోజా, శ్రీనివాసరావును పోలీసులు గురువారం అరెస్టు చేసి, సెంట్రల్ జైలుకు తరలించారు. చీటీల పేరుతో వివిధ గ్రామాలకు చెందిన 20 మంది మహిళల నుంచి రూ.1,19,48,000 వరకూ వసూలు చేసి డబ్బులు చెల్లించకపోవడంతో బాధితులు ఫిర్యాదు చేశారు.

రేపటి నుంచి ఆంధ్ర, హిమాచల్‌ప్రదేశ్ మధ్య రంజీ మ్యాచ్

విశాఖపట్నం (స్పోర్ట్స్), అక్టోబరు 24, (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర, హిమాచల్‌ప్రదేశ్ జట్ల మధ్య శనివారం రంజీ మ్యాచ్ ప్రారంభం కానుంది. పీఎంపాలెంలోని ఏసీఏ- వీడీసీఏ మైదానంలో జరిగే మ్యాచ్‌కు అన్ని ఏర్పాట్లు చేశామని ఏసీఏ కార్యదర్శి సానా సతీష్‌బాబు తెలిపారు. ఆంధ్రా జట్టుకు ఎస్‌కె.రషీద్, హిమాచల్‌ప్రదేశ్‌కు రిషి ధావన్ సారథులుగా వ్యవహరిస్తారన్నారు.

31న సాయంత్రం 5 గంటల వరకే అప్పన్న దర్శనాలు

సింహాచలం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): నరక చతుర్దశి సందర్భంగా ఈనెల 31న సాయంత్రం 5 గంటల వరకే భక్తులకు వరాహలక్ష్మీనృసింహ స్వామి దర్శనాలు లభిస్తాయని ఈఓ వేంద్ర త్రినాథరావు తెలిపారు. 1న ఉదయం 6.30 నుంచి భక్తులకు దర్శనాలు కల్పిస్తామన్నారు. మహామునుల తిరు నక్షత్ర ఉత్సవం పురస్కరించుకుని వచ్చే నెల 2 నుంచి 6 వరకు ఆర్జిత నిత్య కల్యాణాలు, స్వర్ణ పుష్పార్చన, స్వర్ణ తులసీ దళార్చన, సహస్రనామ తులసీ దళార్చన, గరుడ సేవలను రద్దు చేస్తున్నట్టు ఈఓ ప్రకటించారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కంచరపాలెం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): స్కిల్ డెవలప్‌మెంట్ (స్కిల్ హబ్) ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు కంచరపాలెం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ జె.శ్రీకాంత్ పేర్కొన్నారు. మూడు నెలల శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. పది, ఇంటర్ పూర్తిచేసిన నిరుద్యోగులు అర్హులన్నారు. ప్రిన్సిపాల్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.



నగరానికి చేరుకున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి


మంత్రికి స్వాగతం పలుకుతున్న గండి బాబ్జీ, తదితరులు

మహారాణిపేట, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఒక్కరోజు పర్యటన నిమిత్తం జిల్లా ఇన్‌చార్జి మంత్రి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి గురువారం రాత్రి నగరానికి చేరుకున్నారు. ఆయనకు టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ, ఎమ్మెల్యే దువ్వారపు రామారావు, పార్టీ దక్షిణ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్, తదితరులు సాదర స్వాగతం పలికారు. కాగా మంత్రి శుక్రవారం ఉదయం పార్టీ కార్యాలయంలో జిల్లాలోని ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జులు, ముఖ్య నాయకులతో సమావేశమవుతారు. మధ్యాహ్నం మూడు గంటలకు కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. ఈ మేరకు అధికారులు పూర్తిస్థాయి నివేదికలతో హాజరుకావాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు.

12 మంది చిన్నారులకు ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు

- ఆంధ్ర ఆస్పత్రిలో విజయవంతంగా నిర్వహణ



మాట్లాడుతున్న ఆస్పత్రి చీఫ్ డైరెక్టర్ డాక్టర్ పీవీ రామారావు

మహారాణిపేట, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): నగరంలో ఆంధ్ర ఆస్పత్రిలో 12 మంది చిన్నారులకు ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు నిర్వహించినట్టు ఆస్పత్రి చీఫ్ డైరెక్టర్ డాక్టర్ పీవీ రామారావు తెలిపారు. ఆంధ్ర ఆస్పత్రి, హీలింగ్ లిటిల్ హార్ట్స్ యూకే చారిటీ సంస్థ, ఎంబీ ఫౌండేషన్ సౌజన్యంతో ఈ నెల 21 నుంచి నాలుగు రోజులు ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ మేరకు వివరాలను రామారావు వివరించారు. ఆస్పత్రిలోని ప్రముఖ పిల్లల గుండె వైద్య నిపుణులు డాక్టర్ విక్రమ్, డాక్టర్ రేవంత్, డాక్టర్ రవీంద్రదేవ్, ఇంగ్లాండ్‌కు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ సిమోన్‌తో కలిసి 12 మంది చిన్నారులకు ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించామన్నారు. అత్యంత క్లిష్టమైన డబుల్ అవుట్‌లెట్ రైట్ వెంట్రికల్, ఆర్టరీస్ ఆపరేషన్లు చేశామన్నారు. తొమ్మిదేళ్లలో ఆంధ్ర ఆస్పత్రి ఆధ్వర్యంలో 32 శిబిరాలు నిర్వహించామని, విశాఖలో ఇది రెండోదన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా ఏడాదిలో 600 మంది చిన్నారులకు గుండె శస్త్రచికిత్సలు నిర్వహించామని వివరించారు. పీడియాట్రిక్ కార్డియాలజీ టీం, నవజాత శిశువులు, పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ టీంతో కలిసి పనిచేయడంతోనే సాధ్యమయిందన్నారు. ఈ సందర్భంగా ఎంబీ ఫౌండేషన్ అధినేత సూపర్‌స్టార్ మహేష్ బాబుకు, యూకే వైద్యబృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వైద్యులు రేవంత్, రవీంద్రదేవ్, సుబ్రహ్మణ్యం, మురళీకృష్ణ, పద్మావతి ఇంగ్లాండ్ వైద్యబృందం నిపుణులు పాల్గొన్నారు.



సనత్‌నగర్, సంత్రాగచ్చి, బెంగళూరు మధ్య ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, అక్టోబరు 24: ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దువ్వాడ మీదుగా సనత్‌నగర్-సంత్రాగచ్చి, బెంగళూరు-సంత్రాగచ్చి మధ్య ప్రత్యేక రైళ్లను ప్రవేశపెడుతున్నామనిసీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. సనత్‌నగర్-సంత్రాగచ్చి-సనత్‌నగర్ (07069) రైలు ఈనెల 30 నుంచి వచ్చే నెల ఆరో తేదీ వరకు ప్రతి బుధవారం ఉదయం 6.20 గంటలకు సతన్‌నగర్‌లో బయలుదేరి రాత్రి 8.55 గంటలకు దువ్వాడ, మర్నాడు మధ్యాహ్నం 12.20 గంటలకు సంత్రాగచ్చి చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 07070 నంబరు గల రైలు ఈనెల 31 నుంచి వచ్చే నెల ఏడో తేదీ వరకు ప్రతి గురువారం సాయంత్రం 5.25 గంటలకు సంత్రాగచ్చిలో బయలుదేరి మర్నాడు ఉదయం 9.25కు దువ్వాడ, రాత్రి 11.50 గంటలకు సనత్‌నగర్ చేరుతుంది. బెంగళూరు-సంత్రాగచ్చి (06211) నంబరు గల రైలు ఈనెల 26న ఉదయం 10.15 గంటలకు బెంగళూరులో బయలుదేరి మర్నాడు తెల్లవారుజామున 3.53 గంటలకు దువ్వాడ, ఆదివారం రాత్రి 7.45 గంటలకు సంత్రాగచ్చి చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 06212 నంబరు గల రైలు 27న రాత్రి 11.30కు సంత్రాగచ్చిలో బయలుదేరి మర్నాడు మధ్యాహ్నం 3.10 గంటలకు దువ్వాడ, సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు బెంగళూరు చేరుతుంది.

నేడు ఫలక్‌నూమా ఎక్స్‌ప్రెస్ రద్దు

దానా తుఫాన్ కారణంగా హౌరా-సికింద్రాబాద్ ఫలక్‌నూమా ఎక్స్‌ప్రెస్ (12703)తోపాటు పురులియా-తిరునెల్వేలి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (22606) రైళ్లను రద్దుచేశామని డీసీఎం కె.సందీప్ తెలిపారు.

కిరండోల్‌కు అదనపు విస్టాడమ్ కోచ్

పర్యాటకుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాఖ, కిరండోల్ మధ్య రాకపోకలు సాగించే సర్వీసులకు అదనంగా ఒక విస్టాడమ్ కోచ్ ను జత చేస్తున్నామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. విశాఖ నుంచి కిరండోల్ వెళ్లే 08551 నంబరు గల రైలు ఈనెల 25న, తిరుగు ప్రయాణంలో కిరండోల్ నుంచి విశాఖ వచ్చే 08552 నంబరు గల రైలుకు ఈనెల 26న కోచ్ అందుబాటులో ఉంటుందన్నారు.